
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 04, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 05 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## ప్రపంచానికి సరితూగే విధానాలు..

# మానవ వనరులే బలం

## పర్యావరణ పరిరక్షణ దిశగా అభివృద్ధి చేస్తాం

- ★ భారత్‌లో పత్తి ఉత్పత్తి, నాణ్యతలో అగ్రగామిగా తెలంగాణ
- ★ 2047 నాటికి దక్షిణాసియా వస్త్ర పరిశ్రమ రాజధానిగా తెలంగాణ
- ★ ఇక్కడ వస్త్రోత్పత్తి పరిశ్రమ కాదు.. మనకు ఒక జీవనాధారం




హైదరాబాద్: 'భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యతలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంది. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ప్రపంచస్థాయిలో పేరొందిన సంస్థలు దుస్తుల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి. నైపుణ్యం, సంకల్పం, అత్యుత్తమ మానవ వనరులు, ప్రపంచానికి సరితూగే విధానాలతోపాటు వస్త్ర పరిశ్రమపై తెలంగాణకు దూరదృష్టి కూడా ఉంది. తెలంగాణ పత్తి చేల నుంచి లండన్, న్యూయార్క్, పారిస్, మిలాన్, టోక్యో, దుబాయ్ ఫ్యాషన్ షోల వరకు అనేక అంశాల్లో మేం కలిసి పనిచేస్తున్నాం. హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు. .ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతూ హాలీవుడ్ స్థాయికి చేరింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ నిర్మాణ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి. సినిమా రంగం ద్వారా కూడా ఫ్యాషన్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. పెట్టుబడులతో వచ్చే వారికి మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ఇతర మిగతా..2లో



## అమరావతి ప్లాన్-బిపై జగన్ ఆలోచన ఇదే: సజ్జల

- రాజధానిపై తమ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉంది
- అమరావతి పేరుతో చంద్రబాబు శాశ్వతంగా దోచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు
- పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) గ్రోత్ కారిడార్‌తోనే తక్కువ ఖర్చుతో నిజమైన అభివృద్ధి సాధ్యం

2లో



# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలను కుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్

ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది

వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు

అమరావతి: పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో




# బీఆర్ఎస్‌దే విజయం..

## క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా


- మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం
- క్యాతనపల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది
- బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు

మంచిర్యాల: తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఘన విజయం దక్కింది. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరింది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. మిగతా..2లో

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి..

# సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

- ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి
- "పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బిహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది
- ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు
- ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?"



హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, మిగతా..2లో

## ఉత్తరాది విద్యార్థులు తమిళం, తెలుగు నేర్చుకుంటారా?



### కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

తమిళనాడు: కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. మిగతా..2లో

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

- ★ ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు"
- ★ రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు
- ★ ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు
- ★ ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు



అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ మిగతా..2లో

## హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం



- సోమశిల మీదుగా సాగే ఈ యాత్రలో కృష్ణానది, నల్లమల అడవుల అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం
- సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం

## తమిళనాడు ఎన్నికలు... మైలాపూర్ నుంచి

# బరిలోకి తమిళిసై సౌందరరాజన్

### ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికలు

- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన అభ్యర్థుల జాబితాను విడుదల
- మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు
- పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ఎన్నికల్లో పోటీ చేయడం లేదని బీజేపీ స్పష్టం




తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల కోసం 27 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ మిగతా..2లో

# ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే

## "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు

కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడంతోపాటు నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి

కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం తీవ్ర అంసతృప్తి



రాజధాని పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల అగ్ని ప్రమాదాల్లో నిర్మాణ సంస్థల తీరును తప్పుబట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా? అని ప్రశ్నించారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని, ఘటన తర్వాత కూడా కాంట్రాక్టు సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని అన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా! అని అన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. మిగతా..2లో



2లో

## యుద్ధం ఆగదు.. అమెరికా శాంతి ప్రతిపాదనకు ఇరాన్ తిరస్కరణ

- ఈ విషయాన్ని రాతపూర్వకంగా కాకుండా, దాడులను మరింత తీవ్రతరం చేయడం ద్వారా స్పష్టం
- అమెరికాతో 48 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలన్న ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది
- కువైట్‌లోని బుబియాన్ దీవిలో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడి చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి

## 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్...!

గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది

పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం




28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల

ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం

## భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు... క్లారిటీ ఇచ్చిన కేంద్రం

ఢిల్లీ: భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక ఒకటి చెల్లింపుల సమస్యల కారణంగా చైనాకు మళ్లిందంటూ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేలా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖఒక ప్రకటనలో స్పష్టం చేసింది. "భారత్‌లోని వాడినార్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక 'చెల్లింపు సమస్యల' కారణంగా చైనాకు మళ్లిందనే వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవ విరుద్ధం" అని మంత్రిత్వ శాఖ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ 40కి పైగా దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుందని, వాణిజ్యపరమైన అవసరాలను బట్టి ఏ దేశం నుంచైనా చమురును కొనుగోలు చేసే పూర్తి స్వేచ్ఛ భారత కంపెనీలకు ఉందని వివరించింది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షున్' అనే ఇరాన్ నౌక గుజరాత్‌లోని వాడినార్‌కు బదులుగా చైనాలోని డాంగింగ్‌కు వెళ్లినట్లు షిప్ ట్రాకింగ్ డేటాలో కనిపించడంతో ఈ ఊహాగానాలు మొదలయ్యాయి. చెల్లింపు నిబంధనలు కఠినతరం కావడం వల్లే ఈ మళ్లింపు జరిగి ఉండవచ్చని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ వాదనలను కేంద్రం తోసిపుచ్చింది. చమురు వాణిజ్యం ఎలా పనిచేస్తుందో విస్మరించి ఈ ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. "బిల్స్ ఆఫ్ లాడింగ్ (రవాణా పత్రాలు)లో కొన్నిసార్లు సూచనాప్రాయంగా మాత్రమే గమ్యస్థానాలను పేర్కొంటారు. వాణిజ్యపరమైన ప్రయోజనాలు, కార్యాచరణ సౌలభ్యం కోసం సముద్ర ప్రయాణంలో ఉన్న నౌకలు గమ్యస్థానాలను మార్చుకోవడం సాధారణం" అని మంత్రిత్వ శాఖ వివరించింది. ఇదే సమయంలో ఇరాన్ నుంచి ఎల్‌పీజీ సరఫరాపై వస్తున్న కథనాలను కూడా ప్రభుత్వం ఖండించింది. ఇరాన్‌కు చెందిన 'సీ బర్డ్' అనే నౌక సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌పీజీతో ఏప్రిల్ఈ నెల 2న మంగళూరుకు చేరుకుందని, ప్రస్తుతం సరుకును అన్‌లోడ్ చేస్తోందని ధృవీకరించింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, రాబోయే నెలలకు అవసరమైన ముడి చమురును ఇరాన్‌తో సహా వివిధ దేశాల నుంచి భారత రిఫైనరీలు ఇప్పటికే భద్రపరుచుకున్నాయని, సరఫరాపై ఎటువంటి ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## టెక్ దిగ్గజ సంస్థ 'డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్

ఢిల్లీ: అమెరికాకు చెందిన మల్టీనేషనల్ కంపెనీ డెల్‌ను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల చేస్తూ... అమెరికా ఐటీ సంస్థలు ఆ దేశానికి గూఢచారులుగా పనిచేస్తున్నాయని ఆరోపించింది. ఇరాన్ ప్రకటనపై డెల్ వెంటనే స్పందించింది. తమ ఉద్యోగుల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ అంతర్గత మెమో జారీ చేసింది. ఉద్యోగులెవరూ ఇరాన్ కు వెళ్లవద్దని, అక్కడ ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించింది. ఇరాన్ సంస్థలు లేదా ఆ దేశ వ్యక్తులతో ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష వ్యాపార లావాదేవీలు పెట్టుకోవద్దని కఠిన ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ డేటా, నెట్‌వర్క్ భద్రతపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని తన ఐటీ విభాగాలను హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ ఘర్షణ ఇప్పుడు క్షిపణుల నుంచి గ్లోబల్ టెక్నాలజీ, ఫైనాన్స్ సంస్థల వైపు మళ్లినట్లుగా కనిపిస్తోంది. అమెరికాకు చెందిన 18 ప్రముఖ కంపెనీలు తమ హిట్ లిస్టులో ఉన్నాయని ఐఆర్జీసీ తన టెలిగ్రామ్ ఛానల్ ద్వారా స్పష్టం చేసింది. ఈ ఐటీ సంస్థలన్నీ అమెరికా నిఘా వర్గాలకు సమాచారాన్ని చేరవేస్తున్నాయని ఆరోపించింది.

## చంద్రుడికి చేరువగా ఆర్టెమిస్-2.. భూమి అద్భుత చిత్రాలు పంపిన వ్యోమగాములు

ఢిల్లీ: అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర విజయవంతంగా సాగుతోంది. సుమారు 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చంద్రుడి వైపు వెళుతున్న వ్యోమగాములు, అంతరిక్షం నుంచి మన భూమికి సంబంధించిన అద్భుతమైన చిత్రాలను పంపించారు. ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి కమాండర్ రీడ్ వైజ్‌మన్ ఈ ఫొటోలను తీశారు. నాసా విడుదల చేసిన చిత్రాలలో ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి వంపు తిరిగిన భూమి అంచు స్పష్టంగా కనిపించింది. మరో చిత్రంలో తెల్లటి మేఘాలతో కప్పబడిన సముద్రాలు, ఆకుపచ్చని అరోరాతో మెరుస్తున్న పూర్తి భూగోళం అద్భుతంగా దర్శనమిచ్చింది. భూమిపై రాత్రి, పగలును వేరుచేసే 'టెర్మినేటర్' లైన్‌ను కూడా ఒక ఫొటోలో బంధించారు. "ఈ భూమ్మీద మేల్కొని ఉన్నా, నిద్రిస్తున్నా మనమందరం కలిసి ఈ గ్రహంపైనే ఉన్నాం" అని నాసా ఒక ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. శుక్రవారం నాటికి వ్యోమగాములు భూమి నుంచి 1,80,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. చంద్రుడి సమీప కక్ష్యకు చేరేందుకు మరో 2,40,000 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. సోమవారం నాటికి వీరు తమ గమ్యస్థానానికి చేరుకుంటారని అంచనా. ఈ యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడియన్ ఉన్నారు. వీరు చంద్రుడిపై దిగకుండా, దాని చుట్టూ ప్రదక్షిణ చేసి తిరిగి భూమికి రానున్నారు. 1972లో అపోలో-17 తర్వాత చంద్రుడి వద్దకు మనుషులను తీసుకెళుతున్న తొలి యాత్ర ఇదే కావడం విశేషం. మిషన్ సజావుగా సాగుతోందని నాసా ఎక్స్‌ప్లొరేషన్ సిస్టమ్స్ లీడర్ లకీషా హాకిన్స్ తెలిపారు.

## కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. సైనిక్ స్కూల్ ప్రారంభం..

కర్ణాటక: కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌లతో కలిసి ఆయన పలు అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హోసల్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకకు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులతో కలిసి ఆయన సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్‌కు నిర్వాహకులు, స్థానిక తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన లోకేశ్, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన దివంగత డాక్టర్ దండమూడి రాధాకృష్ణ జ్ఞాపకార్థం నిర్మించిన 'డా. రాధాకృష్ణ కళాధామ' ఓపెన్ ఆడిటోరియంను వర్చువల్‌గా ప్రారంభించారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. తెలుగు వారికి అండగా ఉంటామని భరోసా

అనంతరం సింధనూరు గంగావతి రోడ్డులోని తెలుగు సంఘం కళ్యాణమండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రులు కుమారస్వామి, సంజయ్ సేథ్‌లతో కలిసి మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. "చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన క్లిష్ట సమయంలో సింధనూరు, రాయచూర్‌లోని తెలుగు ప్రజలు మాకు అండగా నిలిచారు. మీ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చాను. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. అనంతరం మంత్రి లోకేశ్‌ను స్థానిక తెలుగు సంఘం నాయకులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్, కర్ణాటక మంత్రులు శరణ్ ప్రకాశ్ పాటిల్, శివరాజ్ తంగడగి, ఎన్.ఎస్. బోసురాజు, సింధనూరు ఎమ్మెల్యే హంపనగౌడ బాదర్లీ, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి.వెంకటరావు, సంస్థ డైరెక్టర్లు, స్థానిక తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం

హైదరాబాద్: హైదరాబాద్ నుంచి ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీశైలానికి హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సోమశిల మీదుగా సాగే ఈ యాత్రలో కృష్ణానది, నల్లమల అడవుల అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థతో కలిసి పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగానే ఈ హెలీ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ఈ నెల 9వ తేదీ నుంచే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బెల్-407 మోడల్ హెలికాప్టర్‌ను ఈ యాత్ర కోసం వినియోగించనున్నారు. ఈ పర్యటన కోసం ఒకరోజు, రెండు రోజుల ప్యాకేజీలను రూపొందించినట్లు తెలుస్తోంది. ఒకరోజు ప్యాకేజీలో భాగంగా హైదరాబాద్ నుంచి ఉదయం బయలుదేరి సోమశిల, శ్రీశైలం క్షేత్రాల్లో వీఐపీ దర్శనాలు పూర్తి చేసుకుని సాయంత్రానికి తిరిగి నగరానికి చేరుకుంటారు. రెండు రోజుల ప్యాకేజీలో వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని ఆలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించనున్నారు. ఒక రోజు పర్యటనకు రూ. 1.10 లక్షలు, రెండు రోజుల పర్యటనకు రూ. 1.40 లక్షలుగా ధరలు నిర్ణయించారు.

# 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్...!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివృద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

మొదటి పేజి తరువాయి

మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో ఉన్న రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక వసతులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించే క్రమంలో ఎదురైన సవాళ్లను, పెరిగిన నిర్మాణ వ్యయాన్ని అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించిన తీరును అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు. ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు" అని అన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి 'ఫ్యూచర్ సిటీ'గా నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు, నెలవారీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఎంత మంది కార్మికులు, ఎంత యంత్ర సామగ్రి అవసరం, ప్రస్తుతం ఎంత వాడుతున్నారనే వివరాలను ఆరా తీశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత, వ్యయ నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పనుల పూర్తి కోసం అవసరమైతే మానవ వనరులను పెంచుకోవాలని, ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## ప్రపంచానికి సరితూగే విధానాలు.. మానవ వనరులే బలం

మొదటి పేజి తరువాయి

ఇతర ప్రోత్సాహకాలతోపాటు వేగంగా అనుమతులు మంజూరు చేస్తాం. ప్రపంచాన్ని మార్చగలిగే స్థాయిలో తెలంగాణలో వస్త్రోత్పత్తి పరిశ్రమ వాతావరణాన్ని నిర్మిద్దాం'అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎటెక్స్ కాన్ 2026లో భాగంగా 'రీమేజినింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ గ్లోబల్ టెక్స్‌టైల్స్'పై రూపొందించిన నివేదికను సీఎం రేవంత్ విడుదల చేశారు. సదస్సులో టెక్స్‌టైల్ రంగంలోని తాజా ధోరణులు, సాంకేతిక పరిణామాలు, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై పలు సెషన్లు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. యువత, మహిళలను లక్ష్యంగా చేసుకొని సంప్రదాయ వస్త్రోత్పత్తికి ఆధునికతను జోడించి డిజైన్, కుట్టు పని తదితరాల్లో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ప్రపంచానికి ఔషధాలు, వ్యాక్సి న్లు అందిస్తున్న తెలంగాణలో తయారయ్యే దుస్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ధరించేలా వస్త్ర పరిశ్రమను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో శుక్రవారం 'ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026'(ఎటెక్స్‌కాన్)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సాంప్రదాయాల కలబోతగా తెలంగాణ వస్త్ర పరిశ్రమ నిలుస్తోంది. మన జీవన విధానంలో వస్త్ర పరిశ్రమ అంతర్భాగంగా ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచం నలుమూలల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వ్యాపారులు ముత్యాలు, వస్త్రాలు కొనుగోలు చేసేవారు. పోచంపల్లి ఇక్కత్ మొదలుగద్వాల చీరలు, వరంగల్ దర్రీలు, నారాయణపేట చేనేత వరకు అనేక రకాలైన వస్త్రోత్పత్తుల్లో తెలంగాణకు ఎంతో పేరు ఉంది'అని సీఎం పేర్కొన్నారు.

# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే... నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు బైఠాయించడం వివాదానికి కేంద్రబిందువైంది. జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా తాను సిఫారసు చేసిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఆమోదించలేదని ఎస్పీ బి.కృష్ణారావును అరవిందబాబు నిలదీశారు. ఎస్పీ వివరణ ఇచ్చినా వినకుండా, నియామక ఉత్తర్వుల కాపీ చేతికి వచ్చేవరకు కదిలేది లేదని ఎస్పీ ఛాంబర్‌లోనే కూర్చున్నారు. మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేస్తా. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, కార్యాలయాల్లో బైఠాయించడం వంటి చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, ఇలాంటి వాటిని భరించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఉత్తరాది విద్యార్థులు తమిళం, తెలుగు నేర్చుకుంటారా?

మొదటి పేజి తరువాయి

ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నమని తీవ్రంగా ఆరోపించారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా తీసుకొచ్చిన ఈ పాలసీని తమిళనాడు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఘాటుగా స్పందించారు. "ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదు. భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నం. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇతర ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి హిందీకి అగ్రస్థానం కల్పిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. "త్రిభాషా విధానం పేరుతో హిందీయేతర రాష్ట్రాల్లో హిందీని విస్తరించాలని చూస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు ఇది బలవంతంగా హిందీని నేర్పడమే తప్ప మరొకటి కాదు" అని స్టాలిన్ అన్నారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భాషలను తప్పనిసరిగా నేర్చుకుంటారా? అని ఆయన కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో తమిళాన్ని తప్పనిసరి చేయడంలో విఫలమైన కేంద్రం, ఇప్పుడు రాష్ట్రాలకు భాషల గురించి నీతులు చెప్పడం ద్వంద్వ నీతికి పరాకాష్ఠ అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఆర్థిక ప్రణాళికలు ఉన్నాయా అని కూడా స్టాలిన్ ప్రశ్నించారు. ఈ విధానం వల్ల హిందీ మాట్లాడే విద్యార్థులకే ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్రాల మధ్య అసమానతలు పెరుగుతాయని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యానిమేషన్, గేమింగ్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు నైపుణ్యాలు అందించాల్సిన ఈ తరుణంలో, వారిపై అదనపు భాషా భారాన్ని మోపడం సరికాదని అన్నారు. రాష్ట్రాల ఆందోళనలను పట్టించుకోకపోవడం సమాఖ్య స్ఫూర్తికి, కోట్ల మంది భాషా గుర్తింపునకు జరిగిన అవమానమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్‌దే విజయం..
## క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా

ఇక్కడ బీఆర్ఎస్, సీపీఐ మైత్రితో అధికార కాంగ్రెస్ పార్టీకి చెక్ పడింది. రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ నేడు జరిగింది. ఈ సందర్భంగా ఈ మూడు మున్సిపాలిటీల్లో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరితను ఎన్నుకున్నారు. ఇక, క్యాతనపల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది. ఎట్టకేలకు క్యాతనపల్లి మున్సిపాలిటీపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పంతం నెగ్గించుకున్నారు. కాగా, క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. తీవ్ర ఉత్కంఠ నేపథ్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లుగా పొత్తు ధర్మంలో ఇద్దరు మహిళలు ఎన్నికయ్యారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం

తెలంగాణలో బీఆర్ఎస్‌కు మరో ఘన విజయం దక్కింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్‌గా సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైఎస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ శ్యామలను ఎన్నుకున్నారు. ఇక, చైర్మన్ ఎన్నిక ప్రక్రియను కాంగ్రెస్ దూరంగా ఉంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వాకౌట్ చేసింది. ఇక, అంతకుముందు.. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎరిగింది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. ఇక్కడ బీఆర్ఎస్, సీపీఐ మైత్రితో అధికార కాంగ్రెస్ పార్టీకి చెక్ పడింది. ఇదిలా ఉండగా.. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ మౌనిక ఎన్నికయ్యారు. ఇక్కడ వైఎస్ చెర్మెన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ మహ్మద్ షోయబ్ ఎన్నికయ్యారు. రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ నేడు జరిగింది. ఈ సందర్భంగా ఈ మూడు మున్సిపాలిటీల్లో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరితను ఎన్నుకున్నారు.

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

కరీంనగర్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్ధాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్చలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్డుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డుకుంటాం. బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు.

## తమిళనాడు ఎన్నికలు... మైలాపూర్ నుంచి బరిలోకి తమిళిసై సౌందరరాజన్

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల కోసం 27 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌కు చోటు దక్కగా, పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చెన్నైలోని కీలకమైన మైలాపూర్ నియోజకవర్గం నుంచి తమిళి సై పోటీ చేయనున్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ఎన్నికల్లో పోటీ చేయడం లేదని బీజేపీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పార్టీ అధిష్టానం తీసుకుందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తెలిపారు. ఒకే నియోజకవర్గానికి పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయాలనే ఉద్దేశంతో అన్నామలై ఉన్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయనని, పార్టీ కార్యకర్తగా అందరి గెలుపు కోసం పనిచేస్తానని అన్నామలై సైతం గతంలోనే ప్రకటించారు. ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో భాగంగా బీజేపీ 27 స్థానాల్లో పోటీ చేస్తోంది. తాజా జాబితాలో కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్‌కు అవనాశి (ఎస్సీ) స్థానాన్ని, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్‌కు కోయంబత్తూర్ నార్త్ స్థానాన్ని కేటాయించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సత్తూరు నుంచి, ఇటీవలే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఎస్. విజయధరణి విలవన్‌కోడ్ నుంచి బరిలో దిగుతున్నారు. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## అమరావతి ప్లాన్-బిపై జగన్ ఆలోచన ఇదే: సజ్జల

అమరావతి : రాజధానిపై తమ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉందని వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు శాశ్వతంగా దోచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అమరావతి అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్నారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) గ్రోత్ కారిడార్‌తోనే తక్కువ ఖర్చుతో నిజమైన అభివృద్ధి సాధ్యమని సజ్జల పునరుద్ఘాటించారు. ఈ 'ప్లాన్-బీ' ఆలోచనలను గ్రామస్థాయిలోకి పార్టీ శ్రేణులు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. నిన్న ఆయన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా రాజధాని అంశంపైనా ఇతర విషయాలపైనా దిశానిర్దేశం చేశారు. తిరుమల పవిత్రతకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. చైర్మన్‌ను తొలగించాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 4న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఓటర్ల జాబితాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పార్టీ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని సజ్జల ఆదేశించారు.

## యుద్ధం ఆగదు.. అమెరికా శాంతి ప్రతిపాదనకు ఇరాన్ తిరస్కరణ

ఢిల్లీ: అమెరికాతో 48 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలన్న ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది. ఈ విషయాన్ని రాతపూర్వకంగా కాకుండా, దాడులను మరింత తీవ్రతరం చేయడం ద్వారా స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ శుక్రవారం ఒక కథనాన్ని ప్రచురించింది. ఒక స్నేహపూర్వక దేశం ద్వారా గురువారం అమెరికా ఈ ప్రతిపాదనను ఇరాన్‌కు పంపినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల కువైట్‌లోని బుబియాన్ దీవిలో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడి చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా కాల్పుల విరమణ కోసం దౌత్యపరమైన ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయడం వల్లే అమెరికా బలగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అందుకే ఈ ప్రతిపాదన చేసినట్లు ఫార్స్ ఏజెన్సీ విశ్లేషించింది. మరోవైపు, ఇరాన్ తన దాడులను కొనసాగిస్తోంది. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన ఏ-10 "వార్తాగ్" యుద్ధ విమానాన్ని తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని ఇరాన్ సైన్యం ధ్రువీకరించింది. అంతకుముందు, ఒక ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను కూడా నేలకూల్చినట్లు ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. కూలిపోయిన విమానం పైలట్ కోసం గాలిస్తుండగా, అమెరికాకు చెందిన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌ను కూడా ఇరాన్ గగనతలంలో ధ్వంసం చేసినట్లు మెహర్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఈ క్రమంలో, శత్రు పైలట్లను గుర్తించడంలో అధికారులకు సహాయం చేయాలని స్థానిక గవర్నర్ యదొల్లా రహ్మానీ ప్రజలను కోరారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి.. సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. "పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?" అని ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందా? అని నిలదీశారు. "ఒకవైపు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రతిపక్షాల నోరు నొక్కుతూ, మరోవైపు తమ గూండాలతో దాడులు చేయించడమేనా ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం పేరుతో గూండా రాజ్యాన్ని అమలు చేస్తారా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటూ, ఇక్కడి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. కాంగ్రెస్ అణచివేతలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆగకపోతే ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే: చంద్రబాబు

అమరావతి: అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్ర స్థాయిలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడంతోపాటు నాణ్యతతో నిర్మాణాలు ఉండాలని ఆయన తేల్చిచెప్పారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ. 57,821 కోట్ల విలువైన పనులు సాగుతున్నాయి. 20వేల మంది కార్మికులు, నిపుణులు పనులు చేస్తున్నారు. ఏ నిర్మాణ సంస్థ ఎంతమేర పనులు చేసింది? లక్ష్యాన్ని ఎంతమేర చేరుకున్నారన్న విషయంలో పనుల వారీగా సీఎం సమీక్షించారు. ఎంతమంది కార్మికులు పని చేయాలి? ఎంత మంది చేస్తున్నారు? మెషినరీ ఎంత ఉపయోగిస్తున్నారు? అనే విషయంపై సీఎం చర్చించారు. వారం, నెల టార్గెట్ పెట్టుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం వచ్చేలోగా పూర్తి చేయాల్సిన పనులపై తాము పెట్టుకున్న లక్ష్యాలను అధికారులు సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్టు వర్క్‌గా చూడొద్దని, ఇప్పుడు పనులు చేస్తున్న వారంతా.. చరిత్రలో భాగస్వాములవుతున్నట్లేనని చెప్పారు. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారని, కానీ, రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదన్నారు. రాజధానిని అద్భుతంగా వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాజధాని ప్రతిష్ఠ పెంచేలా.. ఏమైనా ఆలోచనలు వస్తే.. వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి.. నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందేనని.. ఈ విషయంలో ఏమాత్రం రాజీ ఉండబోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## జార్జి రెడ్డి స్ఫూర్తితో మతోన్మాద, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**పిడిఎస్ యు నేత మస్తాన్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జార్జిరెడ్డి స్ఫూర్తితో మత్మోనాద,పాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొంది. కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంతంలో ఏప్రిల్ 10 నుండి 14 వరకు జరగబోయే జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభల గోడ పోస్టర్లను శనివారం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్ యు సంస్థను స్థాపించి మతోన్మాద,మనువాద, శక్తుల అరాచకపు ఆధిపత్యాన్ని ఎదిరించి పేద,బడుగు,బలహీన, అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలిచాడు. ఓయూ క్యాంపస్ లో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికలు బరిలో నిలబెట్టి విద్యార్థుల యొక్క హక్కుల కోసం జరిగిన పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించి వేలాదిమంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చాడు. అసమానతలు,అంటరానితనం పోవాలంటే దేశంలో కుల, మతాలకు అతీతంగా శాస్త్రీయ విద్య విధానాన్ని అమలు చేయాలని సమానమైన విద్య అందాలనే కోరాడు. జార్జి రెడ్డి ని చూసి ఓర్వలేని మతోన్మాద గుండాలు, హిందుత్వ మూకలు 1972 ఏప్రిల్ 14న జార్జి రెడ్డిని అత్యంత క్రూరంగా హతమార్చడం జరిగింది. జార్జి రెడ్డి అందించిన స్ఫూర్తితో నేటి తరం విద్యార్థి నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. జార్జి ఇచ్చిన నినాదం "జీనా హైతో మార్నా సీఖో కదం కదం పర్ లడ్నా సీఖో" వేలాదిమంది విద్యార్థులను ప్రభావితం చేసింది. జార్జి ఉద్యమాలతో పాటు అకడమిక్ లో కూడా అసాధారణ ప్రదర్శనతో అనుభౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ పొందాడు. జార్జ్ రెడ్డి యువ మేధావిగా గుర్తింపు పొందాడు. జార్జి రెడ్డి విద్య సంస్థల్లో హిందుత్వ భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. దేశంలో ఉన్న విద్యాసంస్థల్లో జరుగుతున్న కులవివక్షతకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ సమానత్వ ప్రోత్సాహ నిబంధనలను అమలు చేయాలి. వికసిత భారత్ అధిష్టాన్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జార్జి రెడ్డి 54వ వర్ధంతి ని ఏప్రిల్ 10 నుండి 14 వరకు అన్ని డివిజన్ కేంద్రాలలో మండల కేంద్రాలలో గ్రామ స్థాయిలలో సమావేశాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కళాశాల నాయకులు ప్రశాంత్, మహేష్, రాము, వేణు, రామకృష్ణ, ఉపేందర్, శ్రీకాంత్, దుర్గ, ఉమా పాల్గొన్నారు.

## మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బైరు, తుంబూరి దయాకర్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదులాపురం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏఎంసీ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వ సభ్యులతో పాటు స్థానిక ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, వార్డు కౌన్సిలర్ లు, కృష్ణ కుమారీ , శ్రీజ, దండి రంగారావు, డిఎంఓ అలీం , డిసిఓ గంగాధర్, డిఎం మార్క్ ఫెడ్ సునీత, డిసిఎంఎస్ మేనేజర్ సందీప్, ఏఓ, సొసైటీ సిఈఓ అలీ, బండి జగదీష్, అరెంపుల సర్పంచ్ బండి సతీష్, స్థానిక రైతులు ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దాడిని ఖండించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు, స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తి అని,దానిపై దాడికి దిగి ధ్వంసం చేసి భీభత్సం సృష్టించడమంటే ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడమేనన్నారు.వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమై ప్రజల దృష్టి మరల్చేందుకు అధికార పార్టీ నాయకులు ఇలాంటి దుందుడుకు చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై వందల మంది చూస్తుండగా పట్టపగలు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.దాడికి పాల్పడిన కాంగ్రెస్ దుండగులను వెంటనే గుర్తించి,అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డీజీపీ శివధర్ రెడ్డిని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

## ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు ఇవ్వండి

**పంటలను కాపాడండి :**

**సిపిఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రభుత్వానికి డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నాగార్జునసాగర్ ఆయకట్టు కింద రబీపంట సాగు చేస్తున్న పంటలకు ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు , సిపిఐ జాతీయ సమితి సభ్యులు, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఏం డి మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ తో కూడిన సిపిఐ,రైతు సంఘం ప్రతినిధి బృందం శనివారం ఇరిగేషన్ సి ఈ మంగళం పూడి వెంకటేశ్వరరావు కి వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ పంటలు చివరి దశలో సాగర్ జలాలు నిలిపివేయటం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేతికొచ్చిన పంటను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకొని సాగర్ జలాలను పంటలకు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్, కొణిజర్ల, చింతకాని మండలాల్లో వరి, మొక్కజొన్న పంటలకు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు అవసరం ఉందని వారు తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి పంటలను పరిశీలించి, పంటలు ఎండిపోకుండా సాగర్ జలాలు అందించేందుకు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారి వెంకటేశ్వరరావు తక్షణమే స్పందించి ఈ విషయం పై అధికారులకు వివరించి పంటలు ఎండిపోకుండా సాగర్ జలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బోనకల్‌లో విద్యుత్ స్తంభాలకు మోక్షం

**బోనకల్ గ్రామ అభివృద్ధి మా ధ్యేయం**

**– ఉప సర్పంచ్ బానోతు కొండ**

బోనకల్ , ఏప్రిల్ 04 ::బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో హైట్ తక్కువగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో పెద్ద, బలమైన స్తంభాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టారు.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఎత్తు స్తంభాల వల్ల విద్యుత్ తీగలు నేలకి దగ్గరగా ఉండడం, వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండటం గమనించిన అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా ఏర్పాటు చేసే స్తంభాలు ఎత్తుగా ఉండటంతో పాటు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు.గ్రామంలో




విద్యుత్ సరఫరా మరింత సురక్షితంగా ఉండేందుకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ పనులు దశలవారీగా చేపడతామని గ్రామపంచాయతీ ప్రతినిధులు వెల్లడించారు.ఈ చర్యపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ మరియు అధికారులను అభినందిస్తున్నారు.

**బోనకల్ గ్రామ అభివృద్ధి మా ధ్యేయం**

బోనకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం తమ ప్రధాన లక్ష్యమని ఉప సర్పంచ్ బానోతు కొండ పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంటేనే గ్రామం ఆదర్శంగా మారుతుందని ఆయన చెప్పారు.ఇకపై కూడా ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడంలో ఎలాంటి లోటు లేకుండా కృషి చేస్తామని, బోనకల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఉప సర్పంచ్ కొండ స్పష్టం చేశారు.

# బోనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటిపై ప్రత్యేక దృష్టి




**తాగునీటిని వృధా చేయకండి**

**– ఉప సర్పంచ్ బానోతు కొండ**

బోనకల్ , ఏప్రిల్ 04 ::బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని ప్రతి వార్డుకు శుద్ధమైన తాగునీరు అందేలా పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది.పైపులైన్ల మరమ్మత్తులు, లీకేజీల నివారణ వంటి పనులను వేగవంతం చేశారు. అలాగే నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పంచాయతీ పాలకవర్గం నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యంగా పంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ బానోతు జ్యోతి తెలిపారు. ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**తాగునీటిని వృధా చేయకండి**

తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఉప సర్పంచ్ బానోతు కొండ పిలుపునిచ్చారు. గ్రామంలో అందరికీ సరిపడా నీరు అందించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.అవసరమైనంత మాత్రమే నీటిని ఉపయోగించాలి, ట్యాపులు ఓపెన్గా వదిలేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు కూడా ఈ వనరును కాపాడవచ్చని తెలిపారు.గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.



## అనాధ మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ :::ఇటీవల నాలుగు రోజుల క్రితం ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని మామిళ్లగూడెం ప్రాంతంలో సుమారు 50 సంవత్సరాల గుర్తుతెలియని మతి స్థిమితం లేని వ్యక్తి రైలు ఢీకొని మృతిచెందగా ఆ మృతదేహాన్ని ఖమ్మం రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తు తెలియని అనాధ మృతదేహంగా భావించిన రైల్వే పోలీస్ వారు ఈ అనాధ మృతదేహాన్ని అంత్యక్రియలు చేయు నిమిత్తం ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా అంత్యక్రియలు చేయమని అంగీకార పత్రాన్ని అన్నం ఫౌండేషన్ కి ఇచ్చారు. వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎం మురళీకృష్ణ, వైద్యశాల సిబ్బంది సమక్షంలో అనాధ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9-00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ

**– దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న మాజీ మంత్రి పువ్వాడ**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు.

## ఏప్రిల్ 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

**జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని**

ఖమ్మం, నేటి శుభోదయ ::: 2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతి ప్రవేశాలు, 7 నుండి 10వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి పుకార్లు గమనించినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం అందించాలని తెలిపారు.టీజీ మోడల్ స్కూల్ కారేపల్లి, జెడ్పీఎస్ఎస్ కారేపల్లి, టీజీ మోడల్ స్కూల్ టేకులపల్లి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి వెల్లడించారు.

## కొత్తగూడెం ప్రగతి మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఆటలపోటీలలో పాల్గొనడం వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని,మరింత ఆరోగ్యవంతులవుతారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో శనివారం ఆయన గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ-2026 ప్రారంభించారు.ఈ పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా స్థానిక యువకులు బాణసంచా పేల్చి,డప్పు వాయిద్యాలతో ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్,వనమా రాఘవ,కాపు సీతామహాలక్ష్మీ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితర ప్రముఖులు అమరవీరుల స్థూపానికి పూలుజల్లి నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర టాస్ వేసి బ్యాటింగ్ చేసి ఈ ఛాంపియన్స్ ట్రోఫీని ప్రారంభించారు.ఈ పోటీల నిర్వాహకులు బీ.శ్రీనివాస్,కన్నిలు ఎంపీ రవిచంద్రకు క్రికెట్ టీం సభ్యులను పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, అంతర్జాతీయ క్రికెట్ లో మన భారత జట్టు అత్యుత్తమ ప్రతిభాపాటవాలు కనబర్చుతున్నదని కొనియాడారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఈ రంగంలో కూడా గొప్పగా ఎదగడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,రంగనాథ్,బాదావత్ శాంతి నాయక్,కార్పోరేటర్స్ మల్హోత్రా సాగర్,కాలేరు సింధూ తపస్వి,బొమ్మిడి రమాకాంత్,బాదావత్ శ్రీకాంత్,నవతన్,బొమ్మిడి శ్రీకాంత్,అనుదీప్ తదితరులతో పాటు వందలాది మంది యువత పాల్గొన్నారు.



## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



న్యూఢిల్లీ, ఖమ్మం, నేటి శుభోదయ ::: గజ్వేల్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు హింసకు దారి తీయకూడదని, ఇలాంటి ఘటనలు జరగడం సరైంది కాదని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధుల కార్యాలయాల భద్రత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మొక్కజొన్న రైతులకు బాసట

**మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**- శుభకార్యక్రమలకు హాజరు**



అలాగే కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి కాలం(రాగి అంబలి)పంపిణీ చేసిన శ్రీశైలం యాదవ్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**




నేటి శుభోదయం:తలకొండపల్లి (ఏప్రిల్:4)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కటికల శ్రీశైలం యాదవ్ వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు, మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,ఆరిఫ్, పృద్వి,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ యాదవ్

**సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి,దేవాలయం చైర్మన్ కుమ్మరి జగన్**



నేటిశుభోదయ: తలకొండపల్లి (ఏప్రిల్ 4)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని ఢిల్లీ లక్ష్మీనారాయణ కుమారుడు ఢిల్లీ నరేష్,మాధవి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తలకొండపల్లి మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు సీఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ బుజ్జూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,గ్రామ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చైర్మన్ కుమ్మరి జగన్,అనంతరం కార్యకర్తలతో గ్రామ అభివృద్ధి పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మల్లేష్ ముదిరాజ్, ఆయిల్ ఆంజనేయులు గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్,డాక్టర్ శివ కృష్ణ,కుమ్మరి రవి,నిరంజన్,మస్కా వెంకటయ్య,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో నూతన స్తంభం ఏర్పాటు

**సిపిఐ కౌన్సిలర్ కృషితో లో- వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో ఎండాకాలంలో తరచూ ఎదురవుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు కృషితో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో విద్యుత్ సరఫరా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏర్పాటులో విద్యుత్ శాఖ చూపిన చొరవ, సిబ్బంది పనితీరు అభినందనీయమని కొనియాడారు.కాగా నూతన స్తంభం ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతర శ్రామికుడు పేరుకి మరింత వన్నె తెచ్చేలా ఎండలో సైతం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు రజబెల్లి లెనిన్ తదితరులు పాల్గొన్నారు .


## రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు
## అందే బాబయ్య ను కలిసిన వెల్జాల్ బీజేపీ నాయకులు



నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 4):రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్.సిహెచ్ రాము ముదిరాజ్.ఏ అంజనేయులు గౌడ్.జి రవి ముదిరాజ్..టి రవి గౌడ్,గ్రామంలో పార్టీ బలోపేతానికై సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని,రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్

**-పిల్లలకు పండ్లు ఫలహారాలు,పిల్లల తల్లులకు పట్టుచీర, పండ్ల పంపిణి**



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంని పరిశీలించిన సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడి పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ శేఖర్ యాదవ్ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని పరిశీలించిన అనంతరం పిల్లలకు పండ్లు ఫలహారాలు మరియు పిల్లల తల్లులకు పట్టుచీరలను పండ్లును అందజేయడం జరిగింది. సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలకు సరైన సమయానికి ఆహార పోషకాలు అందించాలని అంగన్వాడి సిబ్బందికి అక్కడ ఉన్నటువంటి అంగన్వాడి టీచర్ కు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ చెప్పటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,3వ వార్డు సభ్యురాలు పద్మ జ్యోతి కిషోర్ అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్లు,పాల్గొన్నారు

## మియాపూర్ డిప్యూటీ కమిషనర్ కి
## వీధిదీపాల కోసం బీజేపీ నేతల వినతి పత్రం




శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :మియాపూర్ సర్కిల్ కార్యాలయం లో హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు మెయిన్ రోడ్లో వీధి దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా మియాపూర్ సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో వీధి దీపాలు తగిన విధంగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించే పాదచారులు , వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. అందువల్ల, పై పేర్కొన్న రహదారిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించి, పనిచేయని దీపాలను తక్షణమే మరమ్మతులు చేయించవలసిందిగా మనవి చేస్తూ వినతి పత్రం సమర్పించారు అలాగే పెద్దవి (హైమాస్ట్) వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీఉమ్మడి మియాపూర్ డివిజన్ తరపున ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్,సీనియర్ బిజెపి నాయకులు జాజార శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష

**- పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు**

**టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా




జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా నూతన కొత్త కమిటీ ఎన్నిక

ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక జరిగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీ.డ.బ్ల్యూ.జే.ఎఫ్) ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడుగా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా ఆర్వీపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్ ల తో పాటు పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా టి.బి.జే.ఎ అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా, కార్యదర్శి కాసోజుశ్రీధర్ , టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్,కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్,కార్యదర్శి కప్పల మధు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆన్తోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, కార్యదర్శి చెరుకుమల్లి సతీష్ , జిల్లా ఈసీ మెంబర్స్ కుంభం రవికుమార్, నాగేశ్వరరావు, నాగకృష్ణ, మామిడాల వీరబాబు, మహమ్మద్ షకిల్ పాషా, లింగాల రామ్మూర్తి, ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామకృష్ణ బాబు, కల్లేపల్లి లింగయ్య, స్వాతి, శివ, జగదీష్, గౌరవ ప్రధాన సలహాదారుడు జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం జర్నలిస్టులకు 'ఇందిరమ్మ' ఇండ్ల పథకాన్ని వర్తింపజేయాలి

**- ఇతర రాష్ట్రాల తరహాలో సీనియర్ జర్నలిస్టులకు 'పెన్షన్' ఇవ్వాలి**

**- నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇందిరమ్మ' ఇండ్ల పథకాన్ని వర్తింప జేయాలని వర్కింగ్ జర్నలిస్ట్సుఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.ఈ పథకం క్రింద మీడియా రంగంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ స్థలాలు మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఆర్ధిక సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం ఖమ్మం నగరంలో యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఒక తీర్మానం చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు) ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ పథకం క్రింద ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు సాధించిచేందుకు త్వరలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. అలాగే సీనియర్ జర్నలిస్టులకు 'పెన్షన్' పథకాన్ని అమలు చేయాలని సమావేశం మరో తీర్మానాన్ని ఆమోదించింది. ఇప్పటికే సీనియర్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలు 'పెన్షన్' పథకాన్ని అమలు చేస్తున్నాయని, బీహార్ రూ. 15,000, మధ్యప్రదేశ్ రూ. 20,000 పెన్షన్ ఇస్తుండగా, అస్సాం, తమిళనాడు, పాండిచ్చేరి వంటి 19 రాష్ట్రాల్లో రూ. 6,000 నుండి రూ. 20, 000 వరకు పెన్షన్ ఇస్తున్నారని, తక్షణమే తెలంగాణలో కూడా జర్నలిస్టులకు 'పెన్షన్' పథకాన్ని అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అంతే కాకుండా 'కరోనా' సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డబ్ల్యూజేఐ కోరింది. పాసులు పునరుద్ధరించేందుకు జిల్లాకు చెందిన 'ఎంపీ'లకు వినతి పత్రాలు



అందజేయాలని నిర్ణయించింది. అమెరికా మరియు ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో మీడియా ప్రతినిధులు లక్ష్యంగా మారడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరింది. దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు సమావేశం సంతాపం తెలిపింది.

### జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, గౌరవం కోసం నిరంతర పోరాటం : ఎన్.ఎస్.రావు

డబ్ల్యూజేఐ భారతదేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు మరియు వృత్తిపరమైన గౌరవం కోసం నిరంతరం పోరాడుతోందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు) అన్నారు. ఈ సమావేశానికి ముందు రావు మాట్లాడుతూ మీడియా రంగంలో పని చేస్తున్న విలేకర్లు, ఎడిటర్లు, ఫోటో గ్రాఫర్లు, వీడియో, డెస్క్ జర్నలిస్టులు మరియు ఇతర సిబ్బంది ప్రయోజనాలను కాపాడటానికి ఈ సంఘం ఉద్భవించిందని చెప్పారు. మీడియా సంస్థల్లో మజీథియా వేతన బోర్డు వంటి సిఫార్సుల అమలు కోసం ఒత్తిడి వత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. అలాగే, విలేకర్లకు పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య బీమా మరియు ఇతర సంక్షేమ పథకాలను ప్రభుత్వం నుండి అందేలా చూడడం, ఎల్లో జర్నలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ, వార్తలలో నిజాయితీని మరియు విశ్వసనీయతను కాపాడటమే లక్ష్యంగా యూనియన్ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోకన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జి. నారాయణ రావు, మోదెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం
## రాజీ లేని కృషి చేస్తాం.. పి ఎ సి చైర్మన్ గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైట్ ఫీల్డ్ లో గల రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై టౌన్ ప్లానింగ్ విభాగం మరియు ట్రాఫిక్ విభాగం, జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వైట్ ఫీల్డ్ రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారుఅని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలిసి పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినదిఅని, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు,పాఠశాలల కు, కళశాలలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని , రోడ్డు ఆక్రమణ ల పై ఉక్కుపాదం తో తొలగిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అవసరమున్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ తెలియచేసారు.అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఎ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు ఏ ఈ రాజేష్, టౌన్ ప్లానింగ్ ఏసిపి కరుణాకర్ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బస్వరాజు, నర్సింహ సాగర్, గణపతి మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లిలో బండి రమేష్ చే 3,94,000

**ముఖ్యమంత్రి సహాయనిది చెక్ ల అందజేత..**



కూకట్ పల్లి నేటి శుభోదయ ..:కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ని వివిధ కాలనీల కి చెందిన ప్రజలకి సి ఎం సహాయ నిధి చెక్ పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు. 1) ఫతేనగర్ కి చెందిన మొహమ్మద్ సబ్బజ్ ఖాన్ కి 41,000/- 2) బాలనగర్ డివిజన్ కి చెందిన పూర వీరేశం గౌడ్ కి 60,000, 3) మూసాపెట్ డివిజన్ కి చెందిన పందులోలు స్వాతి కి 60,000/-రూపాయల చెక్ 4) కూకట్పల్లి కి చెందిన లులకపు వినయ్ కి 60,000/- 5) బాలనగర్ డివిజన్ కి చెందిన తన్నీరు అంజయ్య కి 60,000/ 6) మూసాపేట్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ సిరాజ్ కి 60,000/- 7) బాలనగర్ డివిజన్ కి చెందిన కాసుల ప్రమీల 53,000/- రూపాయలచెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి అర్జీ పెట్టుకోవడం జరిగింది.3,94,000/-రూపాయల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయిన అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా వారికి శనివారం రోజున శ్రీ హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నియోజక వర్గం ఇంచార్జి బండి రమేష్ కి, కృత్షతలు తెలిపారు.ఈకార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ,పులి శివకుమార్ గౌడ్ ,గోపాల్ చౌదరి, రంగమోహన్ ,అక్బర్ ,ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య

**సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం..**

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా లేనట్లా అని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.



## సఫిల్‌గూడ చెరువు వద్ద మహిళల సాధికారతకు కొత్త దారి

### మిల్లెట్ ఫుడ్ కోర్టుల ప్రారంభం



నేరెడ్ మెట్, ఏప్రిల్ 4:ప్రభాత వార్త.:మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ పరిధిలోని సఫిల్‌గూడ చెరువు వద్ద మహిళల ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తూ మిల్లెట్ ఫుడ్ కోర్టులు ప్రారంభమయ్యాయి. అదనపు కమిషనర్ (యూసీడి ) రఘు ప్రసాద్, మౌలాలి డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసీడి ) సురేష్ కుమార్, భాను ప్రసాద్ ఈ కేంద్రాలను ప్రారంభించారు.లేక్ ఎకానమీ అభివృద్ధి దిశగా చెరువు, పార్కు పరిసరాలను వినియోగంలోకి తీసుకువస్తూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోంది. దాశరధి స్వశక్తి సంఘానికి చెందిన జి. షర్మిల గ్రూప్ లోన్, స్వయం ఉపాధి రుణం సాయంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మిల్లెట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేశారు. వేణుగోపాల స్వామి స్వశక్తి సంఘానికి చెందిన ఏ. అనుష మిల్లెట్ చద్దన్నం కేంద్రాన్ని ప్రారంభించారు.పార్కుకు వచ్చే ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు మొలకలు, ఉడికించిన కోడిగుడ్లు, స్వీట్ కార్న్, రాగి జావ, క్యారెట్, అనాస పండ్ల రసాలు, మిల్లెట్లతో తయారు చేసిన చద్దన్నం అందుబాటులో ఉంచనున్నారు. తక్కువ ఖర్చుతో పోషకాహారం అందించడం ద్వారా ప్రజారోగ్యానికి మేలు జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్‌గిరి, మౌలాలి సర్కిల్‌లకు చెందిన రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.


## వేసవి వేడిని తట్టుకునేందుకు అస్త్రా డింపుల్స్

# యూనివర్స్ స్కూల్ సేవా శిబిరం




నేరెడ్ మెట్, ఏప్రిల్ 4:మండుతున్న ఎండల నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అస్త్రా డింపుల్స్ యూనివర్స్ స్కూల్ ఆధ్వర్యంలో సేవా శిబిరాన్ని నేరెడ్ మెట్ ఓల్డ్ పి ఎస్ చౌరస్తా లోని ఆంజనేయ స్వామి టెంపుల్ ప్రాంగణం లో నిర్వహించారు. తీవ్రమైన ఉష్ణోగ్రతల కారణంగా ఇబ్బందులు పడుతున్న దినసరి కార్మికులు, పాఠశాలకు వెళ్లే చిన్నారులను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య రాజ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో పాల్గొన్న వారికి చల్లని తర్బూజ ముక్కలు, మజ్జిగ, తర్బూజ జ్యూస్ పంపిణీ చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శరీరానికి తగిన చల్లదనం, దాహం నివారణ కలిగించే పదార్థాలను అందించడం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించారు.ముఖ్యంగా కూలీలు, చిన్నారులు ఈ ఏర్పాట్లను సంతోషంగా స్వీకరించారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమానంగా ప్రాధాన్యం ఇస్తున్న అస్త్రా డింపుల్స్ యూనివర్స్ స్కూల్ ఈ కార్యక్రమం ద్వారా మరొకసారి తన సేవాభావాన్ని చాటుకుందని పలువురు పేర్కొన్నారు.

## జె.కే. సాయి కృష్ణ గౌడ్ సేవాభావంతో జెజె నగర్ వినాయక ఆలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ




నేరెడ్ మెట్, ఏప్రిల్ 4:నేరెడ్‌మెట్ చౌరస్తా పరిధిలోని జెజె నగర్ కాలనీలో ఉన్న వినాయక ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు జె.కే. సాయి కృష్ణ గౌడ్ తన స్వంత నిధులతో, విశేష భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి స్థానికంగా ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం 7.30 గంటల నుంచి 11 గంటల వరకు బ్రాహ్మణ పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో గణపతి బప్పా నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చారు.ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయానికి ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచుతుందని భక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా



సాయి కృష్ణ గౌడ్ సేవా తత్పరతను స్థానికులు కొనియాడారు. సమాజ సేవతో పాటు ధార్మిక కార్యక్రమాలకు కూడా ముందుండి సహకరించడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జెజె నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.ఎల్.ఎన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ యాదవ్, వేలు , రావుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల తై బజార్ గుత్తేదారుగా చారకొండ బాబు





వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ : చిన్నంబావి మండల పరిధిలోని చిన్నంబావి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం తాయాబజారు వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. తేదీ 2026 – 27 సంవత్సరానికి గాను తైబజార్ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాట తేదీ ఒకటి నాలుగు 2026 సంవత్సరం నుంచి 31 3 2027 సంవత్సరం వరకు ఈ వేలంపాటదారు చారకొండ బాబు తాయాబజారు నిర్వహణ కొనసాగును. కావున చిన్నంబావి మండల పరిధిలోని చిరు వ్యాపారస్తులు ప్రభుత్వ స్థలాలలో వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్క వ్యాపారస్తులు తయబదారు వేలం రుసుము చెల్లించాలని. ఈ వేలం పాట గుత్తేదారు చారకొండ బాబు గారు 2026 27 సంవత్సరానికి గాను చిరు వ్యాపారస్తులు థాయ్ బజార్ వేలం పాటకు సహకరించి గ్రామ అభివృద్ధికి సహాయపడడాలని కోరడం జరిగింది

## ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### సోమవారం నుంచి అప్లికేషన్లు స్వీకరణ .

### ఈనెల 8న చివరి తేదీ.




ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి అప్లికేషన్ల స్వీకరణ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ కాపీతో పాటు అవసరమైన అన్ని ధృవపత్రాలను జతచేసి ఏప్రిల్ 8వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఈ విషయాన్ని ఎంపీడీఓ ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి కృష్ణ, ఎంపీవో జీవీఎస్ నారాయణ వెల్లడించారు. నిర్ణీత గడువులోపు పత్రాలు సమర్పించని దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని వారు స్పష్టం చేశారు.అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలను సిద్ధం చేసి సమర్పించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## దలైలామాను కలిసిన బీసీ నేత డాక్టర్ అరుణ కుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 04: హిమాచల్ ప్రదేశ్ లోని టెన్జిన్ గ్యాట్సో (14వ దలైలామా)ను రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తనయుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్. అరుణ్ కుమార్ కలిసి టిబెట్ ప్రజల స్వేచ్ఛ కోసం జరుగుతున్న పోరాటానికి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా అహింసా మార్గంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన దలైలామా అరుణ్ కుమార్ ను ప్రోత్సహిస్తూ ఆశీస్సులు అందజేశారు. శాంతి, కరుణ, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన దలైలామా మార్గదర్శనం యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ బేటి సామాజిక న్యాయం, మానవ హక్కులు, శాంతి కోసం కృషి చేసే నాయకుల మధ్య స్ఫూర్తిదాయకమైన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన పేర్కొన్నారు.

## సొంత నిధులతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### :ఏడవ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్



శామీర్ పేట, ఏప్రిల్ 4: అలియాబాద్ మున్సిపల్ పరిధిలో ఏడవ వార్డును అన్ని అంగులతో అభివృద్ధి పరుస్తానని వార్డ్ కౌన్సిలర్ గాదే వెంకటేష్ పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో సమస్యాత్మక కాలనీల్లో విద్యుత్ సౌకర్యం మెరుగుపరిచేందుకు కౌన్సిలర్ గాదె వెంకటేష్ సొంత నిధులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శనివారం విద్యుత్ స్తంభాలు పాతించి కరెంటు సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీలో 7వ వార్డును అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.4ఎస్ ఎమ్ పి టి 3 ఏడవ వార్డులో సొంత నిధులతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తున్న కౌన్సిలర్ గాదే వెంకటేష్

# గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం

### సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో 'సిడి తాండ'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం:సర్పంచ్ గబ్రు చౌహాన్ సొంత నిధులతో బోరు మోటార్ ప్రారంభంతీరిన ఏళ్ళనాటి నీటి కష్టాలు..

### హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజన ప్రజలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04 :గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.శనివారం నందిగామ మండల పరిధిలోని సిడి తాండలోని మైసమ్మ దేవాలయ ఆవరణలో సర్పంచ్ గబ్రు చౌహాన్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను తాండ పెద్దలతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలను గుర్తించి,వాటిని తీర్చడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. బడుగుల ఆశాజ్యోతి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశానిర్దేశంలో తాండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారి పూర్తి సహకారంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించి, నందిగామ మండలంలోనే సిడి తాండను ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో



భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు.ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న తమ నీటి సమస్యను సర్పంచ్ సొంత ఖర్చుతో పరిష్కరించడంపై తండా గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చూపిస్తున్న చొరవను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్, నందిగామ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,నగేష్ నాయక్,శాంతి శ్రీను,పత్తి శ్రీను నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్,చందర్ నాయక్,కిషన్ నాయక్,నరేష్ నాయక్,సేవ్య నాయక్,హేమంత్ నాయక్,కిషన్ నాయక్ తో పాటు తండా పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంటింటికి పోరాటాల సిపిఐ పార్టీకి చేయూతనివ్వండి

## సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 4(నేటి శుభోదయ):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి



పిలుపుమేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అని రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ లో ఇంటింటికి సిపిఐ పార్టీ మాస్ క్యాంపెనింగ్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగరావు హాజరై ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.రాజేంద్రనగర్ మండల కేంద్రంలో బుద్వేల్ ప్రాంతంలో వ్యాపార సంస్థలు స్థానిక ప్రజలను కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్రను చాటి చెబుతూ విరాళాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మునీశ్వరి,మండల ఉపాధ్యక్షులు కుకునూరు వాణి,మండల కౌన్సిల్ సభ్యులు జె.సదానంద గౌడ్,ఎండి సాబీర్,మౌనిక,జ్యోతి,ఊర్మిళ,బుజ్జి,అనిత,మధు,నాగార్జున,కార్యాలయం కార్యదర్శి జి సత్యం,ఏఐటీయుసి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా,ఏఐటి యుసి మండలం ఉపాధ్యక్షులు ఎండి సిద్దిక్,సీనియర్ కామ్రేడ్స్ పుష్ప,శాంతమ్మ,ఎండి ఖలీల్,వెంకట్రావు,అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మండల నాయకులు రాణి,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ పోరాట ఇంటింటికి కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ ప్రాంతంలో విరాళం సేకరించిన నిధులు 3902..00 రూపాయలు సేకరించడం జరిగింది.200 కుటుంబాలను,వ్యాపారస్తులను కలవడం జరిగిందన్నారు.

## శంషాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్

# చంద్రకళను కలసి ప్రజల తరుపున వినతి



రాజేంద్రనగర్,ఏప్రిల్04(నేటి శుభోదయ):రోడ్డు విస్తరణలో భాగంగా వ్యాపార సముదాయ ముందు కొంత భాగంలో విస్తరించి వ్యాపారం చేసుకుంటున్న వారందరూ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని శంషాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ గణేష్ గుప్తా తెలిపారు.శనివారం శంషాబాద్ బస్ స్టాండ్ నుండి రాళ్లగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నందున ఇరు వైపులా ఉన్న బిల్డింగ్ యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా రోడ్డు వేస్తే భవన యజమానులు,పట్టణ ప్రజలు,మేము అందరము సహకరిస్తామని శంషాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ చంద్రకళను కలసి ప్రజల తరుపున వినతి పత్రం అందించిన మాజీ సర్పంచ్ అర్ గణేష్ గుప్తా సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్,మాజీ పీఏసీఎస్ చైర్మెన్ కోలన్ మహేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్,కోఆప్షన్ మెంబెర్ ప్రసాద్,బిల్డింగ్ యజమానులు,పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తంగేలపల్లిలో శ్రీ నంధీశ్వర,ధ్వజస్తంభ

# ప్రతిస్థాపన మహోత్సవాలు

### ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఏప్రిల్ 04 :షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని తంగెలపల్లి గ్రామంలో శివాలయంలో శ్రీ నందీశ్వర ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా జరుగుతున్న పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన అత్యంత పవిత్రమైనదని,ఇది ఆలయ నిర్మాణంలో వెన్నెముక వంటిదని దైవశక్తిని ఆలయంలోకి ఆకర్షించి, భక్తులకు దైవదర్శనం ముందు సూచనగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉమెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,విశ్వనాధ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు,ఉపసర్పంచ్ హలీం బాయ్,మాజీ సర్పంచులు బాల్ రాజ్,గోపాల్ నాయక్,వెంకటేష్,జనార్ధన్ గౌడ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు జగదీష్ శ్రీశైలంగౌడ్,రవీందర్ గౌడ్,నర్సిములు,పెర్మల్ రెడ్డి, పులిందర్ రెడ్డి,నగేష్ ప్రవీణ్,హన్మంత్,యాదయ్య, వెంకటేష్,క్రిష్ణ బండి శేఖర్,కొత్త బాల్ రాజ్,చెంద్రయ్య,శ్రీను,శ్రీకాంత్ గౌడ్, యాదగిరి,సిహెచ్ రాము,బాగల్ల రాములు, కబీర్ దాస్,గణేష్ నగేష్,క్రిష్ణ,ప్రశాంత్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జ్ఞాన యాత్ర కరపత్రల ఆవిష్కరణ,

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జ్ఞాన యాత్రను విజయవంతం చేయండి,

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సుంకం నరసింహ,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04: షాద్ నగర్ టౌన్ బ్లాక్ ఆఫీస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జ్ఞాన యాత్ర కరపత్రావిష్కరించడం జరిగిందిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా షాద్ నగర్ లో రైల్వే స్టేషన్ నుండి బ్లాక్ ఆఫీస్ వరకు అంబేద్కర్ గారి జ్ఞాన యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం 135వ అంబేద్కర్ జయంతి చరిత్రతో కూడిన సందేశం భారతదేశం చరిత్రలో అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారు 1891 ఏప్రిల్ 14న జన్మించారు. 2026లో ఆయన 135వ జయంతి సందర్భంగా మనం కేవలం జ్ఞాపకం చేసుకోవడం కాదు ఆయన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ఉంది చరిత్ర బానిసత్వం నుంచి రాజ్యాంగం వరకు అంబేద్కర్ చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నారు స్కూల్లో నీళ్లు తాగడానికి కూడా అనుమతి లేకుండా అవమానాలు సమాజంలో అంటరాని అనే ముద్ర కానీ ఆ బాధను బలంగా మార్చుకొని విదేశాల్లో ఉన్నత విద్య (కోలంబియా యూనివర్సిటీ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్) భారతదేశానికి తిరిగి వచ్చి అణగారిన వర్గాల కోసం ఉద్యమం చివరకు భారత రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వానికి బలమైన ఆయుధం ఇచ్చారు 1956లో బౌద్ధమతంలోకి మారి మన గౌరవం మన చేతుల్లోనే ఉంది అని చాటిచెప్పారు అంబేద్కర్ జయంతి ఎందుకు ముఖ్యము ఇది ఒక పుట్టిన రోజు కాదు పోరాటానికి గుర్తు ఇది ఒక వేడుక కాదు చైతన్యానికి ప్రారంభం ఇది ఒక జ్ఞాపకం కాదు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా సూచనలు (135వ జయంతి సందర్భంగా ) ఈసారి జయంతి చరిత్రను ప్రతిబింబించాలి ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సలహాదారుడు మహేష్ కమిటీ ఉపాధ్యక్షుడు నీరటి రాజు ప్రశాంత్ కోశాధికారి మహేష్ మాల, గౌరవాధ్యక్షులు జగన్,కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్,సుమన్,శ్రీనివాస్,నరేష్,వడ్ల శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం,విజయ్, శ్రీకాంత్, సత్తయ్య,అయ్యప్ప ,తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జయప్రదం చేయండి

### డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 4(నేటి శుభోదయ):డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ప్రజా ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,దళిత బహుజన సంఘాల నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్ పిలుపునిచ్చారు.శనివారం బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీలో విలేకరుల సమావేశాన్ని ప్రేమావతి పేటలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఏడాది మాదిరిగా నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతులను ఏ విధంగా విజయవంతం చేయడం జరుగుతుందో అదే తరహాలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అరాంఘర్ చౌరస్తాలో ఆదివారం (ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్,ఎంఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,ప్రభుత్వ చిప్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి,దళిత సేన అధ్యక్షులు జేబీ రాజు,మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ శాఖల అధికారులు విచ్చేయుచున్నారని సూచించారు.ఇప్పటికే ఆయా ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు,స్థానిక ప్రజా ప్రతినిధులకు,ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశామన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎన్ నరసింహ,ప్రధాన కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్,కోశాధికారి పలుగు చెరువు మహేందర్,ఉప కోశాధికారి ఎడ్లకాడి చంద్రశేఖర్,జయంతి ఉత్సవాలు వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్దాస్,ఎంఆర్ పి ఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ,ఉత్సవ కమిటీ సభ్యులు పంపాల రాజు,ఎడ్ల కాడి సూర్యం,కే హరినాథ్,గొంతు సురేష్,మంత్రి చంద్రశేఖర్,పచ్చ నర్సింగ్ రావు,గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

# క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి చరణ్.



రాజేంద్రనగర్,ఏప్రిల్05(నేటి శుభోదయ):ప్రతిపక్ష నేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి చరణ్ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి చరణ్ మండిపడ్డారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని,ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు.

## మణికొండ గోల్డెన్ టెంపుల్ వెనుక ఏప్రిల్ 19న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత ఉత్సవాలు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 4(నేటి శుభోదయ):రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత సంవత్సరములు పూర్తి చేసుకొన్న తరుణంలో మణికొండ గోల్డెన్ టెంపుల్ వెనుక 19 ఏప్రిల్ 2026 ఆదివారం రోజున సాయంత్రం హిందూ సమ్మేళనం నిర్వహించడానికి గాను స్థానిక ప్రజలు ఒక దరికి చేరి కుల మతాలకు అతీతముగా హిందువులంతా బంధువులం అనే భావనతో సమ సమాజాన్ని ఏకం చేయడం,సనాతన ధర్మ పరిరక్షణ,ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడం లక్ష్యంగా -భక్తి, సంస్కృతి,సామాజిక ఐక్యతపై చర్చలు,ఉపన్యాసాలు నిర్వహించే హిందూ సమ్మేళన సమితి చైర్మన్ గా ఇంద్రసేన రెడ్డి,అధ్యక్షునిగా బుద్ధోలు శ్రీరాములు,ఉపాధ్యక్షునిగా అందె లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి ఫనేంద్ర, కోశాధికారులుగా గాయత్రి,సోమన్,సన్నాహక కార్యాల సహా కార్యదర్శులుగా శైలజ,హేమలత,నరేంద్ర,సురేఖ,బిందు,మెహర్ జ్యోతి,దిలీప్ కక్కడ్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

వికారాబాద్ 04ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు మున్సిపల్ పరిపాలనకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశానికి వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి హాజరై పట్టణంలోని ప్రస్తుత పరిస్థితులు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు మరియు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సభ్యులు పరస్పరం చర్చించి సూచనలు చేశారు.సమావేశంలో పాల్గొన్న వార్డుల కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు, పారిశుధ్యం, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని సభ్యులు కోరారు.మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి అధికారులు సహా పాల్గొని, ఇప్పటివరకు చేపట్టిన పనుల ప్రగతిని వివరించారు. అలాగే సభ్యులు సూచించిన అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన అమలు చేస్తామని తెలిపారు.ఈ సమావేశం ద్వారా పట్టణ అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోబడగా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.







## మూసి పేరుతో కాంగ్రెస్ సర్కార్ లక్షన్నర కోట్ల స్కాంకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ నిరసన ర్యాలీ



రాజేంద్రనగర్,ఏప్రిల్ 04(నేటి శుభోదయ):మూసి పేరుతో కాంగ్రెస్ సర్కార్ లక్షన్నర కోట్ల స్కాంకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హైదర్ షాకోట్ కేంద్రీయ విహార్ సమీపంలో మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కాలనీలలో పర్యటించారు.ఈ నేపథ్యంలో ఇంటింటికి స్టిక్కర్లను అంటిస్తూ బీఆర్ఎస్వీ బాధితులకు అండగా నిలుస్తుందని మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి లక్షన్నర కోట్ల స్కాంకు పాల్పడుతున్నారని,ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని,ప్రజాధనాన్ని వృధా కానీయమని తెలిపారు.

## ఘనంగా 'రన్ ఫర్ జీసస్' ప్రపంచ శాంతి ర్యాలీ

- వేలాదిగా తరలివచ్చిన క్రిస్టియన్లు
- పెవిలియన్ గ్రౌండ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు ర్యాలీ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో శనివారం ఉదయం 'రన్ ఫర్ జీసస్' ప్రపంచ శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీకి వేలాది మంది క్రిస్టియన్లు తరలివచ్చి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కో-ఆర్డినేటర్ చల్లగుండ్ల రమేష్ బాబు,ఆహ్వాన కమిటీ సభ్యులు పి. జేకర్యా, సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులు నిర్వహిస్తున్న ఈ ర్యాలీ అభినందనీయమని, యేసు ప్రభువు ఇచ్చే శాంతి మన దేశానికి అవసరమని పేర్కొన్నారు. క్రైస్తవ సమాజానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఆర్సీఎం బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి యేసు ప్రభువు మాత్రమే శాంతి మార్గమని, అందరూ పరస్పరం ప్రేమతో కలిసి మెలిసి జీవించాలని కోరారు. కమిటీ సభ్యులు జేకర్యా, సత్యం మాట్లాడుతూ క్రైస్తవులంతా సమైక్యతతో వేలాదిగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అలాగే సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్, జిల్లా క్రైస్తవ నాయకులు బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొని మత సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. పలువురు క్రైస్తవ పెద్దలు, నాయకులు ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ గుండా అక్కడి కాలేజ్ గ్రౌండ్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆర్సీఎం చర్చి జనరల్ సెక్రటరీ ఫాదర్ శౌరి, హెబ్రోన్ చర్చి ఎల్డర్ ఏర్పుల ప్రభాకర్ రావు, పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కొమ్ము బాబురావు, పాల్ సంజీవరావు, రమేష్ పాల్, నేలాల బాలస్వామి, బి.వి. రత్నం, సామ్యూల్ పిన్ని, చిన్ని డేవిడ్, జీవరత్నం, సుందర్ రావు, సంతోష్ కుమార్, అబ్రాహాము, ఫాదర్ ఐజెక్, విజయ్, ప్రసాద్, యోహాను, విలియం కెరీ, సురేష్, రవి కిరణ్, శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు కొత్తగూడెంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాలుకు రూ.20 లక్షలు హామీ



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 20 లక్షల రూపాయలు ప్రకటించారు.తెలంగాణ ఉద్యమకారుడు, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నవతన్ విజ్ఞప్తి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఆయన కుమారుడు రాఘవ సిఫార్సు మేరకు రవిచంద్ర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు ఇస్తానని ప్రకటించారు.కొత్తగూడెంలో పర్యటిస్తున్న ఎంపీ రవిచంద్రను నవతన్ కలిసి హాల్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదన వివరాలను అందజేశారు.తన విజ్ఞప్తి పట్ల వెంటనే సానుకూలంగా స్పందించడంతో నవతన్ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వెంకటేశ్వరరావు,ఆయన కుమారుడు రాఘవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం కార్పొరేషన్ లో కాలువల "రగడ"

### గంగమ్మ గుడి పరిసరాల్లో ఎస్ టి పి పైప్‌లైన్ నిర్మాణంపై స్థానికుల ఆందోళన

ఖమ్మం, నేటి శుభోదయ ::: అధికార పార్టీ తలుసుకుంటే ఏదైనా సాధ్యమే అనే సామెత నిజం అనే చెప్పుకోవాలి. అదే ఇప్పుడు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిధిలో గల ఖమ్మం కార్పొరేషన్ లో అడుగు అడుగున రోడ్ల విస్తరణ, కాలువల నిర్మాణం పై ఉవ్వెత్తున ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల గంగమ్మ గుడి ప్రాంతంలో జీ సి ప్రతిపాదిత ఎస్ టి పి పైప్‌లైన్ నిర్మాణంపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఖమ్మం నగరం 16వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు తమ నివాసాల సమీపంలో పైప్‌లైన్ పనులు చేపట్టడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొంటున్నారు.స్థానికుల విన్నపం మేరకు గంగమ్మ గుడి వద్ద ఉన్న రహదారి రోడ్డు నెంబర్ 13లో గల 16వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న కుటుంబాలు తమ ప్రాంతంలో డ్రెయినేజీ పైప్‌లైన్ నిర్మాణాన్ని పునఃపరిశీలించాలని అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఇళ్ల మధ్యలో పైప్‌లైన్ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ పైప్‌లైన్ నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అలాగే చెడు వాసనలు, కాలుష్యం పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఇది మరింత ఇబ్బందికరంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా పైప్‌లైన్ నిర్మాణం చేయాలని, లేదంటే తమ సమస్యలను పరిష్కరించే వరకు పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హనుమంతరావు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంలో అధికార పార్టీ చేపట్టే పనుల పురోగతిని పరిశీలిస్తే ఎన్నెన్నో అనుమానాలకు తావు ఇస్తోంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ఏక పక్షంగా అధికార యంత్రాంగం అధికార పార్టీ మంత్రులకు, కార్పొరేటర్ల కు తొత్తులుగా మారి పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం ఖాయం అని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పొత్తు తో లబ్ధి పొంది ఇప్పుడు ఏక పక్షంగా వ్యవహరిస్తున్న తీరుపై భాగం తీవ అభ్యంతరం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరద నరసింహారావు, కాంగ్రెస్, సిపిఐ జిల్లా నాయకులు బాణాల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఆకుల సత్యనారాయణ, బొమ్మిశెట్టి రమేష్, మాదుగుల నాగేశ్వరరావు, దారమళ్ళ భాస్కర్ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా నెలకొన్న కాలువను పక్కదారి పట్టించి, పైరవీలకు తలవచ్చిన అధికారులు కాలువను వంకర, టింకరగా తీస్తూ ఇళ్ళ మీదకు నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పష్టమైన హామీ లభించలేదని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్ ఆగస్త్య కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని శివరాం, ప్రతానపు రామనాథం, నాగరాజు, ఖాదర్, ఎస్.కె మదార్, మెండం శీను, లామిని శ్రీనివాసరెడ్డి, కృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి వివాహ రిసెప్షన్

### - వేడుకకు ముస్తాబైన ఖమ్మం వైయస్సార్ కాలనీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - నందిని దంపతుల ప్రథమ కుమారుడు చి. సూర్య విక్రమాదిత్య, చి.ల.సౌ. సాక్షి ల వివాహ రిసెప్షన్ వేడుకకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఆదివారం (ఏప్రిల్ 5న) ఖమ్మంలోని గ్రీన్ హిల్స్, వైఎస్సార్ కాలనీ రోడ్ నందు ఉదయం 10 గంటల నుండి ఈ వేడుక అత్యంత వైభవంగా జరగనుంది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, మధిర నియోజకవర్గ ఓటర్ల కోసం డిప్యూటీ సీఎం ఈ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. తమ అభిమాన నాయకుడి కుటుంబ వేడుకను పండుగలా నిర్వహించేందుకు పార్టీ కార్యకర్తలు ఇప్పటికే భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది.





### - రిసెప్షన్ వేడుకకు భారీ ఏర్పాట్లు

ఈ రిసెప్షన్ వేడుకకు సుమారు లక్ష మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగానే భోజన వసతులు, పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదిక వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు.

### - వధూవరులను ఆశీర్వదించాలని విన్నపం

గత నెల మార్చి 5న హైదరాబాద్‌లో వివాహం జరిగిన నేపథ్యంలో, స్థానిక ప్రజల ఆశీస్సుల కోసం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నారు. "మా కుటుంబ వేడుకకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, నియోజకవర్గ ప్రజలందరూ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి, విందును స్వీకరించి మా ఆనందాన్ని పంచుకోవాలి" అని భట్టి విక్రమార్క - నందిని దంపతులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.



# వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం

### - ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు
### ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ కల్పించడమే మాలక్ష్యం
### కళాశాల చైర్మన్ గుండా కృష్ణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం వేడుకగా జరిగాయి. విద్యార్థులు వారి బిజీబిజీ జీవితాన్ని కొంచెంసేపు వీడి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు హాజరై విద్యార్థులకు ప్రేరణతో కూడిన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చున్నారు. విద్యార్థులు తెల్లవారుజామునే నిద్రలేచి ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యశించాలన్నారు. కళాశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు ఎంత ముఖ్యమో సమాజంలో జరిగే సంఘటనలు కూడా విద్యార్థి ఎదుగుదలకు అంత ముఖ్యమని అన్నారు. సమాజంలో జరిగే సంఘటనల ద్వారా మంచిని తీసుకొని చెడుని విసర్జించాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో మహానగరాల కళాశాలలకు దీటుగా విద్యాభోదన కొనసాగుతుందని దీనికి తమ కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ప్లేస్మెంట్ సాక్ష్యం అన్నారు. న్నారు. గత 3 సంవత్సరాలుగా తమ కళాశాల నూటికి నూరు శాతం ప్లేస్మెంట్స్ సాధిస్తుందని తెలిపారు. దీని వల్ల తమ కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన అటానమస్ హోదా లభించిందని అన్నారు. యస్.బి.ఐ.టి.లో రాష్ట్రంలోని పలు కళాశాలల కంటే మిన్నగా విద్యార్థులు ప్లేస్మెంట్స్ సాధిస్తున్నారని దీనికి కళాశాల యాజమాన్యం ఐ.బి.యమ్.. ఐ.సి.టి.సి., క్యాప్ జెమినీ, వర్చ్యూసా వంటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఆయా కంపెనీల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణను పలు విభాగాలలో అందిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల వారు నిర్వహించే డ్రైవ్లో తమ విద్యార్థులు ఎక్కువ శాతం ఎంపిక అవుతున్నారని వివరించారు. ఇది తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మట్లాడుతూ విద్యార్థులకు ప్లేస్మెంట్స్ అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకమైన టి.పి.ఒ. విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన యస్.బి.ఐ.టి. కళాశాల కీర్తిని మరింత ఇనుమడింప చేసేలా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము అందిస్తున్న శిక్షణ వల్ల విద్యార్థులు అనేక మంది ఐ.టి. కంపెనీలు సైతం ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉన్నారని ఇది తమకు ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









## హింసాత్మక రాజకీయాలకు బిఆర్ఎస్ భయపడదు

### డాక్టర్ మెతుకు ఆనంద్






వికారాబాద్ 04ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రాజకీయ సంస్కృతి దిగజారుతున్నదని, కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి టి. హరీశ్ రావు క్యాంపు కార్యాలయాలపై కూడా ఇలాంటి ఘటనలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఉద్దేశపూర్వకంగా ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో హింసాత్మక వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి చర్యలకు బీఆర్ఎస్ పార్టీ గానీ, రాష్ట్ర ప్రజలు గానీ భయపడరని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు జరగలేదని తెలిపారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం చేస్తున్న ప్రతి తప్పును ప్రజలు గమనిస్తున్నారని, సమయానికి తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.ప్రజలు ఇప్పటికే ప్రభుత్వ పాలనతో నష్టపోయారని పేర్కొంటూ, ఇప్పటికైనా ప్రజాసేవపై దృష్టి పెట్టాలని ప్రధాన ప్రతిపక్షంగా విజ్ఞప్తి చేశారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న పలు సమస్యలను పూర్తిచేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి

### :బండ్లగూడ జాగిర్ రాజనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుకోళ్ళ నాగరాజ్.



రాజేంద్రనగర్,ఏప్రిల్04(నేటి శుభోదయ):బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు కొన్ని పనులు పెండింగ్లో ఉండడం జరిగింది.వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని బండ్లగూడ జాగిర్ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావు కోళ్ల నాగరాజ్ తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చామని బండ్లగూడ జాగిర్ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుకొళ్ళ నాగరాజు అన్నారు.ముఖ్యంగా శానిటేషన్ సమస్యలు,రోడ్డు ప్యాచ్ వర్క్,స్ట్రీట్ లైట్స్,డ్రైనేజ్ వ్యవస్థ,రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరామన్నారు.మా వినతిని శ్రద్ధగా ఆలకించిన డిప్యూటీ కమిషనర్,సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

## హరిత, రాజేష్ లను ఆశీర్వదించిన ఆర్ పి వి అధినేత సాదిక్ ఆలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామానికి చెందిన దొడ్డ శ్రీనివాస్ కుమారుడు రాజేష్ వివాహం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తాళ్లూరు వీరభద్రం కుమార్తె హరిత ల వివాహం మారెమ్మ టెంపుల్ వద్ద అమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ దొడ్డవారి వివాహ మహోత్సవంలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమల అధ్యక్షులు సయ్యద్ సైదా, మంకెన నరేష్, దొడ్డ శ్రీనివాస్, తాళ్లూరి వీరభద్రం తదితరులున్నారు.

# ఆరాంఘర్‌లో రోడ్డు విస్తరణ చర్యలు

**చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపు.**

**భారీ పోలీసు బందోబస్తు.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 4(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ పనుల్లో భాగంగా రహదారి పక్కన ఉన్న చిరు వ్యాపారుల డబ్బాలను అధికారులు తొలగించే చర్యలు చేపట్టారు.అయితే ఈ చర్యలపై స్థానిక వ్యాపారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలు,ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా భారీగా పోలీసులను మోహరించారు.అధికారులు,పోలీసులు సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచుతూ తొలగింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.చిరు వ్యాపారుల ఆవేదన..ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని కాస్త సమయం ఇస్తే తామే తొలగించుకుంటామని చిరు వ్యాపారులు రాజేంద్రనగర్ సర్కిల్ డిసి సురేందర్ రెడ్డిని ప్రాధేయపడ్డారు.వారి మాటలు పట్టించుకోకుండా డబ్బాలను తొలగించారు.

# ధర్మపురి సంజయ్ అభిమానుల దీక్షను

## విరూమింపజేసిన నిజామాబాద్ నగర కార్పొరేషన్

# డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 04 నేటి శుభోదయ :కాంగ్రెస్ పార్టీలో మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ కు అన్యాయం జరుగుతుందని భావించిన తన అనుచరులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని నిజామాబాద్ నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ సందర్శించి వారితో మాట్లాడుతూ......కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరుగుతుందని,నాయకులు పార్టీ కోసం చేసిన కృషిని చూసి సమాన న్యాయం చేస్తారని,సమయాన్ని బట్టి పదవులు కేటాయిస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో మున్నూరుకాపులకు అన్యాయం జరుగుతుందని సంజయ్ అనుచరులు అనుకోవడం సరైనది కాదు అని ఎందుకంటే నిజామాబాద్ నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులుగా మున్నూరు కాపు బిడ్డనైన నాకు అవకాశం ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ప్రధాన కార్యదర్శిగా రాంభూపాల్ కి ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 10 కార్పొరేటర్ స్థానాలను మున్నూరు కాపులకు కేటాయించడం జరిగిందని,అదే విధంగా రాష్ట్ర స్థాయిలో పలు మున్సిపాలిటీల్లో చైర్మన్లుగా,వైస్ చైర్మన్లుగా,తదితర నామినేటె పదవులు కేటాయించడంతో పాటు,యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ లాంటి ఇతర కీలక పదవులను మున్నూరుకాపులకు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని,ఇంకా రావాల్సిన అవసరం ఉన్నప్పటికీ సమయాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు,కావున అందరు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా కలిసి పనిచేయాలే కానీ పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి పనులు చేయకూడదని,ధర్మపురి శ్రీనివాస్ అనుచరులుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని,రాబోయే ఎన్నికల్లో 2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడే విధంగా నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించుకునే విధంగా అందరం కలిసి ముందుకు అడుగులు వేయాలని బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.

## వి.డి.ఓస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో

# సాంస్కృతిక వార్షికోత్సవ వేడుక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వి.డి.ఓస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల సాంస్కృతిక వార్షికోత్సవ వేడుక వేదిక ఫంక్షన్ హాల్ లో వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఖమ్మం ఎడిషనల్ డి.సి.పి ఎడ్మిన్ బి. రామానుజమ్ రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె శ్రీధర్రావుగారు, శ్రీమతి నీలిమ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు.ముఖ్య అతిథి బి. రామానుజమ్ మాట్లాడుతూ తల్లిదండ్రులే భగవంతుని రూపాలు. తల్లిదండ్రులు ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా, కొంత సమయాన్ని పిల్లలతో కేటాయించాలని తెలియజేసారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణ, శిక్షణ, పట్టుదల కలిగి ఏకాగ్రతతో దేనినైనా సాధిస్తారని, మంచి భవిష్యత్తు కలిగి ఉన్నత శిఖరాలను చేరాలని, దేశానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలియజేసారు. విద్యార్థులందరూ అనుకున్న లక్ష్యాలను చేరి మన దేశానికి మంచి పేరు తేవాలని తెలియజేసారు.ఆర్. వి. నాగేంద్రకుమార్ పిల్లలను ఉద్దేశించి ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించ రాదన్నారు. గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకోవాలన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన



పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. విద్యార్థి తన జీవితంలో ఉన్నతంగా ఎదగటానికి చిన్నతనంలో పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానమే దోహద పడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకొని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవించాలని ఉద్భోదించారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయాన్ని కేటాయించి వారు ఎలా చదువుతున్నారని తెలుసుకోవాలని, పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్ కె. శ్రీధర్రావు మాట్లాడుతూ కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. జీవితంలో విజయం సాధించాలంటే నిజాయితీతో కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా సందేశమిచ్చారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించాలని తద్వారా విజయానికి । చేరువౌతామని విద్యార్థులకు తెలిపారు.పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ పాఠశాల జీవితం, బాల్యం చాలా సున్నితమైనదని, చాలా విలువైనదని, స్కూల్ దశలో వేసే పునాది తదుపరి జీవితకాలం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు పేరుతేవాలని ఆశించారు. సాంప్రదాయ వస్త్రాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, చిన్న పిల్లలు చిన్ని చిన్ని స్టెప్పులతో వేదిక ఫంక్షన్ హాల్ మారుమ్రోగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## ఆకులతో కలిసి వ్యాపారవేత్త భాస్కర్ రావుకు పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని స్థంభాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల భాస్కర్ రావును బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీలు పరామర్శించారు.భాస్కర్ రావు అనారోగ్యాన్ని గురైనట్లు తెలిసి రవిచంద్ర, గాంధీలు ఆస్పత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే, అక్కడే చికిత్స పొందుతున్న చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన హరిప్రసాద్ ను కూడా రవిచంద్ర,గాంధీలు పరామర్శించారు.

# మైసిగండి మైసమ్మ ఆలయం అభివృద్ధి జరిగేనా

**అభివృద్ధి పేరుతో ఏండ్ల నుండి ఖజానా దోపిడీ**

**అవుతుందని, పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న భక్తులు**

**మైసిగండి మైసమ్మ ఆలయ సిబ్బంది రక్షకుల భక్షకుల**

**అంటున్న భక్తులు**

**హిందూ సమాజాన్ని ఆలయాలకు దూరం చేస్తున్నది**

**నాయకులేనా అధికారులేనా**

**ఉద్యోగం ఎక్కిన నుండి దశాబ్దాలుగా పాతుకుపోయిన**

**సిబ్బంది, పట్టించుకోని ఉన్నతాధికారులు**

**దశాబ్దాలుగా ఆలయం అభివృద్ధికి నోచుకోవడం**

**లేదంటు, చేసేది గోరంత చెప్పేది కొండంత అంటున్న భక్తులు**



గంగి కృష్ణ ఏప్రిల్ 4 (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ మండలంలోని మైసిగండి శ్రీ మైసమ్మ దేవాలయం భక్తి, విశ్వాసానికి నిలయంగా ఉండాల్సిన ఈ పవిత్ర క్షేత్రం ఇప్పుడు నిర్వాహకుల నిర్లక్ష్యం, అధికారుల అజాగ్రత్తతో భక్తుల ఆగ్రహానికి గురవుతున్న సిబ్బంది పట్టించుకోని ఉన్నత అధికారులు. దేవాదాయ శాఖ అధికారులు కావాలని ఉచిత దర్శనం అందుబాటులో లేకుండా చేసి, భక్తులను చెల్లింపు దర్శనాల వైపు మళ్లిస్తుండడంతో భక్తుల తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. దేవాలయం అంటే వ్యాపారమా.? అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ఉచిత దర్శనం అనుకొని భక్తులు వస్తుంటే ఒక్కసారిగా టికెట్ తీసుకోవాలంటూ సిబ్బంది చెప్పడంతో భక్తులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఉచిత దర్శనం లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఈ ఆలయానికి ప్రతి ఆదివారం విపరీతంగా భక్తులు వస్తారు ఆలయం అభివృద్ధి పేరుతో వసూలు చేస్తున్న






డబ్బులు ఆలయానికి చెందుతున్నాయా. మరి ఇన్ని సంవత్సరాలుగా భారీ స్థాయిలో భక్తులను అభివృద్ధి పేరుతో పిండి వసూలు చేస్తున్న డబ్బు ఆలయానికి చెందితే ఎందుకు పూర్తిస్థాయిలో అభివృద్ధి కావడం లేదని ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఖర్చు చేస్తుంటే మరి పూర్తిస్థాయిలో ఎన్ని సంవత్సరాల నుండి ఎందుకు అభివృద్ధి కాలేదో పాలకులకు, ఉన్నత అధికారులకే తెలియాలి. సామాన్య భక్తులకు పది రూపాయల తో దర్శనం కష్టంగా మారగా, డబ్బున్నవారికి మాత్రం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు గురవుతోంది.

### ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు..

మైసిగండి ఆలయ ప్రాంగణంలో కనీస సౌకర్యాలు లేకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. వేసవి వేడిలో భక్తులకు తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడం దారుణమని భక్తులు అంటున్నారు. మూడు నాలుగు చోట్ల తాగడానికి నీళ్ల ఏర్పాటు చేయకుండా కేవలం ఒక దగ్గర ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడం ఈవో నిర్లక్ష్యమని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాంగణం పరిశుభ్రత పూర్తిగా లోపించడంతో ఎలుకలు, పందికొక్కులు సంచరిస్తున్న దృశ్యాలు భక్తులను కలవరపెడుతున్నాయి. సిబ్బంది అధికారుల నిర్లక్ష్యంతో దేవాలయం పవిత్రత ఎక్కడో మాయమైపోయిందనే భావన కలుగుతోంది.ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం రూ.5 కోట్లు కేటాయించినప్పటికీ, ఆ నిధులు ఎక్కడ వినియోగించారో స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అభివృద్ధి పనుల జాడ కనిపించకపోవడంతో ఆ డబ్బు ఎక్కడికి పోయింది.? అనే ప్రశ్నలు భక్తుల్లో ఉత్పన్నమవుతున్నాయి. ఖర్చులపై పారదర్శకత లేకపోవడం, ఎస్టిమేషన్ అధికంగా వేయడం, ఎండోమెంట్ శాఖ పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తోంది.

### దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాలు బేఖతార్..

దేవాదాయ శాఖాలో కమిషనర్ ఆదేశాలను ఒక్క ఈవో కూడా అమలు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కమిషనర్ ఆదేశాలు అంటేనే చెత్త బుట్ట దాఖలు అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. తెలంగాణ వ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉన్నప్రతి దేవాలయంలో ప్రతి భక్తునికి ప్రసాదం అందించాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. మైసిగండి ఆలయంలో ఈవో స్నేహలత కమిషనర్ ఆదేశాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఎంతో భక్తి భావంతో వస్తున్న భక్తులకు కనీసం చిటికెడు ప్రసాదం అందక నిరాశతో వెళ్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

ఆలయానికి వచ్చే భక్తులను ఆలయానికి రాకుండా చేస్తున్న సిబ్బంది ప్రవర్తన ఆలయానికి భక్తితో కొంతమంది, మొక్కులతో కొంతమంది, కష్టాలు తీర్చుకోవడానికి కొంతమంది ఇలా అనేక రకాలుగా భక్తులు వస్తారు.

ఇక సిబ్బంది వ్యవహార శైలి, దురుసు ప్రవర్తన, భక్తులను దూషించడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా అదే స్థానాల్లో తిష్ట వేసి కూర్చున్న అధికారులు, సిబ్బంది తమ




స్వప్రయోజనాలకే పరిమితమయ్యారని భక్తుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు బదిలీలు లేకపోవడంతో అవినీతి, నిర్లక్ష్యం పూర్తిగా పెరుగుతోందని స్థానికులు అంటున్నారు. మైసిగండి ఆలయానికి వచ్చే ఆదాయం ఎంత. అందులో ఎంత మొత్తం ఎండోమెంట్ శాఖకు వెళ్తోంది. ఎంత మేర ఆలయ అభివృద్ధికి వినియోగం జరుగుతోంది. అనే అంశాలపై స్పష్టమైన లెక్కలు వెల్లడించకపోవడం మరింత అనుమానాలకు దారి తీస్తోంది. ఆదాయం పెరుగుతున్నప్పటికీ, భక్తులకు సౌకర్యాలు మాత్రం రోజురోజుకు శూన్యంగా ఉండటం విస్మయం కలిగిస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో కూడా దేవాదాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటం, ఆకస్మిక తనిఖీలు చేయకపోవడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయాల పర్యవేక్షణను పూర్తిగా విస్మరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి మైసిగండి ఆలయం పరిస్థితి చూస్తే, భక్తి కంటే వ్యాపారమే ప్రాధాన్యంగా మారిందనే భావన కలుగుతోంది. వెంటనే అధికారులు స్పందించి, ఉచిత దర్శనం పునరుద్ధరించడం, పాలనలో పారదర్శకత తీసుకురావడం, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం అత్యవసరంగా మారింది. లేకపోతే భక్తుల ఆగ్రహం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంటుందని అంటున్న హిందూ సంఘాల నేతలు.

## చురుకైన పాత్ర పోషించడానికి

# "బూత్ లెవెల్ ఏజెంట్లు ముఖ్యం

**షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి బిఎల్ఎల జాబితా అందజేత**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04 :కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయిలో



బలోపేతం కావడానికి, ఎన్నికల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించడానికి "బూత్ లెవెల్ ఏజెంట్ల" పాత్ర కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకమని షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ వెల్లడించారు. శనివారం రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని జాబితా అందజేశారు. షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల బూత్ లెవెల్ ఏజెంట్స్ కు సంబంధించిన జాబితాను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో డిసిసి అధ్యక్షుడికి అందజేసినట్లు బాలరాజ్ గౌడ్ తెలిపారు. కుందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తదితరులు డిసిసి అధ్యక్షుడివి ప్రత్యేకంగా కలుసుకుని జాబితాను సమర్పించారు. వీరు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితా పరిశీలన, ఓట్ల నమోదు, మరియు ఎన్నికల రోజున బూత్ వద్ద పర్యవేక్షణ బాధ్యతలను బి ఎల్ ఏ ఏజెంట్లు నిర్వహిస్తారని నిర్వహిస్తారనీ ఏ ఎన్నికలు అయిన వీరి పాత్ర ఎంతో ముఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో, ఈ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారనీ ఇప్పుడు ఏ పరిస్థితి అయినా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిలలో ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని బాలరాజు గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు నర్సింహారెడ్డి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.

# ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవాలి

**అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్**




04 నేటి శుభోదయ :ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ కచ్చితంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార గోడ ప్రతులను శనివారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో 14 ఏళ్ల అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేస్తుందన్నారు.దీనికి ప్రముఖ హీరో అల్లు అర్జున్ మద్దతుగా నిలవడం ఎంతో అభినందనీయమన్నారు.భవిష్యత్తులో అమ్మాయిలు క్యాన్సర్ బారిన పడకుండా ఈ వ్యాక్సిన్ ఎంతో తోడ్పడుతుందన్నారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు.అల్లు అర్జున్ ఫ్యాన్స్ చొరవ తీసుకొని అవగాహన కల్పించడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలం రాజు,అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల సురేష్,జిల్లా అధ్యక్షుడు నరేందర్,దీపక్,మహేష్,కృష్ణ,కార్తీక్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపు పై ఎర్లీబర్డ్ స్కీమ్ తో 5 శాతం తక్కువ

**ఎంఎంసీ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**

**నివాస గృహ మరియు వాణిజ్య ఆస్తులకు 5% రాయితీ వర్తిస్తుంది**



హైదరాబాద్ ఏప్రిల్ 4 (నేటి శుభోదయ) మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి యజమానుల కోసం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపులపై 5 శాతం ప్రత్యేక రాయితీని అందించే ఎర్లీ బర్డ్ స్కీమ్ ను అమలు చేస్తున్నట్లు ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పన్ను చెల్లింపుదారులు తమ ఆస్తి పన్నును ఏప్రిల్ 30, 2026 లోపు చెల్లిస్తే, యజమానులు చెల్లించాల్సిన మొత్తం ఆస్తి పన్నుపై 5% ప్రత్యేక రాయితీ లభిస్తుందని ఆయన వివరించారు. పౌరులు సమయానికి పన్ను చెల్లింపును ప్రోత్సహించడం, నగర అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణను వేగవంతం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ రాయితీ కేవలం 202627 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నుపై మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరాల పెండింగ్ బకాయిలు లేదా వడ్డీ మొత్తాలపై ఈ రాయితీ వర్తించదని స్పష్టంగా తెలియజేశారు. ఈ పథకం నివాస గృహాలతో పాటు వాణిజ్య ఆస్తులకు కూడా సమానంగా వర్తిస్తుందని వెల్లడించారు. ఆస్తి పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సులభతరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. పౌరులు ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్ ద్వారా తమ ఆస్తి పన్నును చెల్లించే అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఇందుకోసం అధికారిక వెబ్‌సైట్ (ఎఎష్.వశ్రీఖఅస్త్రుఋఋ.స్త్రశీజ.ఱఅ) ను లేదా (వీఎజఖ=జు) మొబైల్ యాప్ ను ఉపయోగించవచ్చని ఆయన సూచించారు. అదేవిధంగా, ఆఫ్‌లైన్ చెల్లింపుల కోసం పౌరులు తమ సమీపంలోని పౌర సేవా కేంద్రాలు లేదా మీసేవా కేంద్రాలు ద్వారా కూడా పన్ను చెల్లించవచ్చని తెలిపారు. డిజిటల్ మరియు ఆఫ్‌లైన్ రెండు విధానాల్లోనూ పన్ను చెల్లింపు సులభంగా, వేగంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ఈ సందర్భంగా పౌరులకు విజ్ఞప్తి చేస్తూ పన్ను చెల్లింపును చివరి తేదీ వరకు వాయిదా వేయకుండా ముందస్తుగా చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీని మల్కాజిగిరి నగర పాలక సంస్థ పరిధిలోని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ వంటి కీలక సేవలను మరింత బలోపేతం చేయడానికి పౌరుల సహకారం అత్యంత అవసరమని ఆయన అన్నారు.

# రైల్వే, ఎన్‌హెచ్‌ఏఐ ప్రణాళిక




## ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ

## ట్రాక్‌లపై లోపాలు గుర్తింపు

## బోగీలు పట్టాలు తప్పకముందే అప్రమత్తత

## జాతీయ రహదారులపై గుంతలు, పగుళ్ల ట్రేస్

అమరావతి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాల నివారణకు కేంద్ర రైల్వేశాఖ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) శాఖలు ప్రత్యేక కార్యాచరణకు సన్నద్ధమవుతున్నాయి. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ు(ఏఐ) పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ కార్యాచరణను రూపొందించాయి. రైల్వే ట్రాక్‌లపై లోపాలను ముందుగానే గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ ప్రణాళిక రూపొందించగా... జాతీయ రహదారులపై 30 రకాల లోపాలను గుర్తించి సరిచేసేందుకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) సన్నద్ధమవుతోంది. ఆ మేరకు ఆ రెండు శాఖల కార్యాచరణ ఇలా ఉంది..

### పట్టాలు తప్పకముందే అప్రమత్తం చేసే సీబీఎం

రైలు బోగీలు పట్టాలు తప్పకుండా ముందుగానే గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ ఏఐ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'కండీషన్ బేస్డ్ మానిటరింగ్(సీబీఎం) సిస్టం' పేరుతో ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. దక్షిణ కొరియాకు చెందిన గ్లోబిజ్ ఈ ఏఐ పరిజ్ఞానాన్ని రూపొందించింది. ముందుగా హైస్పీడ్ రైళ్లలో ఈ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అనంతరం దశల వారీగా ఇతర రైళ్లలో కూడా ప్రవేశపెట్టనుంది. ఏఐ ఆధారిత సెన్సార్లను రైళ్లలో ఏర్పాటు చేస్తారు. రైలు చక్రాలు, బోగీలు, తలుపులు, ఎలెక్ట్రికల్ సిస్టంలలో ఏర్పాటు చేస్తారు. రైలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చే వైబ్రేషన్లు, రైలు మెకానికల్ బిహేవియర్‌ను ఈ సెన్సార్లు రికార్డు చేస్తాయి. రైలులోనే పొందుపరిచే ఎడ్జ్ సర్వర్లు వాటిని వెనువెంటనే విశ్లేషిస్తాయి. రైలు పట్టాలపై ఎక్కడైనా లోపాలు ఉంటే రైలు వైబ్రేషన్లు, మెకానికల్ బిహేవియర్‌లో వ్యత్యాసం తెలుస్తుంది. అంటే కొంత దూరంలో ఎక్కడో ట్రాక్‌పై లోపాలు ఉన్నాయని గుర్తించి అప్రమత్తం చేస్తుంది. దాంతో వెంటనే లోకో పైలట్ ట్రైన్ వేగాన్ని తగ్గించడంతోపాటు అవసరమైతే నిలిపివేస్తారు. అనంతరం రైల్వే సాంకేతిక బృందాలు ట్రాక్ వెంబడి పరిశీలించి లోపాలను సరిచేస్తాయి. తద్వారా ముందుగానే అప్రమత్తమై రైలు పట్టాలు తప్పడం వంటి ప్రమాదాలను నివారించవచ్చు. అందుకోసం రూపొందించిన సీబీఎం విధానాన్ని దేశంలో అన్ని రైళ్లలో దశల వారీగా ప్రవేశపెట్టాలన్నదే లక్ష్యమని రైల్వే శాఖ వర్గాలు చెబుతున్నాయి.

### జాతీయ రహదారులపై డాష్‌కామ్ చెక్

జాతీయ రహదారులపై గుంతలతోపాటు ఇతర లోపాలు గుర్తించేందుకు 'డాష్‌కామ్ అనలిటిక్స్ సర్వీసెస్' పేరిట ఎన్‌హెచ్‌ఏఐ సరికొత్త కార్యాచరణను చేపట్టింది. అందుకోసం అత్యధిక రిజల్యూషన్ ఉన్న స్మార్ట్ కెమెరా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతీయ రహదారులపై రూట్ పెట్రోలింగ్ వాహనాలు(ఆర్‌పీవీ)లకు ఈ స్మార్ట్ కెమెరాలను అమరుస్తారు. పెట్రోలింగ్ చేస్తుంటే ఆటోమేటిగ్గా రహదారులను స్కాన్ చేస్తూ ఫొటోలు తీస్తాయి. 30 రకాల అంశాలను ఈ ఫొటోల ద్వారా గుర్తించవచ్చు. రహదారులపై చిన్న పగుళ్లు, గుంతలు, బారియర్లు లేకపోవడం, రాంగ్‌రూట్లో వాహనదారులు రోడ్లపైకి వచ్చేందుకు రోడ్లను కట్ చేయడం వంటివాటి ఫొటోలు నేరుగా 'సెంట్రల్ డేటా లేక్'పేరుతో ఏర్పాటు చేసే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుతాయి. ఆ ఫొటోల ద్వారా గుర్తించిన లోపాలను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సరిదిద్దుతారు. జీపీఎస్ విధానం ద్వారా లోపాలు ఉన్న ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించి మరమ్మతులు చేపడతారు. ఎన్‌హెచ్‌ఏఐ దేశంలో 40వేల కి.మీ. జాతీయ రహదారులను ఐదు జోన్లుగా విభజించి డ్యాష్‌కామ్ సిస్టం పరిధిలోకి తీసుకురానుంది. తద్వారా జాతీయ రహదారులపై ప్రమాదాలను తగ్గించాలన్నది ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యం.

# ప్రయోగాల నుంచి ప్రయోజనాల దిశగా..

## ఎంటర్‌ప్రైజ్ ఏఐ ముందున్న సవాళ్లు!




కృత్రిమ మేధ (ఏఐ) ఇప్పుడు కేవలం ప్రయోగశాలలకో, మొబైల్ యాప్‌లకో పరిమితమైన సాంకేతికత కాదు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో ఏఐని అంతర్భాగం చేసుకుంటున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో 'మోడల్ సామర్థ్యం' కంటే ఇప్పుడు దాని 'నిర్వహణా సామర్థ్యం' పైనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంటర్‌ప్రైజ్ ఏఐ మనుగడకు నియంత్రణ, సమన్వయం కీలకంగా మారుతున్నాయని ప్రముఖ సంస్థ గార్ట్‌నర్ అంచనా వేసింది.

### 2027 నాటికి 40 శాతం ప్రాజెక్టులు రద్దు?

గార్ట్‌నర్ అంచనా ప్రకారం, 2027 చివరి నాటికి సుమారు 40 శాతం ఏజెంటిక్ ఏఐ ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇందుకు కారణం.. అంచనాలకు మించి నిర్వహణ ఖర్చులు పెరగడం, వ్యాపార పరంగా స్పష్టమైన విలువ జోడింపు కనిపించకపోవడం వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలాఉండగా, కేవలం ఏఐ మోడల్స్‌ను కొనుగోలు చేయడం వల్ల లాభం లేదని, పని విధానాన్ని పునర్నిర్మించడం, పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారానే ఫలితాలు వస్తాయని మెకిన్సే పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.




### అడ్డంకిగా అవాస్తవ సమాచారం

ఏఐ వ్యవస్థలు ఇచ్చే సమాచారం ఎంతవరకు నమ్మదగినది? అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద కంపెనీలను వేధిస్తోంది. కేపీఎంజీ 2025 నివేదిక ప్రకారం.. 54 శాతం మంది ప్రతినిధులు డేటాలో ఉన్న అశాస్త్రీయతను ప్రధాన రిస్క్‌గా భావిస్తున్నారు. 45 శాతం మంది ఏఐ సృష్టించే తప్పుడు సమాచారం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల వల్ల పైలట్ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలోకి రావడానికి జాప్యం జరుగుతోంది. ఇక్కడే గవర్నెన్స్(నియంత్రణ) ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. ఏఐ తీసుకునే నిర్ణయాలకు ఎవరు బాధ్యత వహించాలి? ఆ నిర్ణయం వెనుక ఉన్న లాజిక్ ఏమిటి? అనే అంశాలపై స్పష్టత లేకపోతే సంస్థలు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది.

### సమీకృత పరిష్కారం

ప్రముఖ టెక్ నిపుణుడు, ఎవాల్యుయేట్‌ఐక్యూ సహ వ్యవస్థాపకుడు సంజయ్ కొప్పికర్ అభిప్రాయం ప్రకారం.. ఎంటర్‌ప్రైజ్ ఏఐలో గవర్నెన్స్, సమన్వయం అనేవి విడివిడి అంశాలు కావు. ఇవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు. 'ఏఐని కేవలం అమలు చేయడం ముఖ్యం కాదు, దానిని నియంత్రించగలగడం, వివరించగలగడం, నమ్మదగినదిగా మార్చడం తక్షణ అవసరం' అని చెప్పారు.

### భారీ పెట్టుబడులు - రాబడిపై ఆందోళనలు


టెక్ దిగ్గజాలు జనరేటివ్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం బిలియన్ల డాలర్లు కుమ్మరిస్తున్నాయి. నిత్యం కొత్త వెర్షన్లు, కొత్త మోడల్స్ మార్కెట్లోకి వస్తుండటంతో పాత టెక్నాలజీ త్వరగా కాలం చెల్లిపోతోంది. దీంతో పెట్టుబడిని ఎలా వెనక్కి తీసుకోవాలనే దానిపై కంపెనీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో కంపెనీలు క్లౌడ్ కంప్యూటింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి చిన్న, ప్రత్యేకమైన మోడల్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఏఐ ఇచ్చే అవుట్‌పుట్ నమ్మదగ్గదిగా ఉంటేనే క్లయింట్లు డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. అందుకే ట్రస్ట్‌ను ఒక ఫీచర్‌గా కంపెనీలు అమ్ముతున్నాయి. పూర్తిగా ఏఐపై ఆధారపడకుండా మానవ పర్యవేక్షణ ఉండేలా హైబ్రిడ్ వర్క్ ఫ్లోలను డిజైన్ చేస్తున్నాయి.

# వ్యూహాత్మక ఖనిజాల వేట

సాంకేతిక, రక్షణ రంగాల్లో స్వయంసమృద్ధి సాధించే దిశగా భారత్ కీలక అడుగు వేసింది. దేశీయంగా 'రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ల' (అరుదైన అయస్కాంత ఖనిజాలు) ఉత్పత్తిని భారీగా పెంచడమే కాకుండా లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2030 నాటికి ఏడాదికి 5,000 టన్నుల అరుదైన అయస్కాంత ఖనిజాల ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.

### విశాఖలో ప్లాంట్ ప్రారంభం

అణుశక్తి విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నంలో 'సమారియం-కోబాల్ట్' అయస్కాంతాల తయారీ ప్లాంట్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. దీని ప్రస్తుత సామర్థ్యం ఏడాదికి 500 టన్నులు. తదుపరి దశలో దీన్ని 2,000 టన్నులకు, ఆపై 2030 నాటికి 5,000 టన్నులకు పెంచనున్నారు. నియోడైమియం-ఐరన్-బోరాన్ వంటి అధునాతన అయస్కాంతాల తయారీపై పైలట్ ప్రాజెక్టును కూడా ప్రభుత్వం చేపట్టింది.




### పెరుగుతున్న డిమాండ్.. ప్రైవేటు భాగస్వామ్యం

ప్రస్తుతం దేశంలో ఈ అయస్కాంతాల అవసరం ఏడాదికి 4,000 టన్నులుగా ఉండగా 2030 నాటికి అది 8,000 టన్నులకు చేరుతుందని అంచనా. ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం అణుశక్తి చట్టంలో సవరణలు తీసుకువచ్చింది. తద్వారా కీలక ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి పచ్చజెండా ఊపింది. అయితే, యురేనియం వంటి వ్యూహాత్మక వనరులపై మాత్రం ప్రభుత్వ నియంత్రణ కొనసాగుతుంది.

### లిథియం అన్వేషణపై దృష్టి

ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన లిథియం కోసం రాజస్థాన్‌లోని దేగానా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాల్లో ముమ్మరంగా పరిశోధనలు సాగుతున్నాయి. దేగానాలో ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయని త్వరలోనే తవ్వకాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను ఏర్పాటు చేయడం ద్వారా ఖనిజ శుద్ధి ప్రక్రియను బలోపేతం చేయనున్నారు.

### వీటిని ఎందుకు ఉపయోగిస్తారు?

ఈ అరుదైన ఖనిజాలు కేవలం ఎలక్ట్రానిక్స్ కోసమే కాకుండా.. రక్షణ రంగంలో క్షిపణులు, రాడార్ల తయారీలో, అంతరిక్ష రంగంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో, గ్రీన్ ఎనర్జీ విభాగంలో విండ్ టర్బైన్లు, ఈవీ మోటార్లలో ఇవి అత్యంత కీలకం. రాజస్థాన్, గుజరాత్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో శిలల రూపంలో ఉన్న ఖనిజ నిక్షేపాలను వెలికితీయడం కొంత సంక్లిష్టమైనప్పటికీ అధునాతన సాంకేతికతతో ఈ సవాలును అధిగమిస్తామని కేంద్రం ధీమా వ్యక్తం చేసింది.

# నేడుఆటిజం అవేర్‌నెస్ డే చాట్‌బాట్

సాంకేతికతకు, సామాజిక స్పృహ తోడైతే అది మానవత్వానికి మరో అడుగు అవుతుంది. ఆటిజం ఉన్న పిల్లల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ల గురించి తెలుసుకున్న ముగ్గురు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ 'అయ్యో!' అనుకోవడానికి మాత్రమే పరిమితం కాలేదు. తమ ఆలోచనలు, సాంకేతిక జ్ఞానానికి పదును పెట్టి ఆటిజం ఉన్న పిల్లల పేరెంట్స్‌ను అన్ని రకాలుగా గైడ్ చేసే 24/7 థెరపిటిక్ ఏఐ--చాట్‌బాట్‌ను రూపొందించి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. సాంగ్లీ (మహారాష్ట్ర)లోని రాజారాంబాపు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో తెల్లవారుజామున అక్కడొకరు, ఇక్కడొకరు నిద్ర లేస్తున్నారు. అయితే ఒక కంప్యూటర్ ల్యాబ్ లోపల ముగ్గురు యువ ఇంజినీర్‌లు మాత్రం నిద్ర అనేదే లేకుండా దీక్షగా పనిలో నిమగ్నమయ్యారు. కోడ్‌ను మెరుగు పరుస్తూ, రెస్పాన్స్‌ను పరీక్షిస్తూ ఏఐ సిస్టమ్‌కు శిక్షణ ఇస్తున్నారు. 'న్యూరోస్టార్స్'గా పిలవబడే వైష్ణవి రాజ్‌కుమార్ పాటిల్, అభిషేక్ శివప్రసాద్, గణేష్ రామచంద్రలకు అదొక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా మారింది. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు రోజూ ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడంలో సహాయపడడానికి రూపొందించిన వారి ఏఐ--ఆధారిత చాట్‌బాట్ నేషనల్ ఏఐ హ్యాక్‌థాన్‌లో గ్రాస్ప్ 2026 గెలుచుకుంది. అయిదువేల మంది విద్యార్థులతో పోటీపడి ఈ ముగ్గురు 'ఏఐ ఫర్ సోషల్ గుడ్' విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. లక్ష రూపాయల నగదు, మెంటర్‌షిప్ అవకాశాలు, ఇంటర్న్‌షిప్స్, ఒక యూరోపియన్ యూనివర్శిటీతో కలిసి పనిచేసే అవకాశం వారికి లభించింది.

### ఆ రోజు నుంచే...

ఈ ముగ్గురు మిత్రుల క్లాస్‌మేట్ ఒకరు ఒకరోజు తన సోదరికి ఉన్న ఆటిజం సమస్య గురించి వివరిస్తూ, తమ కుటుంబం పడే బాధలను చెప్పుకుంటూ వచ్చాడు. 'అయ్యో!' అనుకోవడానికే పరిమితం కాలేదు వారు. ఎంతోమంది యువతీయువకులతో 'యునైటెడ్ ఫర్ ఆటిజమ్' పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊరూవాడ, పాఠశాలలు తిరుగుతూ ఆటిజం గురించి అవగాహన పరిచేవారు. కాలక్రమంలో ఇది 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్' అనే రిజిస్టర్డ్ ఎన్‌జీవోగా రూపాంతరం చెందింది. 'డ్రీమ్ ఉడాన్ ఫౌండేషన్'తో ప్రయాణం ప్రారంభించిన తరువాత లోపాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోగలిగారు. మన దేశంలో ఆటిజం అనేది నిర్మాణాత్మక సవాళ్లతో కూడుకొని ఉంది. ఆటిజం గురించి బొత్తిగా అవగాహన లేని తల్లిదండ్రులు, పరిమిత సంఖ్యలో థెరపిస్ట్‌లు, అరుదైన సెషన్‌లు, అధిక ఖర్చులు... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. కోవిడ్ కల్లోల కాలం తరువాత ఆటిజం కేసుల సంఖ్య 30 శాతం పెరిగిందనే

# అచ్చం అమ్మలా...




వార్త ముగ్గురు మిత్రులను ఆందోళనకు గురి చేసింది.

### ఆ పరిశోధన ఫలితమే....

శాస్త్రీయమైన మార్గదర్శకత్వం ఉంటే 'ఇలా చేయాలి...అలా చేయకూడదు' అనే అవగాహన తల్లిదండ్రులకు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం దొరకడం లేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టెక్నికల్ స్టూడెంట్స్‌గా 'ఆటిజం కేర్'కు సంబంధించి అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చు అయ్యే సాంకేతికత వైపు దృష్టి పెట్టిన ముగ్గురు మిత్రులు ఎన్నో పరిశోదనలు చేశారు. వారి పరిశోధన ఫలితమే.. 24/7 థెరపటిక్ ఏఐ--పవర్డ్ చాట్‌బాట్. 'ఇలా ఉండాలి... అంటూ చాట్‌బాట్‌కు సంబంధించి ఐడియా అయితే ఉందిగానీ, ఎలాంటి టూల్స్‌ను ఉపయోగించాలనేది మాకు తెలియదు' అని తొలిరోజులను గుర్తు చేసుకున్నాడు అభిషేక్. సాంకేతికతకు సంబంధించి తమ డిపార్ట్‌మెంట్ హెడ్ సహాయం తీసుకున్నారు. దీనికి ముందు...'చాట్‌జీపీటి కూడా ఆటిజంకు సంబంధించి మనం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతుంది కదా, మరి మీ ప్రత్యేకత ఏమిటి?' అని డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్నించారు. దీంతో మరింత లోతుగా పర్యిశోధించాలనుకున్నారు. గూగుల్ సహకారంతో జరిగిన 'హాక్‌థాన్' వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నెలరోజుల పాటు మెంటార్‌షిప్, గూగుల్ క్లౌడ్ టూల్స్‌కు యాక్సెస్ దొరకడంతో తమ సాంకేతిక విధానాన్ని అన్ని రకాలుగా మెరుగుపర్చుకునే అవకాశం వచ్చింది.

### స్కోర్ ఆధారంగా....

డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రశ్న ముగ్గురిని విస్తృతమైన పరిశోధన క్షేత్రంలోకి తీసుకువెళ్లింది. తమ అన్వేషణలో భాగంగా రీట్రైవల్--అగ్‌మెంటెడ్ జనరేషన్ (ఆర్‌ఏజీ), ఆగ్నెటిక్ ఏఐలాంటి సాంకేతికతను అధ్యయనం చేయడం ప్రారంభించారు. కుటుంబాలతో ఎక్కువ సమయం గడిపిన కొద్దీ ప్రతి బిడ్డ అవసరాలు భిన్నంగా ఉంటాయని, ఆ అవసరాలకు తగినట్లుగా పరిష్కారాలు ఉండాలని ఆలోచించారు. అప్లికేషన్‌లో ఏక్యూ పరీక్షను ప్రవేశపెట్టారు. ఇది ప్రామాణికమైన క్లినికల్ స్క్రీనింగ్ సాధనం. దీనిని మరింత పర్సనలైజ్డ్‌గా తీర్చిదిద్దారు.

'తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు చాట్‌బాట్ స్కోర్‌ను రూపొందిస్తుంది. స్కోర్ 20 కంటే తక్కువ ఉంటే తక్కువ అని, 20 నుండి 30 మధ్య ఉంటే మధ్యస్థం అని, 30 కంటే ఎక్కువ ఉంటే సమస్య అధికం అని అర్థం. వీటి ఆధారంగా మేము సమాధానాలను సర్దుబాటు చేస్తాం' అని విపులీకరించాడు అభిషేక్. రెండో దశలో భాగంగా థెరపిస్ట్‌లతో మాట్లాడి వారు నిర్వహించే సెషన్‌లలోని విషయాల గురించి తెలుసుకున్నారు. ఆటిజం పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు రోజువారీగా ఎదుర్కొనే ఇబ్బందులు... అస్మాత్తుగా తీవ్రమైన కోపం, నిద్ర సమస్యలు... మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని బిహేవియరల్ ట్రాకర్‌ను రూపొందించారు.

### డైలీ ట్రాకర్

పిల్లల్లో కొన్ని కీలక ప్రవర్తనలను (కీ బిహేవియర్స్) గుర్తించాం. నిద్ర తీరు, సంభాషణ, మానసిక స్థితి... మొదలైన వాటి ఆధారంగా తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను నిరంతరం పర్యవేక్షించేలా డైలీ ట్రాకర్‌ను రూపొందించాం. తల్లిదండ్రులు రోజూ నమోదు చేసే వివరాలను వీక్లి ఇన్‌సైట్స్‌గా కన్వర్ట్ చేస్తుంది సిస్టమ్. కీలకమైన ప్రవర్తనల ఆధారంగా ఆటిజం ఉన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని డ్యాష్‌బోర్డ్ తయారవుతుంది. పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు ఏం చేయాలో తల్లిదండ్రులకు అర్థం కాకపోతే చాట్‌బాట్‌ను అడగవచ్చు. అది క్షణాల్లోనే సమాధానం ఇస్తుంది.

# జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్ ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్




మీ సమ్మర్‌ను రిఫ్రెషింగ్‌గా మార్చే 'స్మార్ట్' మ్యాజిక్ ఇదిగో! ఈ అదిరిపోయే గాడ్జెట్స్‌తో చెమటలకు గుడ్ బై చెప్పేసి, చిల్ అవ్వండి!

జేబులో జ్యూసర్!

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!

### బాటిల్ బ్యాగ్!

బయటకి వెళ్ళినప్పుడు వాటర్ బాటిల్‌ను చేత్తో పట్టుకోలేక, బ్యాగ్‌లో పెడితే లోపల ఉన్న వస్తువులు తడిసిపోతాయని టెన్షన్ పడుతున్నారా? ఇకపై మీ బాటిల్‌ను స్టయిలిష్‌గా మోసుకెళ్లడానికి వచ్చేసింది ఈ వాటర్ బాటిల్ క్యారియర్ బ్యాగ్! ఇందులో బాటిల్‌తో పాటు మీ ఫోన్, డబ్బులు లేదా తాళాలు పెట్టుకోవడానికి ఒక జిప్పర్ పాకెట్ కూడా ఉంటుంది. పైగా దీనికి ఉన్న అడ్జస్టబుల్ షోల్డర్ స్ట్రాప్ వల్ల ఎవరికైనా ఇట్టే సెట్ అయిపోతుంది. వాటర్ ప్రూఫ్ మెటీరియల్‌తో తయారు చేయడం వల్ల వర్షం పడినా మీ ఫోన్, బాటిల్ సేఫ్‌గా ఉంటాయి! ఆఫీసుకైనా, జిమ్‌కైనా లేదా ట్రావెలింగ్‌కైనా ఈ బ్యాగ్ మీకు మంచి క్లాసీ లుక్‌ను ఇస్తుంది.

ధర రూ. 500 మాత్రమే!

### ఐస్ ముక్కల 'మ్యాజిక్ కప్పు'!

ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ట్రే నుంచి ఐస్ ముక్కల్ని తీయడానికి కుస్తీ పడుతున్నారా? తీరా తీశాక అవి అక్కడక్కడా విరిగిపోయి చిరాకు తెప్పిస్తున్నాయా? అయితే మీకోసం వచ్చేసింది ఈ సిలికాన్ ఐస్ మేకర్ కప్పు! ఇది మామూలు ఐస్ ట్రే కాదు, ఒక స్మార్ట్ సిలికాన్ సిలిండర్. ఇందులో నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకుని ఐస్ తయారు చేసుకోవచ్చు. దీనికున్న చిన్న బటన్ నొక్కితే చాలు, అరవై చిన్న చిన్న ఐస్ ముక్కలు టకటకా రాలిపోతాయి! చూడటానికి కప్పులా చాలా చిన్నగా ఉంటూ, మీ ఫ్రిజ్‌లో అస్సలు చోటు ఆక్రమించదు. ఫుడ్ గ్రేడ్ సిలికాన్ తో తయారవ్వడం వల్ల చాలా సేఫ్, పైగా దీనికి ఉన్న మూత వల్ల ఫ్రిజ్‌లోని ఇతర వాసనలు ఐస్‌కు అంటుకోవు. ధర కేవలం రూ. 400 మాత్రమే!

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి

- కేరళ సిఎం పినరయ్ విజయన్




తిరువనంతపురం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎల్‌డిఎఫ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలని, సత్యాన్ని ప్రచారం చేయాలని శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ మద్దతుదారులను కోరారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లతో మమేకమవ్వడం తనకు పరిమితులున్నాయని విజయన్ అన్నారు. కేరళ అభివృద్ధిలో ఓ పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుందని ఆయన అన్నారు. పరిపాలనా పరిమితులు, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనకు బదులు తన మద్దతుదారులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నందుకు వారిని ఆయన ప్రశంసించారు. శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ధర్మదాం నియోజకవర్గంలోని కన్నూర్ పొదువాచేరిలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేరళ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుంది. ప్రతి రాష్ట్రం సాధారణ అభివృద్ధితోపాటు ముందుకు సాగగలగాలి. అభ్యర్థిగా నాకు కొన్ని పరిమితులు ఎదురయ్యాయి. నేను ఎక్కువమంది ఓటర్లతో సంభాషించలేకపోయాను. నేను ఇతర నియోజకవర్గాలకు కూడా వెళ్లి ఉండాల్సింది. కానీ ప్రచారంలో పాల్గొనలేకపోయాను. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకున్నారు. దానిని మీరు ఒక పరిమితిగా భావించకుండా ఆ బాధ్యతను స్వీకరించి ప్రచారం చేశారు. ఈ సమయంలో తప్పుడు ప్రచారం వ్యాప్తి చెందుతుంది. ప్రజలకు అసలు నిజాలు తెలియజేయడంపైనే దృష్టి పెట్టాలి అని విజయన్ కోరారు.

## బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది : మమతా బెనర్జీ



కోల్‌కతా : ఎన్నికల సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోందని ఆరాష్ట్ర సిఎం మమతాబెనర్జీ వ్యాఖ్యానించారు. నేడు ఆమె మల్దాలోని మణిక్‌చక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది. మాల్దాలోని మోతాబరిలో చేసినట్లుగానే ప్రజలను టార్గెట్ చేసుకోవడానికి కేంద్ర సంస్థల్ని ఉపయోగిస్తోంది అని మమతా అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు, వీవీప్యాట్ యంత్రాలను కాపాడుకోవాలని ఆమె మహిళలను కోరారు. ఇక మాల్దా ఘెరావ్ ఘనటపైనా ఆమె మాట్లాడారు. 'రెండు మతతత్వ పార్టీలు న్యాయమూర్తులను ఘెరావ్ చేసి పారిపోయాయి. ఇప్పుడు ఎన్ఐఎ స్థానిక యువతను వేధిస్తోంది' అని మమతా అన్నారు. ఈ సందర్భంగా మాల్దాలో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన ప్రజలతో మాట్లాడాలని అమిత్‌షాకు ఆమె సవాల్ విసిరారు.

## 28 జిల్లాలతో ఎపి కొత్త మ్యాప్ ..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివఅద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్ అణు విద్యుత్ కేంద్రంపై దాడి



టెహ్రాన్ : అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. శనివారం దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో అమెరికా - ఇజ్రాయిల్ క్షిపణి దాడికి పాల్పడింది. ఈ దాడి ఘటనలో ఒక భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ వెల్లడించింది. ఈ దాడి వల్ల ప్లాంట్‌లోని ప్రధాన భాగాలకు నష్టం జరగలేదు. కానీ ఈ ప్లాంట్ సహాయ భవనం దెబ్బతింది అని మీడియా వెల్లడించింది. ఈ దాడికి ముందు ఇరాన్‌లోని నైరుతి ఖుజెస్తాన్ ప్రావిన్స్‌లోని మ?షహర్ పెట్రో కెమికల్ జోన్లపై అమెరికా -- ఇజ్రాయిల్‌లు వైమానిక దాడికి చేయగా.. ఐదుగురు గాయలపాలయ్యారు.

# సూపర్ 'పవర్‌గేమ్'లో భారత్ డైలమా!



డామిట్, కథ అడ్డం తిరిగింది. ట్రంపూ, నెతన్యాహూ కలిసి రాసుకున్న స్క్రిప్టులో లేని సన్నివేశం ఎదురైంది. ఈ యాంటీ క్లైమాక్స్ వాళ్లు ఊహించింది కాకపోవచ్చు. వ్యూహం ప్రకారమే దాడులు జరిగిన తొలిరోజున ఇరాన్ ఆధ్యాత్మిక అధినేత అలీ ఖమేనీని హతం చేశారు. ఈ దెబ్బకు ఇరాన్ జావకారిపోయి ఉండాలి. మత పాలనను వ్యతిరేకించే ఇరాన్ ప్రజలు లక్షల సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ట్రంపు మహాశయునికి జైకొట్టి ఉండాలి. మహా అయితే నాలుగు రోజుల్లో ఇరాన్ సర్కార్‌ను పీక పట్టుకొని మోకాళ్ల మీద కూర్చోబెట్టి అవమానకరమైన షరతుల మీద సంతకం పెట్టించి ఉండాలి. ఇదీ వ్యూహం. నాలుగు రోజులు కాదు. నాలుగు వారాలు గడిచిపోయాయి. ఏమైంది? హోర్ముజ్ అనే ఒక సముద్రపు ఇరుకు సందులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పీకను దొరకబుచ్చుకొని దాని కణత మీద తుపాకీ గురిపెట్టి కూర్చున్న ఇరాన్ దృశ్యం ఇప్పుడు స్పష్టంగా కనిపి స్తున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా ఇరాన్ మీద ఆర్థిక ఆంక్ష లను అమెరికా అమలు చేస్తున్నది. దాని చమురు అమ్మకాలను నిషేధించింది. తాజా పరిణామాలతో, చమురు నౌకల రవా ణాకు ఆటంకాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడంతోపాటు ఇరాన్ కూడా అమ్ముకోవచ్చంటూ తాత్కాలిక 'అనుమతి'ని ప్రసాదించింది. ఇదేమీ ట్రంప్ 'కరుణ' కాదు, కాళ్ల బేరమని అర్థమవుతూనే ఉన్నది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా తలెత్తిన ఇంధన సంక్షోభంపై ప్రపంచ దేశాలు తనను వేలెత్తి చూపకుండా ఓ నెలరోజుల సడలింపును ఆయన ప్రకటించారు. గతంలో చాటుమాటుగా చైనాకు చమురు సరఫరా చేసి, దాన్నుంచి వస్తు--సేవలను పొందుతున్న ఇరాన్ ఇప్పుడు రైట్ రాయల్‌గా రోజుకు 140 మిలియన్ డాలర్ల విలువైన చమురు అమ్మకాలను ప్రారంభించింది. దాడుల్లో ఇరాన్‌కు జరిగిన ఆస్తి నష్టంపై స్పష్టమైన అంచనాలు ఇంకా రాలేదు గానీ, చమురు విక్రయం ద్వారా బహిరంగంగా రోజుకు సుమారు 1400 కోట్ల రూపాయలను (ఇండియన్ కరెన్సీలో) ఇరాన్ ఆర్జిస్తున్నది. అమె రికా మాత్రం చేతి చమురును బాగానే వదిలించుకుంటున్నదని ఆ దేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు రోజుకు సగటున ఒకటిన్నర బిలియన్ డాలర్ల చొప్పున యుద్ధ జ్వాలలకు అమెరికా ఆహుతిస్తున్నదని లెక్కలు తేలుతున్నాయి. మొదటి మూడు వారాల్లో 30 బిలియన్ డాలర్లను అర్పించు కోవలసి వచ్చింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ ప్రాంతంలోని అమె రికా సైనిక స్థావరాలు భారీగా ధ్వంసమయ్యాయి. వాటి పున రుద్ధరణ పేరుతో ఇంకో 200 బిలియన్ డాలర్లను కేటాయించాలని అమెరికా కాంగ్రెస్‌ను పెంటగన్ (రక్షణ శాఖ కేంద్రం) కోరుతున్నది. పెంటగన్ అభ్యర్థనపై ప్రతిపక్ష డెమోక్రాట్లే కాదు, కొందరు పాలక రిపబ్లికన్లు కూడా దుమ్మెత్తిపోస్తున్నారు. అమెరికా ప్రజల జీవన ప్రమాణాలను ఫణంగా పెట్టి ఏం సాధించాలని ఇరాన్ యుద్ధంలో ఇంత పెద్దమొత్తంలో తగలేస్తున్నారని వారు ట్రంప్ సర్కార్‌ను నిగ్గదీస్తున్నారు. ఇప్పటికే 39 ట్రిలియన్ డాలర్ల అప్పులతో సతమతమవుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఈ నిరర్థక యుద్ధ ఖర్చు మోయలేని భారాన్ని మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌పై హఠాత్తుగా ఇజ్రాయెల్‌తో కలిసి దాడులకు తెగబడటానికి స్పష్టమైన కారణాన్ని కూడా ట్రంప్ ప్రభుత్వం చెప్పలేకపోయింది. అణ్వస్త్ర బూచీ అనే అరిగిపోయిన రికార్డునే అది ఇప్పటికీ ప్లే చేస్తున్నది. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమం ఆరోపణలపై ఇప్పటికే అంత ర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ (ఏఐఈఏ) అక్కడ తనిఖీలు చేసింది. అణ్వాయుధాలను తయారుచేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తున్న దనేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రాసీ స్పష్టంగా ప్రకటించారు. అయినప్పటికీ అమెరికాకు, ఇజ్రాయెల్‌కు మాత్రం ఇరాన్ అణుబూచీ కనిపి స్తూనే ఉన్నది. ఇరాన్‌ను నిర్వీర్యం చేస్తే పశ్చిమాసియాలో పెత్తనం చేసే అవకాశం ఇజ్రాయెల్‌కు లభిస్తుంది. ఇరాన్ దన్నుతో ఆ ప్రాంతంలో ప్రమాదకరంగా తయారైన టెర్రరిస్టు గ్రూపులు హెజ్బుల్లా (లెబనాన్), హూతీ (యెమెన్), హమాస్ (పాలస్తీనా)లు కూడా తోక ముడుస్తాయి. ఇదీ ఇజ్రాయెల్ ఆలోచన.

మరి అమెరికాకు ఒనగూడే ప్రయోజనం ఏమిటి? 1979లో జరిగిన ఇస్లామిక్ రివల్యూషన్‌లో పదవీ చ్యుతుడైన రాజు రెజా పహ్లవీ. ఆయన అమెరికా కీలుబొమ్మ. ఆ కాలంలో ఇరాన్ నుంచి కారుచౌకగా అమెరికా చమురు కొనుగోలు చేసేది. ఇప్పుడింకో కీలుబొమ్మను కూర్చోబెడితే మళ్లీ ఆ అవకాశం ఉండొచ్చు. కానీ, యుద్ధానికి అదేమంత పెద్ద కారణం కాదు. అమెరికా ఇంధన భద్రతకు అంత ప్రమాదమేమీ లేదు. పైగా ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెను జువేలా దేశం అమెరికాకు కూతవేటు దూరంలోనే ఉన్నది. దాని అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణిని కిడ్నాప్ చేసి ఆ దేశాన్ని అమెరికా తన చెప్పుచేతుల్లోకి తీసుకున్నది. వెనుజువేలా కూడా ఇరాన్‌లాగే చైనాకు మిత్రదేశం కావడం ఇక్కడ గమనార్హం. భారత్ లాగే చైనా కూడా ఇంధన భద్రత గల దేశం కాదు. పైగా దాని ఇంధనావసరాలు చాలా ఎక్కువ. వెనుజువేలా, ఇరాన్ దేశాలు అమెరికా ఆంక్షల నేపథ్యంలో మలేసియా, రష్యా వంటి దేశాల ద్వారా క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి చైనాకు పంపి స్తాయి. చైనాకు ప్రధాన చమురు సరఫరాదారైన రష్యా కూడా అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నదే కావడం విశేషం. ప్రపంచ చమురు రవాణాలో ఇరవై శాతానికి పైగా సాగే హోర్ముజ్ జలసంధిని యుద్ధ నేపథ్యంలో ఇరాన్ తన పూర్తి నియంత్రణలోకి తీసుకున్నది. అక్కడి నుంచి చమురు రవాణా చేసే నౌకలపై టోల్ ఫీజు వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు ఒక లీక్‌ను ఇరాన్ వదిలింది. అంతేకాదు, ఆ ఫీజు అమెరికా డాలర్లలో కాకుండా చైనా యువాన్‌లలో వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు కూడా వార్తలు వచ్చాయి. ఈ వార్తలు వచ్చిన మరుసటి రోజే ట్రంప్ ఐదు రోజుల దాడుల విరామాన్ని ప్రకటించాడు. దాన్ని తర్వాత ఏప్రిల్ 6 దాకా పొడిగించాడు. ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగలేదు. డాలర్‌కు సవాల్ ఎదురైతే అమెరికా తట్టుకోలేదు. అందు లోనూ డాలర్ ఆధిపత్యానికి ఊపిరిపోసిన చమురు రంగంలో పోటీ ఎదురైతే చేటుకాలం దాపురించినట్టే. యాభయ్యేళ్ల కింద చమురు ఎగుమతి చేసే గల్ఫ్ దేశాల రక్షణ బాధ్యతను అమెరికా తీసుకున్నది. ప్రతిగా చమురు కొనుగోలు చేసే దేశాలు అందుకు చెల్లించాల్సిన సొమ్మును అమెరికా డాలర్లలో చెల్లించాలి. ఇంధన అవసరాలు అన్ని దేశాలకూ ఉంటాయి కనుక డాలర్ డిమాండ్ పెరిగింది. ఇప్పుడు ఇరాన్ యుద్ధం నుంచి వెనక్కు తగ్గి అమె రికా తోక ముడిస్తే, ఇరాన్ దాడుల్లో తీవ్రంగా నష్టపోతున్న అరబ్ దేశాల రక్షణ బాధ్యత నుంచి అమెరికా వైదొలగి నట్టవుతుంది. అప్పుడు చమురు అమ్మకాన్ని డాలర్లలోనే కొనసాగించవలసిన అవసరం ఈ దేశాలకు ఉండదు. యువాన్, రూబుల్, యెన్ దేన్నయినా వాళ్లు అంగీకరించే అవకాశం ఉంటుంది. ఇటువంటి పరిణామం సంభవిస్తే అమెరికా శిరస్సు మీద నుంచి అగ్రరాజ్యం అనే కిరీటం ఊడి కిందపడ్డట్టే! విరామం తాత్కాలికమే. ఇరాన్ పూర్తిగా లొంగిపోయి, తమ అనుకూల ప్రభుత్వాన్ని అక్కడ ప్రతిష్ఠించే దాకా దాడులు చేయాలని అమెరికా తొలుత భావించింది. అలా జరగాలంటే ఇరాన్ గడ్డమీద తన సేనలను దించాల్సి ఉంటుంది. ఇరాన్ భౌగోళిక స్వరూపం దృష్ట్యా దాంతో భూతల యుద్ధం సాధ్యం కాదని రక్షణ నిపుణులు చెబుతారు. ఉత్తర దక్షిణ సరిహద్దుల్లో సహజమైన కోట గోడగా ఉన్న పర్వత శ్రేణులే ఇందుకు కారణం. మధ్యేమార్గంగా ఇరాన్ చమురు నిల్వచేసే ఖార్గ్ దీవినో, పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న దీవుల్లో మరోదాన్నో ఆక్రమించాలని అమెరికా భావిస్తున్నది. ఆ దీవి ద్వారా హోర్ముజ్ నుంచి చమురు కంటెయినర్లు సజావుగా వెళ్లేలా పర్యవేక్షించి యుద్ధంలో విజయం సాధించినట్లు ప్రకటించుకోవాలని భావిస్తున్నది. పర్షియన్ గల్ఫ్ దీవుల ఆక్రమణ కూడా అమెరికా -- ఇజ్రాయెల్ ఊహిస్తున్నంత సులభం కాదు. ఇరాన్ నుంచి తీవ్రమైన ప్రతిఘటననే ఎదుర్కోవలసి ఉంటుంది. నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా దీవులపైకే క్షిపణులను ప్రయోగించిన ఇరాన్ పట్టుమని పది కిలోమీటర్ల దూరం లేని దీవుల్లో అమెరికా సైన్యం దిగితే మిన్నకుంటుందా? పర్షియల్ గల్ఫ్‌లో పెనుమంటలు చెలరేగవచ్చు. దుబాయ్, అబుధాబీ, దోహా, రియాద్ నగరాల వైభవోజ్వల కాంతులు మసక బారవచ్చు. అన్నిటినీ మించి ప్రపంచ ఆర్థిక గమనం తీవ్రమైన ఒడిదుడుకులకు లోనుకావచ్చు. మన దేశం సంగతి సరేసరి. ఇరాన్ మన దేశం పట్ల కొంత ఉదారంగా ఉన్నప్పటికీ నాలుగు వారాల ఘర్షణే దేశంలో తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతున్నది. ఈ ఘర్షణ వారాల్లోంచి నెలల్లోకి మారితే తీవ్ర సంక్షో భాన్ని చవిచూడవలసి రావచ్చు. మన రాజకీయ నాయకత్వ దీక్షా దక్షతలకు, ప్రజా సమూహాల సమైక్యతకు ఇది పరీక్షా కాలం. ప్రపంచాన్ని ఆందోళనకరమైన పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్న ఈ అంతర్జాతీయ పరిణామాల్లో ఒక ప్రముఖ దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా ఉన్న భారత్ పోషించవలసిన పాత్ర ఏమిటన్నది కూడా చర్చించుకోవలసిన సందర్భం. తన సూపర్ పవర్ హోదాను, తన ఆధిపత్యంలోని ఏకధ్రువ ప్రపంచ గమనాన్ని నిలబెట్టుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నది. ఆర్థికంగా -- సాంకేతిక పరంగా అనూహ్యమైన ప్రగతిని సాధించిన చైనా ఈ తరహా ప్రపంచ గమనపు దిశను మార్చాలని సహజంగానే భావిస్తుంది.

### బెంగాల్ ప్రజలకు మీరంటే ఇష్టం లేదు!

### అమిత్ షా ప్రకటనపై సీఎం మమత ఎద్దేవా


### మాల్దా ఘటన ఎంఐఎం కుట్ర అంటూ ఆరోపణ

## 365 రోజులున్నా ఫలితం శూన్యం



గజోల్: అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో 15 రోజులుపాటు ఉంటానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. 'అమిత్ షా అన్నా, బీజేపీ అన్నా బెంగాల్ ప్రజలకు గిట్టదు. అందుకే అమిత్ షా ఇక్కడ 15 రోజులు కాదు..ఏకంగా 365 రోజులపాటు మకాం వేసినా ఎలాంటి ఫలితమూ ఉండదు'అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం మాల్దా జిల్లా గజోల్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మాల్దాలో సర్ దరఖాస్తుల పరిశీలనకు వెళ్లిన న్యాయాధికారులను 8 గంటలపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై మమత స్పందిస్తూ.. బీజేపీ హైదరాబాద్ కోకిల ఈ కుట్రకు పథకం వేసిందంటూ పరోక్షంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇటీవల టీఎంసీ నుంచి వేరుపడి ఆమ్ జనతా ఉన్నయన్ పేరుతో పార్టీ పెట్టిన హుమాయూన్ కబీర్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం చీఫ్ ముస్లింల ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఎంఐఎం, ఐఎస్‌ఎఫ్ కార్యకర్తలకు మాల్దా ఘటనలో ప్రమేయం ఉందన్నారు. ఇందులో కాంగ్రెస్ హస్తం కూడా ఉందని చెప్పారు. 'మాల్దా ఘటన బెంగాల్ పరువును మంటగలిపింది. ఈ ఘటనకు కారణం స్థానికులు కారు. వాళ్లకు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. బయటి వ్యక్తులే వారిని ఈ ఉచ్చులోకి లాగారు. హైదరాబాద్ నుంచి తమ మతానికి చెందిన కొందరిని వెంటేసుకు వచ్చిన ఒక బీజేపీ కోయిల దీని వెనుక ఉంది. పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎయిర్‌పోర్టులో మా సీఐడీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది'అని మమత తెలిపారు. 'బెంగాల్ అంటే ఢిల్లీ మాదిరిగా కాదు. వివిధ ప్రభుత్వ సంస్థలను వాడుకుంటూ, ఓటర్లకు డబ్బు ఎరవేసి ఏదైనా చేయొచ్చని అనుకుంటే కుదరదు'అని స్పష్టం చేశారు. బీజేపీ ఓటమి ఖాయమని తనకు తెలుసునన్నారు. రాష్ట్రంలోని పోలీస్ యంత్రాంగం ఇప్పటికీ తన నియంత్రణలోనే ఉందని, ఎన్నికల కమిషన్ అధీనంలోకి వెళ్లలేదని చెప్పారు.

# తిరోగాముల పురోగమనం




మన దేశానికి గల ఘనతలు ఎన్నైనా చెప్పుకోవచ్చు; సనాతన సంప్రదాయ పరంపరను ఎంతైనా కొనియాడుకోవచ్చు. అలాగని గతవైభవ సంకీర్తనలతోనే కాలం వెళ్లబుచ్చడం ఏమాత్రం వివేకమున్న పని కాదు. వర్తమానంలో చెప్పుకోదగినది ఏదీ లేనప్పుడు; భవితవ్యం అగమ్యగోచర అయోమయంగా మారినప్పుడు బుద్ధి పనిచేయక చాలామంది తమ గత వైభవాన్ని పదే పదే చెప్పుకుంటూ తన్మయంలో మునిగిపోతుంటారు. వర్తమా నంలోని వేగాన్ని అందుకోలేక, భవితవ్యంలోని అభివృద్ధిని అంచనా వేయలేక 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని వలపోస్తూ ఉంటారు. ఇలాంటి వారిది తిరుగులేని తిరోగమన ధోరణి. గత వైభవ స్తోత్రాలు వల్లించేవారు దాదాపు అన్ని రంగాల్లోనూ ఉంటారు కాని, పదవులకు శాశ్వతంగా దూరమైన రాజకీయ నాయకుల్లోను; తెరమరుగైపోయిన సినీ ప్రముఖుల్లోను; పాఠకులు పట్టించుకోని రచయితలు, కవులలోను; ఆధ్యాత్మిక ప్రవచన కర్తల్లోను తిరోగమనవాదులు ఎక్కువగా కనిపిస్తారు. బహిరంగ వేదికల మీద మైకులు దొరికితే వీరి వాగ్ధారకు మాత్రమే కాదు, వాగ్దాష్టీకాలకు కూడా అంతు ఉండదు. ఇటీవలి కాలంలో ఇలాంటి వాగ్దాష్టీకాల ఉదంతాలే వార్తలకెక్కుతున్నాయి; ప్రసార మాధ్యమాల కార్యక్రమాల్లో ప్రధాన చర్చాంశాలవుతున్నాయి; సామాజిక మాధ్యమాల్లో రణగొణలవు తున్నాయి. గత వైభవ గాథలను మితిమీరి ఊదరగొడుతుంటే, జనాలకు విసుగు పుడుతుంది. ఒక్కసారి చరిత్రను తరచి చూసుకుంటే, 'గతమంతా తడిసె రక్తమున/ కాకుంటే కన్నీళులతో' అని శ్రీశ్రీ ఎందుకన్నాడో ఎవరికైనా సులువుగానే బోధపడుతుంది. గతం నుంచి పాఠాలు నేర్చుకోని వర్తమానానికి భవిష్యత్తు ఉండదు. గతంతో పోల్చి చూసు కున్నప్పుడు వర్తమానం సాధించే ఎలాంటి పురోగతినైనా స్వాగతించాల్సిందే! గతంలో జరిగిన పొరపాట్లకు వర్తమానంలో జరిగే ఎలాంటి దిద్దుబాటునైనా హర్షించాల్సిందే! సమీప గతం పట్ల ఎరుక కలిగిన సామాన్య ప్రజానీకం వర్తమానంలో చోటుచేసుకునే ఎలాంటి సానుకూలతనైనా ఆమోదిస్తుంది. కాని, తిరోగాములకు వర్తమాన సానుకూలతలు ఇనుపగుగ్గిళ్లలా మింగుడుపడవు. తమ ఘనతకు ఎక్కడ భంగం వాటిల్లుతుందోననే భయంతో నోటికి పని చెబుతారు. ఏ వేదిక దొరికినా, సమయ సందర్భాలతో, ఉచితానుచితాలతో నిమిత్తం లేకుండా తమ లోలోపలి అక్కసునంతా వెళ్లగక్కుతారు. జనాభాలో తిరోగాములు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిన వాళ్లేమీ కాదు. పురాణకాలంలోని పురాతన రాజ్యాలలోనూ ఇలాంటి కురచబుద్ధుల తిరోగాములు ఉండే వారు. వీళ్లు నిత్యదుఃఖితులు. ఇలాంటి వాళ్ల గురించే 'ఈర్ష్?యఘు ఘృణీ నసంతుష్టః క్రోధనో నిత్యశంకితః/ పరభాగ్యోపజీవీ చ షడతే నిత్యదుఃఖితాః' అని విదురనీతి చెబుతుంది. ఇతరుల పట్ల ఈర్ష్యపడేవారు; ఇతరులను నిష్కారణంగా అసహ్యించు కునే వారు; నిత్యం అసంతృప్తితో రగిలిపోయేవారు; ఉత్తపుణ్యానికే కోపంతో చిర్రుబుర్రు లాడేవారు; ప్రతి విషయాన్నీ అనుమానించేవారు; ఇతరుల భాగ్యంపై ఆధారపడి జీవించే పరాన్నభుక్కుల వంటివారు నిత్యం దుఃఖంతోనే కొట్టుమిట్టాడుతుంటారు. అంతటితోనే ఆగరు. తమ పరిసరాల్లోని మనుషుల సంతోషాన్ని కూడా హరించేస్తారు. సామాజిక వేదికలను అధిరోహిస్తే, యావత్ సమాజంలోని సుఖశాంతులకే భంగం కలిగిస్తారు. 'వివేక తిరోగమనే మూర్ఖత్వ పురోగమనం' అని రష్యన్ రచయిత తామెర్లాన్ కుజ్గోవ్ ఇలాంటి బాపతు తిరోగాముల గురించే వ్యాఖ్యానించాడు. సమాజానికి చేటు కలిగించే తిరోగాములను కనీసం సామాజిక వేదికలకు దూరంగా ఉంచడం మంచిది. లేకుంటే, వాళ్లు మూర్ఖత్వ పురోగమనాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారు. వారి కృషిని సమాజం భరించలేదు. ఇటీవలే ప్రభుత్వ బిరుదాంకితుడైన ఒక ప్రవచనకర్త ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు పోషకాహారంగా గుడ్లు పెట్టడం మీద నోరుపారేసుకుని కలకలం రేపిన ఉదంతం ఈ కృషికి తాజా ఉదాహరణ. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవడం పురోగామి సమాజం బాధ్యత.

## రాధిక మర్చంట్ లైలాక్ వాచ్..! వెయ్యి గంటలు పైనే..




మార్చి 29న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్‌లో రాధికా మర్చంట్ తళుక్కుమన్నారు. ఆమె నీతా అంబానీ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి కనిపించారు. ఆమె సింపుల్ దుస్తుల్లో నిరాడంబరంగా కనిపించినప్పటికీ..తన చేతికి ఉన్న వాచ్ అందరి దృష్టిని అమితంగా ఆకర్షించింది. చోటి బాహుగా పేరుగాంచిన ఆమె లైలాక్ రిచర్డ్ మిల్లే వాచ్‌తో తన లుక్‌ను హైలెట్ కనింపిచేలా చేశారామె. ఈ వాచ్‌లు ప్రపంచవ్యాప్తంగా కేవలం 10 మాత్రమే ఉన్న అత్యంత అరుదైన వాచ్. దీని ధర వింటే కళ్లుబైర్లుకమ్మడం ఖాయం. రాధిక మణికట్టుపై ఉన్న ప్రత్యేక ఆకర్షణగా ఉన్న రిచర్డ్ మిల్లే వారి అత్యద్భుతమైన వీ 75-01 ఫ్లయింగ్ టోర్బిల్లాన్ సఫైర్ వాచ్ ఇది. సముద్ర స్ఫటికపు పారదర్శకత, గోతిక్ వాస్తుశిల్ప వైభవంతో మిళితమైన వాచ్. అద్భుత కళారూపానికి నిలయం ఈ వాచ్. దీన్ని అసాధారణంగా మార్చేది దాని పూర్తిగా ట్రాన్స్‌పరెంట్‌గా కనింపిచేలా చేసే డిజైన్. ఇది లోపల ఉన్న క్లిష్టమైన మెకానిజంను ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసే వీలు కల్పిస్తుంది. దీని పారదర్శక కేస్, రంగు, కాంతిని సున్నితంగా వెదజల్లుతూ, ఒక మృదువైన, ఛాయతో ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రత్యేకతలు..వాచ్ తయారీకి 40 రోజుల నిరంతర గ్రైండింగ్‌తో సహా, వెయ్యి గంటలకు పైగా మెషీనింగ్ సమయం పడుతుంది. దీనిలోని భాగాలను అత్యంత సూక్ష్మంగా ఉంటాయట, వాటిని ఎంతో సహనంతో అమర్చాల్సి ఉంటుందట. ఈ వాచ్‌ని టైటానియం స్క్రూలు, టైటానియం బేస్‌ప్లేట్ మెకానిజంతో రూపొందిస్తారు. అదే సమయంలో 6 గంటల వద్ద ఉన్న ఫ్లయింగ్ టూర్‌బిల్లాన్ ప్రతి 60 సెకన్లకు ఒక పూర్తి భ్రమణం చేస్తుంది. అంతేగాదు ఈ వాచ సుమారు 65 గంటల వరకు ఫుల్ చార్జ్ ఉంటుందట. ఈ వాచ్ ధర వచ్చేసి దగ్గర దగ్గర రూ. 21 కోట్లు.

## పుచ్చకాయ తినే ముందు చిటికెడు ఉప్పు ఎందుకు చల్లుతారో తెలుసా..!



సమ్మర్ అనగానే అందరికి గుర్తొచ్చేది పుచ్చకాయ. వేసవి దాహార్తిని చల్లార్చేది పుచ్చకాయ ఒక్కటే. అది తినగానే తక్షణ శక్తి, దాహం తీరుతుంది కూడా. అలాంచి పుచ్చకాయను తినేముందు చిటికెడు ఉప్పు ఎందుకు జల్లుతారో తెలుసా!. అలా తింటేనే మంచిదా అంటే..సాధారణంగా చాలామంది పుచ్చకాయను అలానే తినేస్తారు. కొందరు మాత్రం తప్పనిసరిగా చిటికెడు ఉప్పు జల్లుకునే తింటుంటారు. ఇలా తింటే ఏం జరుగుతుందో తెలుసా..!.

### సహజమైన తీపి..

చిటికెడు ఉప్పు పుచ్చకాయ రుచిని మరింత తీపిగా చేస్తుంది. రుచి గ్రాహకాలు రుచిని గ్రహించే విధానాన్ని ఉప్పు ప్రభావితం చేస్తుంది కాబట్టి ఇలా మరింత తీపిగా అనిపిస్తుందట. అలాగే ఉప్పులో ఉండే క్లోరైడ్ అయాన్లు తీపి రుచి గ్రాహకాలతో చర్య జరిపి తక్కువ గాఢతలో తీపిని గ్రహించే శక్తిని పెంచి, చేదుని తగ్గిస్తాయి. అంటే ఉప్పు పండులోని సహజ చక్కెరలను ఉత్తేజపరిచి వాటి ప్రభావాన్ని పెంచుతుంది, మరింత రుచికరంగా ఉంటుంది కూడా.

### కోల్పోయిన ఎలక్ట్రోలైట్లను భర్తీ చేస్తుంది. .

పుచకాయలో సహజంగా నీటి శాతం ఎక్కువ. ఇందులో సోడియం తక్కువగా ఉంటుంది. చిటికెడు ఉప్పు కలపడంతో శరీరానికి తగిని సోడియం అంది, ద్రవాలను నిలుపుకోవడానికి హైడ్రేషన్‌కు హెల్ప్ అవుతుంది. ఇది ప్లాస్మా పరిమాణాన్ని నిర్వహించడంలో అలాగే శరీరం తీసుకున్న నీటిని త్వరగా బయటకు పంపకుండా నిలుపుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అందుకే వేడికి గురైన వెంటనే లేదా అధిక శ్రమ తర్వాత నీరు, సోడియం కలియిక నీరు రీహైడ్రేషన్‌కి ప్రభావవంతంగా ఉంటుందట.

### రుచి సమతుల్యతను మెరుగుపరుస్తుంది

కొన్నిసార్లు పుచ్చకాయ రుచి చప్పగా లేదా మరీ నీళ్లగా అనిపించవచ్చు. చిటికెడు ఉప్పు రుచిని సమతుల్యం చేయడం తోపాటు ప్రతి ముక్కను మరింత రుచికరంగా మారుస్తుంది.

### జీర్ణక్రియకు సహాయపడుతుంది..

తక్కువ పరిమాణంలో జీర్ణరసాలను ప్రేరేపించడంలో ఉప్పు సహాయపడుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. సాధారణంగా పుచ్చకాయ చాలా సులభంగా జీర్ణమవుతుంది, ఈ చిన్న చేర్పు మొత్తం తినే అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, ముఖ్యంగా భోజనం తర్వాత లేదా స్నాక్‌గా తీసుకున్నప్పుడు.

### శ్రద్ధగా తినేలా చేస్తుంది..

పుచ్చకాయకు ఉప్పు కలపడం వల్ల తినే వేగాన్ని తగ్గిస్తుంది. ఒక గిన్నెను త్వరగా పూర్తి చేయడానికి బదులుగా, ప్రతి ముక్కను ఆస్వాదించడానికి ఆసక్తి చూపుతారు. ఇది పరిమాణ నియంత్రణకు సహాయపడటం తోపాటు సంతృప్తికరంగా అనిపించేలా చేస్తుంది.కాబట్టి, పుచ్చకాయకు చిటికెడు ఉప్పు కలపడం వల్ల పండు పోషక విలువలు పెద్దగా మారవు, కానీ అది తినే అనుభవాన్ని ఆనందదాయకంగా, సమతుల్యంగా చేస్తుంది. ఇక్కడ చిటికెడు ఉప్పు చాలు. ఎక్కువైతే పండు సహజ రుచిని డామినేట్ చేసి, సోడియం తీసుకోవడం అధికమయ్యే అవకాశం ఉంటుంది. అవసరమైతే అదనపు రుచి కోసం నల్ల ఉప్పు, కొద్దిగా నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు.గమనిక: ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే ఇచ్చాం. పూర్తి వివరాలకు వ్యక్తిగత వైద్యులు లేదా నిపునులను సంప్రదించడం ఉత్తమం.

# కేవలం 'ఫ్లవర్ అనుకుంటివా.. పోషక విలువలున్న ఫుడ్'..!



సరదాగా చెప్పాలంటే..."తినదగు నిపుణులు చెప్పిన తినినంతనే వేగిరపడక పోషక విలువలు

తెలుసుకోదగన్...ఇలా నిజము దెలుసుకుని 'పువ్వులనూ తినెడివాడే మనుజుడు మహిలో..." అంటే కాస్త వినోదంగానో, వెటకారంగానో ఉండవచ్చు. ఇక అచ్చతెలుగులో పువ్వుల్నీ తినవచ్చంటే కూడా కొద్దిగా ఇబ్బందిబ్బందిగానే అనిపించవచ్చుగానీ...నిజానికి పువ్వుల్లోనూ ఎన్నో పోషకవిలువలూ, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలంటాయంటున్నారు ఆహార నిపుణులు. "మొక్కమొక్కకో పువ్వు... మనుషులందరికీ హెల్తు" అంటూ పువ్వులోని పోషక విలువలనూ ప్రయోజనాలనూ చెబుతున్న ఆ న్యూట్రిషనిస్టుల మాటలేమిటో తెలుసుకుందాం...

కాలీఫ్లవర్‌లాంటి పువ్వులను కూరలకోసమే ఉపయోగిస్తామంటే సరే. అయితేమామూలుగానైతే కొన్ని పువ్వులూ తినడానికి పనికివస్తాయంటే వెంటనే నమ్మలేని పరిస్థితి. అయినప్పటికీ అది వాస్తవం. అలాంటి కొన్ని పువ్వులూ వాటి పోషక విలువలేమిటో చూద్దాం...

### అరటిపువ్వు

అరటికాయను 'కూర అరటి'గా పిలుస్తూ... కూర చేయడం అందరికీ తెలిసిన విషయమే. కానీ అరటి పువ్వు (మొవ్వ)ను కూడా కూరగా వండటం ఓ సంప్రదాయంలా పాటించే కుటుంబాలు చాలా ఎక్కువే ఉన్నాయి.

### అరటి పువ్వు పోషక విలువలు

ఇందులో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, పీచుపదార్థం, కొవ్వులు, క్యాల్షియమ్, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్, పొటాషియమ్, మెగ్నీషియమ్, విటమిన్ ఈ సమృద్ధిగా ఉంటాయి. అరటిపువ్వులోని పోషకగుణాలు ఇన్ఫెక్షన్స్ తగ్గించడానికి ఉపయోగపడతాయి. అరటిపువ్వు నుంచి సేకరించిన పోషకాలు మలేరియా కారక క్రిములను ఎదుర్కొంటాయని ఒక అధ్యయనం చెబుతోంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణం కారణంగా అరటిపువ్వు ఫ్రీరాడికల్స్‌ను హరిస్తుంది. దాంతో క్యాన్సర్ నివారణా సాధ్యమవుతుంది. అంతేకాదు... ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ వయసుపైబడే ప్రక్రియనూ ఆలస్యం చేసి ఏజింగ్ ప్రక్రియను మందకొడిగా జరిగేలా చేస్తాయి. అరటిపువ్వు రక్తంలోని చక్కెర పాళ్లను నియంత్రిస్తుంది. ఇందులో ఐరన్ ఎక్కువ కాబట్టి రక్తహీనత దూరం చేస్తుంది. ముఖ్యంగా ఇది మహిళలకు బాగా ఉపయోగపడుతుంది. ఇక స్త్రీలలో రుతు సమస్యల నివారణకు అరటిపువ్వుల కూర బాగా మేలు చేస్తుంది. అరటిపువ్వుతో అనేక రుతుబాధలు దూరమవుతాయి. పీరియడ్స్ టైమ్‌లో ఎక్కువగా బ్లీడింగ్ కావడం తగ్గుతుంది. రుతుస్రావం వచ్చే ముందు మూడ్స్ త్వరత్వరగా మారోవడం, కడుపునొప్పి వంటి అనేక లక్షణాలతో వ్యక్తమయ్యే పీమెనుస్ట్రువల్ సిండ్రోమ్ (పీఎమ్ఎస్) తగ్గుతుంది. ఇందులోని మెగ్నీషియమ్ వల్ల యాంగెఎ్జటీ తగ్గడంతో మూడ్స్ బాగుపడతాయి. బిడ్డకు పాలిచ్చే తల్లుల్లో బాగా పాలు పడేలా చేస్తుంది అరటిపువ్వు.

### గుమ్మడి పూలు

ఇటీవల కొందరు గుమ్మడిపూలను కొన్ని రకాల కూరగాయలతో కలిపి స్టఫ్ చేయడం, ఫ్రై చేయడంతోపాటు కూరగా వండటం పరిపాటి అయ్యింది.

గుమ్మడి పూల పోషక విలువలు

ఇందులో విటమిన్లు ఏ, సీ లతోపాటు క్యాల్షియమ్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభ్యమవుతున్నాయి. ఇక పీచుపదార్థాలూ (డయటరీ ఫైబర్) కూడా చాలా ఎక్కువ. అందుకే వీటిని ఆహారంగా తీసుకునేవారిలో ఆకలి త్వరగా తీరడం వల్ల స్థూలకాయం నివారితమవుతుంది. ఫలితంగా డయాబెటిస్, హైబీపీలు నివారితం కావడంతోపాటు డయటరీ ఫైబర్ వల్ల జీర్ణాశయ ఆరోగ్యం బాగుండటమూ, మలబద్ధకం వంటివి దూరం కావడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలూ చేకూరతాయి.

### ఆవపూలు

కాస్తంత ఆవాల రుచితోనే ఉంటూ కొన్ని రకాల క్రిస్పీ వంటకాల్లోనూ, మరికొన్ని ఫ్రైలతోపాటు రుచి పెంపొందించడం కోసం, అలాగే కొన్ని రకాల వడల్లాంటి (ఫ్రిట్టర్) రూపంలో చేసే వంటకాల్లో ఆవపూలను ఒక రకమైన మంచి రుచి (ఫ్లేవర్) కోసం ఉపయోగించడమనేది పశ్చిమ బెంగాల్‌తోపాటు అక్కడి చాలా ప్రాంతాల్లో వాడుకగా ఉంది. కూర (సబ్జీ)గా వండటం కూడా మామూలే.

### ఆవ పూల పోషక విలువలు

ఆవపూలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి అనేక రకాల క్యాన్సర్లనుంచి కాపాడుతుంటాయి. అయితే వీటిల్లో యాంటీ సెప్టిక్ గుణాల వల్ల గాయాలను త్వరగా మాన్పివేస్తాయి. ఇందులోని విటమిన్ సి కూడా శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది.

### మునగ పూలు

మామూలుగానైతే మునక్కాడలని పిలిచే ఆ ములక్కాయలను కూర వండుకు తినేయడం చాలా సాధారణం. ఇటీవల కొందరు మునగాకును కూరగా వాడుతున్న సంగతీ తెలుసు. అయితే మునగాకుకు దీటుగా దాని పూలూ ఆహారంగా వాడుకునేవారూ ఉన్నారు. ఎందుకంటే సూపర్ ఫుడ్ అనే మాట నిజంగా మునగకే నప్పుతుంది. ఇందుకు కారణమూ ఉంది.

### మునగ పూల పోషక విలువలు

మునగ పూలను ఆహారంగా తీసుకుంటే ఇందులో విటమిన్లు ఏ, సీ, ఈ...లతో పాటు పొటాషియమ్, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. నారింజతో ~లిస్తే ఇందులో విటమిన్ సీ 7 రెట్లు ఎక్కువ. ఇక క్యాల్షియమ్ మోతాదులు చాలా చాలా ఎక్కువ. యాంటీ ఆక్సిడెంట్ల వల్ల వ్యాధినిరోధక శక్తి పెరగడంతో అనేక క్యాన్సర్ల నుంచి నివారణ. ఇందులోని పీచు మోతాదుల వల్ల దయాబెటిస్ అదుపులో ఉంటుంది. జీర్ణక్రియను క్రమబద్దీకరించి, బరువును తగ్గిస్తుంది.

### మందారపువ్వు

చాలా మంది దీన్ని పువ్వులను ఎండబెట్టుకొని టీ కాచుకొని తాగడం గానీ లేదా ఆకర్షణీయమైన ఎరుపు రంగులో ఉండే మందారపువ్వులను పానియాల రూపంలో చేసుకుని తాగడం చాలా చోట్ల సంప్రదాయంగా కొనసాగే ప్రక్రియే.

మందారలో పోషక విలువలు

మందారపువ్వులో చాలా శక్తిమంతమైన విటమిన్‌సి ఉంటుంది. దీంతో మంచి వ్యాధినిరోధకత సమకూరడమే కాకుండా చాలా రకాల గుండెజబ్బులూ నివారితమవుతాయని అనేక అధ్యయనాల్లో తేలింది. కొద్దిగా మాత్రమే పులుపుగానూ, కాస్తంత ఘాటుగానూ ఉండే దీని రుచి (ఫ్లేవర్) కారణంగా దీన్ని తేనీటి రూపంలో తాగడం చాలా చోట్ల జరిగేదే. దీనిలోని పోషకగుణాల కారణంగా జీర్ణశక్తి మెరుగుపడుతుది. ఈ పూలతో చేసే పదార్థాలు రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీర జీవక్రియలు క్రమబద్ధం చేస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్‌తోపాటు ఉండే విటమిన్ సి వల్ల కాలేయ క్యాన్సర్‌తో పాటు అనేక క్యాన్సర్‌లు నివారితమవుతాయి. మందరపూలతో కాచిన టీతో రక్తపోటు, యాంగెఎ్ఖ?ఖ?+ఖ?గవీఖ?టీ కూడా తగ్గుతాయి. అయితే ఈ మందార చాయ్‌ను పరిమితంగా తాగితేనే మేలన్నది న్యూట్రిషన్ నిపుణుల మాట.

### బంతి / చేమంతి పూలు

ఇంగ్లిష్‌లో మేరీగోల్డ్ గా పిలిచే ఈ బంతి / చేమంతిలోని అనేక రకాల పూల రేకులను అనేక వంటకాల్లో వాడతారు. వీటిని ఎండబెట్టి పానీయాలుగా, కుంకుమపువ్వు (శాఫ్రాన్) తరహాలో గార్నిషింగ్ కోసం వాడుతుంటారు. ఇందులోనూ కాస్తంత పులుపు, వగరు, కారం కలగలసిన రుచి (సిట్రసీ, స్పైసీ, బిట్టర్‌ట్యాంజీ ఫ్లేవర్) ఉండటం వల్ల దీన్ని అనేక వంటకాల్లో ఒక దినుసుగా ఉపయోగించడం కూడా పరిపాటి.ఇలా వంటల కోసం ఉపయోగించే మేరీగోల్డ్ మొక్కలపై ఎలాంటి రసాయన ఎరువులూ వేయకుండా పెంచుతుంటారు. దీని పూల రేకలను పైన అలంకరణగా (సీజనింగ్‌గా) వాడటంతో పాటు కొన్ని సందర్భాల్లో పసుపు పచ్చ రంగునిచ్చేందుకు కలరెంట్‌గా కూడా వాడతారు. కుంకుమపువ్వుకు ప్రత్యామ్నాయంగా వాడటమూ కొన్ని చోట్ల వాడుకలో ఉంది. దీని పూల రేకలను ఎండబెట్టి టీ రూపంలో వాడతారు. (ఇక మెడిసిన్ విలువలు ఉండటంతో క్యాలండ్యులా నుంచి తీసిన నూనెను చర్మంపైన గాయాలు మానేయందుకు పైపూత మందుగానూ ఉపయోగిస్తారు.

### బంతి / చేమంతులలోని పోషక విలువలు

బంతి / చేమంతి (మేరీగోల్డ్) పూలలోని జీవరసాయనాలు తెల్లదోమ (వైట్ ఫ్లై) వంటి పరాన్నజీవులను దూరంగా ఉంచే గుణం ఉండటం వల్ల పూలతోటలలో కొన్ని రకాల పరాన్నజీవులనూ, తెగుళ్లను దూరంగా ఉంచేందుకూ ఈ మొక్కలను పెంచుతుంటారు. అంతేకాదు... ఈ ప్రజాతికి చెందిన క్యాలెండ్యులా వంటి పూలలో యాంటీ ఆక్సిడెంట్స్‌తోపాటు ల్యూటిన్, బీటా ల్యూటిన్, ఫ్లేవోగ్జాంథిన్ వంటి కెరటనాయిడ్స్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇందులోని ఓలియోనిక్ యాసిడ్, క్యాలెండిక్ యాసి వంటి ఫ్యాటీ యాసిడ్స్‌తోపాటు విటమిన్‌సి ఉండటం వల్ల తన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణంతో గాయాలను త్వరగా మానోయేలా చేయడం, నొప్పులను తగ్గించడం వంటి ప్రయోజనాలనిస్తాయి. అందుకే దీన్ని ఓ ఔషధమొక్కగానూ, దీని పువ్వును ఔషధాల్లోనూ ఉపయోగిస్తుంటారు.

### గులాబీ

మన దగ్గర ఆహారంలో దీని ఉపయోగం చాలా తక్కువే అయినా చైనీయులు తమ ఔషధాల్లో దీన్ని ఉపయోగిస్తుంటారు. అయితే మన దగ్గర కూడా పాన్‌లో వేసే గుల్కంద్ అనే స్వీటెనర్‌ను గులాబీ పూల రేకలతోనే తయారు చేస్తారని ప్రతీతి. ఇక రోజాపువ్వు రేకులతో టీ కాచుకోవడం అనేది చాలా చోట్ల ఉన్న

ఒక సంప్రదాయం. ఆరోగ్యానికి మంచిదంటూ కొందరు ఈ పూల రేకులను అలాగే తినేస్తుంటారు కూడా. గులాబీపూలలోని పోషక విలువలు : ఈ పూల రేకుల్లో ఫీనాలిక్స్ అనే పోషకాలు ఉన్నాయి. వాటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణం వల్ల అవి గాయం వల్ల కలిగే మంటను తగ్గిస్తాయి. రోజాపువ్వు రేకులతో కాచే టీతో గుండెజబ్బు ముప్పు, క్యాన్సర్, డయాబెటిస్‌లనూ రిస్క్ తగ్గుతాయని అనేక అధ్యయనాల్లో తేలింది. కేవలం. రోజా అన్నది పూలలో రాజా వంటిది అనే ప్రతీతి దీని తాలూకు గాయాలు మాన్పే శక్తికీ వర్తిస్తుంది. ఇందుకే హీలింగ్ గుణంలో కూడా ఇది కింగ్ అంటూ దీనికి ఓ ప్రశస్తి ఉంది. దీన్ని టీ కాచుకోడానికీ లేదా ఫ్లేవర్‌గా పరిమితంగా ఉపయోగించడమే మంచిదనేది న్యూట్రిషనిస్టుల సలహా.

### తామరపువ్వులు (కమలం పువ్వులు)

దీని గింజలను 'మఖానా' గింజలనీ, దీని పూలను 'ఫూల్ మఖానా' అంటూ పిలుస్తూ, ఈ పూలనూ ఆహారంగా తీసుకోవడం చాలా చోట్ల వాడుకలో ఉంది. తామరపూలతో చాలా మంది టీ కాచుకొని తాగుతుంటారు. అయితే ఆసియా ఖండంలోని చాలా ప్రాంతాల్లో అనేక మంది తామరతూళ్లను వంటకోసం ఉపయోగిస్తుంటారు. ఇటు మఖానా గింజలనూ, అటు ఫూల్ మఖానాను కూరలలో (కర్రీ), కొన్ని రకాల స్వీట్లలో, కొన్ని సందర్భాల్లో మసాలా దినుసుల మాదిరిగా కూడా వాడతారు.

### తామరపూల పోషక విలువలు

తామరపూలలో విటమిన్ ఏ, బీ, సి లు చాలా ఎక్కువ. విటమిన్ ఏ కంటి చూపును మెరుగుపరుస్తుంది. ఇక విటమిన్ బి కాంప్లెక్స్‌లో అనేక పోషకాలతోపాటు పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్ అయిన విటమిన్ సి వల్ల చాలా శక్తిమంతమైన వ్యాధి నిరోధక వ్యవస్థ రూపొందుతుంది. ఫలితంగా అనేక రకాల క్యాన్సర్‌లను ఈ పూలు నివారిస్తాయి. ఈ పూలలోని విటమిన్ బి కాంప్లెక్స్ అలాగే విటమిన్‌సి కలగలసి దేహంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచి ఎన్నో వ్యాధులకు కవచంగా నిలుస్తాయి. వీటలోని క్యాల్షియమ్ వల్ల ఎముకలు బలంగా మారతాయి. రక్తపోటు (హైబీపీ)ని నియంత్రించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. మెగ్నీషియమ్, ఐరన్, ఫాస్ఫరస్ వంటి ఖనిజలవణాల వల్ల మంచి ఆరోగ్యం సమకూరుతుంది.

### మొగలి పువ్వు (ఫ్రాగ్రెన్స్ స్క్రూపైన్ / కేవ్‌డా)

మనదేశంలోని అనేక్రా~ంతాల్లోని ప్రజలతా~టు దక్షిణ ఆసియాలోని అనేక మంది మొగలి పువ్వును వంటలో ఉపయోగిస్తుంటారు. దీన్ని రుచిని ఇచ్చే పదార్థంగా (ఫ్లేవరింగ్ ఏజెంట్‌గా) వాడుతుంటారు. దక్షిణ భారతదేశంలో మొగలిపూలతో కూర వండుకోవడమూ చాలా చోట్ల వాడకులో ఉన్న సంప్రదాయమే. ఇక రసగుల్లా, రస్‌మలాయ్ వంటి పాయసాల్లోనూ, కొన్ని రకాల పానీయాల్లో కొంత తియ్యటి రుచి / వాసన ఇచ్చేందుకు ఫ్లేవరింగ్ ఏజెంట్‌గా చాలా చోట్ల వాడుతుంటారు. దీన్ని ఔషధ మొక్కగానూ, దీని పువ్వును ఔషధాల్లోనూ వాడటమూ చాలా సాధారణంగా జరుగుతుండేదే.

### మొగలిపువ్వులోని పోషక విలువలు

ఈ పూలలో విటమిన్‌సి వంటివీ అలాగే, థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ వంటి విటమిన్‌బి కాంప్లెక్స్‌లోని విటమిన్లతోపాటు అనేక పోషకాలు ఉంటాయి. ఇక గాయాలను మాన్పించే, నొప్పులను తగ్గించే యాంటీసెప్టిక్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ ఈ పూలలో ఉంటాయి. ఇక ఇదొక ఔషధ మొక్క కూడా కావడం వల్ల దీనిలోంచి తీసే నూనెలను పైపూత మందుగా ఆర్థరైటిస్, రుమాటిక్ నొప్పులలో వాడుతుంటారు. దాదాపుగా అందరికీ తెలిసిన తినే పూలు

### పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్)

దీని గింజల నుంచి తీసిన నూనెలో వంటల్లో విరివిగా వాడతారన్న విషయం తెలిసిదే. అయితే దీని ఆకులూ, వేళ్లతో పాటు పూల రేకులను సైతం కొన్ని రకాల సలాడ్స్‌లోనూ, వేయించిన పూలరేకులను కొన్ని ఫ్రై వంటకాల్లో, శ్నాక్స్‌లో క్రంచీగానూ వాడుతుంటారు. పూర్తిగా వికసించకముందే మొగ్గగా ఉన్నప్పుడే కోసిన పూలను పేలాల్లా (కార్న్‌లా) వేపి / వేగించి తినడంతో పాటు కొన్ని సలాడ్స్‌లో కలిపి వడ్డిస్తారు. పొద్దుతిరుగుడు పువ్వు పోషక విలువలు : ఈ పూలను పవర్ప్యాక్‌డ్ పవర్‌హౌజ్‌గా పరగణించడం పరిపాటి. ఎందుకంటే ఇందులో ప్రోటీన్లు, కొవ్వులూ, పీచు (ఎడిబుల్ ఫైబర్), విటమిన్‌ఈ వంటి విటమిన్లు, కాపర్, సెలేనియమ్, మ్యాంగనీస్, మెగ్నీషియమ్ వంటి ఖనిజాలు (మినరల్స్) పుష్కలంగా ఉంటాయి. విటమిన్‌ఈ అనేది చాలా శక్తిమంతమైన ఆంటీ ఆక్సిడెంట్ కావడంతో చాలా రకాల వ్యాధుల నుంచి క్యాన్సర్లనుంచి కోడుతుంద్రో. ~టీన్ల కారణంగా కండరాలు శక్తిమంతం కావడంతా ~టు కండరాల రిపేర్లకు ఇది సహాయపడుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడానికి సెలేనియమ్ ఉపయోగపడుతుంది.

### కాలీఫ్లవర్

గోబీ పువ్వు అని తెలుగులోనూ ఫూల్ గోబీ అని హిందీలోనూ పిలుచుకునే ఈ పువ్వు కూరలా అందరూ వండుకోడానికి ఉపయోగించేదే. గోబీ పకోడీలంటూ శ్నాక్స్ రూపంలోనూ తింటుంటారు. కాలీఫ్లవర్ పోషక విలువలు : ఈ పువ్వు క్యాన్సర్‌ను నివారిస్తుంది. కాలీఫ్లవర్‌లోని సల్ఫోరఫేన్ వంటి వృక్షరసాయనాలు (ఫైటో కెమికల్స్) క్యాన్సర్లతో పోరాడతాయి. సల్ఫోరఫేన్ అనో ~షకం ఆటిజమ్‌ను నివారించడంలో కూడా తోడ్పడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాలీఫ్లవర్‌లోని ఇండోల్3కార్బినాల్ అనే స్టెరాల్ కూడా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతుందని తేలింది. ఇది ప్రోస్టేట్, పెద్దపేగు, రొమ్ము, ఒవేరియన్ క్యాన్సర్ల నివారణకు సమర్థంగా ఉపయోగపడుతుంది. దేహంలోని కణాలు క్యాన్సరస్‌గా మారోతున్న సందర్భాల్లో ఆ కణాల్లోనే అంతర్గతంగా క్యాన్సర్ తాలూకు విషాలను (సైటోటాక్సిన్స్)ను ఉత్పన్నమయ్యేలా పుట్టించి ఆ క్యాన్సర్లను ఈ పువ్వు నివారిస్తుంది.

### కుంకుమపువ్వు

కుంకుమపువ్వును చరిత్రపూర్వ యుగాల నుంచీ అనాదిగా మనమంతా ఓ సుగంధద్రవ్యంగా వాడుతున్న విషయం అందరికీ తెలిసిందే. బిర్యానీలోనూ, కశ్మీరీ వంటకాల్లోనూ ఈ పువ్వును ఉపయోగిస్తుంటారు.కుంకుమపువ్వు పోషక విలువలు : కుంకుమపువ్వులో యాంటీసెప్టిక్, యాంటీడిప్రెసెంట్ గుణాలున్నాయి. క్యాన్సర్‌లతో పోరాడే యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. కుంకుమ పువ్వు వాడటం వల్ల కడుపులోని బిడ్డ మంచి రంగుతో పుడుతుందన్న నమ్మకం చాలామందిలో ఉంది. ఇది చాలావరకు తహ మాత్రమే. అయితే కుంకుమపువ్వును ఒక హెర్బ్‌గా, సుగంధద్రవ్యంగా పరిమితంగా తీసుకుంటే మాత్రం దానితో చాలా రకాల న్యూట్రిటివ్ ప్రయోజనాలు ఒనగూరతాయి. కుంకుమపువ్వు రక్తపోటును నియంత్రించి, మూడ్స్ త్వరత్వరగా మారోవడాన్ని అరికడుతుందని కొన్ని అధ్యయన ఫలితాల్లో తేలింది. ఇందులో బీకాంప్లెక్స్ విటమిన్‌కు సంబంధించిన థయామిన్, రైబోఫ్లేవిన్ అన్న విలువైన పోషకాలు ఉన్నాయి. ఇవి గర్భవతుల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇక గర్భవతుల్లో ప్రోజెస్టెరాన్ అన్న హార్మోన్ కారణంగా మలబద్ధకం రావడం చాలా సహజం. చాలా పరిమితమైన మోతాదులో తీసుకుంటే కుంకుమపువ్వు జీర్ణప్రక్రియను సాఫీగా జరిగేలా చేస్తుంది. ఆకలిని కూడా పెంచుతుంది. ఆ రకంగా గర్భవతులకు ఇది మేలు చేస్తుంది. దీన్ని చిటికెడుకు మించకుండా తీసుకోవడమే సురక్షితం.

### అపోహే కానీ... ప్రయోజనమూ ఉంది ఇలా...

కుంకుమపువ్వు కడుపులోని బిడ్డ రంగును ఆకర్షణీయంగా మార్చుతుందనేది శాస్త్రీయంగా నిర్ధారణ కాని తహ మాత్రమే అయినప్పటికీ పాలలో చాలా పరిమితమైన మోతాదులో తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఉదాహరణకు సంపూర్ణాహారమైన పాలను గర్భవతులు తాగడం వాళ్లకు చాలా మేలుచేసే అంశం. అయితే గర్భధారణ సమయంలోని మొదటి మూడు నెలల పాటు తమ వేవిళ్లు, వికారం కారణంగా గర్భవతులు పాలు తాగడానికి అంతగా ఇష్టపడరు. అయితే కుంకుమపువ్వు కలిపిన పాలు మరింత రుచికరంగా, సుగంధభరితంగా ఉంటాయి. అందునా బిడ్డ మంచి రంగులో పుడతాడనే అంశం వాళ్లను పాలు తాగేలా ప్రోత్సహిస్తుంది. ఇక కొన్నిచోట్ల సంప్రదాయ వంటకాల్లోనూ దీన్ని ఒక దినుసుగా ఉపయోగించి వంటలకు మరింత రుచిని ఆపాదిస్తారు.

### కుంకుమపువ్వు గురించి ఓ హెచ్చరిక

### కుంకుమపువ్వునువాడే గర్భవతుల

గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే... పాలలో దీన్ని చిటికెడు కంటే ఎక్కువగా వేసుకోకూడదు. ఎందుకంటే ఇది ఒక నేచురల్ హెర్బ్ కాబట్టి పరిమితికి మించినప్పుడు అది గర్భసంచిని ముడుచుకుపోయేలా చేస్తుంది. ఈ కారణంగా మరీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే దాంతో గర్భస్రావమూ అయ్యే ముప్పు కూడా ఉంటుందని తెలుసుకుని చిటికెడంటే చిటికెడే వాడటమే శ్రేయస్కరం.

## ఆ అభ్యర్థులను మాజీ సైనికులుగా పరిగణించవచ్చా



న్యూఢిల్లీ : విభిన్నప్రతిభావంతులైన సైనిక అభ్యర్థులను మాజీ సైనికులుగా పరిగణించవచ్చా అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. శిక్షణ సమయంలో వైకల్యానికి గురైన సైనిక అభ్యర్థులకు 'మాజీ సైనికుల' హోదా కల్పించవచ్చా, వారికి ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పిస్తున్నారా అని ప్రశ్నించింది. విభిన్న ప్రతిభావంతులైన సైనిక శిక్షకుల్లో అత్యధిక శాతం మంది 30ఏళ్లలోపు వారని, వారికి ఉపాధి తప్పనిసరని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. "వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో ఉద్యోగాలు, కీలక పదవుల కోసం ఇటువంటి వ్యక్తులకు కల్పించే రిజర్వేషన్ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో బోర్డెడ్ అవుట్ క్యాడెట్‌లను కూడా మాజీ సైనికులుగా లేదా మాజీ సైనిక సిబ్బందిగా పరిగణించవచ్చా లేదా అనే అంశం చర్చకు వచ్చిన వాటిల్లో ఒకటి" అని ధర్మాసనం పేర్కొంది. శిక్షణ సమయంలో వైకల్యం, గాయాల కారణంగా సైనికులుగా అర్హత పొందలేని శిక్షకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే.

## యుద్ధం తీవ్రరూపం దాల్చితే..
## తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి : చైనా హెచ్చరిక



బీజింగ్ : మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రరూపం దాల్చితే తీవ్ర పరిణామాలు ఉంటాయని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి హెచ్చరించారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌కి గురువారం వాంగ్ యి ఫోన్‌చేసి పశ్చిమాసియా ఘర్షణలపై మాట్లాడారు. మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రమైతే ప్రాంతీయ స్థిరత్వానికి, ప్రపంచ ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లుతుందని వాంగ్ అయి అన్నారు. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కాగా, ఇరాన్‌లో నెల రోజులకు పైగా కొనసాగుతున్న సంఘర్షణ వల్ల అపారమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించాయి. ఈ ఘర్షణలు సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాల భద్రత పైనా, స్థిరత్వపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. కాల్పుల విరమణ యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించడంపైనే దృష్టి పెట్టడమే తక్షణ కర్తవ్యం అని వాంగ్ ఫర్హాన్‌కి నొక్కి చెప్పినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. అదే సమయంలో ఉద్రిక్తతలు కొనసాగితే.. కీలకమైన ప్రపంచ ఇంధన కారిడార్ అయిన హోర్ముజ్ జలసంధిలో అస్థిరత కొనసాగడానికి దారితీయవచ్చునని వాంగ్ యి హెచ్చరించారు. అలాగే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్యలు ఘర్షణను పెంచకుండా ఉండాలి. అనధికారిక సైనిక చర్యలను చట్టబద్ధం చేయకూడదు. లేకపోతే పరిణామలు వినాశకరంగా ఉంటాయి. దీనివల్ల చిన్న, మధ్యతరహా దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి అని వాంగ్ పేర్కొన్నట్లు ప్రకటన పేర్కొంది. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడానికి సౌదీ అరేబియాతో కలిసి పని చేయడానికి చైనా సిద్ధంగా ఉందని వాంగ్ తెలిపారు. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడటం, పౌరులు -- సైనికేతర లక్ష్యాలపై దాడులను నిలిపివేయడం, సముద్ర మార్గాల భద్రతను నిర్ధారించడం వంటి అంశాలతో చైనా- పాకిస్తాన్‌లు చొరవతో ఐదు సూత్రాలను ప్రతిపాదించినట్లు కూడా వాంగ్ ఫర్హాన్‌తో ప్రస్తావించినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. వాంగ్ యి మాటలకు ఫైసల్ బిన్ ఫర్హాన్ స్పందించారు. ఈ యుద్ధం ప్రాంతం -- ప్రపంచంపై తీవ్రమైన ప్రభావాన్న చూపుతోంది. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, సంఘర్షణను ముగింపు పలకడానికి ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై చైనాతో సంప్రదింపులు, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి సౌదీ రాజధాని రియాద్ ఆశిస్తోందని ఆయన అన్నారు.ః

## మారిన వాతావరణం - రాష్ట్రంలో వానలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే మూడు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## కేరళలో ఏప్రిల్ 4న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న ప్రధాని



తిరువనంతపురం : కేరళలో ఏప్రిల్ 9వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రచారాలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఎన్‌డిఎ తరపున ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోడీ శనివారం (ఏప్రిల్ 4వ తేదీ) పాల్గొననున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ పతనంతిట్ట జిల్లాలోని తిరువల్లాలో జరిగే బహిరంగకు హాజరుకానున్నారు. అలాగే తిరువనంతపురం రోడ్ షోలో ఆయన పాల్గొననున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొట్టాయం జిల్లా చంగనస్సేరిలోని ఎన్ఎస్ఎస్ కళాశాల మైదానికి మధ్యాహ్నం 3 గంటలకు మోడీ సందర్శించనున్నారు.

# హిమంత.. అస్సాం మామ



డాక్టర్ హిమంత బిశ్వ శర్మ. అస్సాం రాజకీయ సంక్లిష్టతలను అర్థం చేసుకుని, తదనుగుణంగా తనను తాను మలచుకున్న నేత. పదునైన వ్యూహాలతో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టడంలో దిట్ట. స్వయం కృషితో ఈశాన్య భారత రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగారు హిమంత. అస్సామీలు ఆప్యాయంగా 'మామ' అని పిలుచుకునేంతటి ప్రజాదరణ ఆయన సొంతం...!

### ఎన్ఈడీఏ రూపశిల్పి

1991 నాటి సంగతి. యువతను తిరిగి కాంగ్రెస్‌కేసి ఆకర్షించగల యువ నాయకుని కోసం నాటి ముఖ్య మంత్రి, పార్టీ సీనియర్ నాయకుడు హితేశ్వర్ సైకియా ప్రయత్నిస్తున్న రోజులు. హిమంత బిశ్వ శర్మ ఆయన కంట పడ్డారు. అలా కాంగ్రెస్‌లో చేరారు. ఐదేళ్లపాటు నిర్విరామంగా కృషి చేసి రాష్ట్రవ్యాప్తంగా తిరుగులేని నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నారు. జాలుక్‌బారి అసెంబ్లీ స్థానాన్ని తన కంచుకోటగా మార్చుకున్నారు. 1996లో తొలిసారి అక్కడ ఓడినా కుంగిపోలేదు. 2001లో అస్సాం గణ పరిషత్ సీనియర్ నాయకుడు భృగుకుమార్ ఫుకాన్‌ను ఓడించి సత్తా చాటారు. ఏడాదికే మంత్రి పదవి సాధించారు. జాలుక్‌బారి నుంచి వరుసగా ఐదు పర్యాయాలుగా అత్యధిక మెజారిటీలతో గెలుస్తూ వస్తున్నారు. దశాబ్దాల పాటు అస్సాం కాంగ్రెస్ పార్టీలో బలమైన నేతగా, సీఎం తరుణ్ గొగొయ్ కుడిచేయిగా కొనసాగారు. అలా 24 ఏళ్లు కాంగ్రెస్‌కు సేవలందించిన హిమంత, అధిష్టానంతో విభేదాల కారణంగా 2014లో పార్టీకి రాజీనామా చేశారు. 2015లో బీజేపీలో చేరారు. ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దగా ఉనికి లేని ఆ పార్టీకి అక్కడ పెద్ద దిక్కుగా మారారు. ఈశాన్య ప్రజాస్వామ్య కూటమి (ఎన్ఈడీఏ)కి రూపకల్పన చేసి ఆ ప్రాంతంలో బీజేపీ తలరాతను మార్చేశారు. అస్సాంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టారు.

### కేబినెట్ ఆన్ వీల్స్

గువాహటిలోని కాటన్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చి రాష్ట్రాన్ని ఏలిన ఏడో నేతగా హిమంత నిలిచారు. ఆయన నాయకత్వంలో అస్సాం అశాంతి నుంచి బయటపడింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న తొలి అస్సాం సీఎంగా హిమంత నిలిచారు. తెల్లవారుజాము వేళ కూడా క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయడం ఆయన స్టైల్. సీఈఓ తరహా పనితీరుతో ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా గ్రామీణ జిల్లాల్లో అధికారిక సమావేశాలు నిర్వహిస్తూ 'కేబినెట్ ఆన్ వీల్స్'తో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

### వివాదాలు, మరకలు

మియా (బెంగాలీ మాట్లాడే ముస్లిం)లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని హిమంత ప్రకటించడం వివాదాస్పదమైంది

వలసదారులపై హిమంత రైఫిల్ ఎక్కుపె ట్టినట్టుగా చిత్రించిన 'పాయింట్ బ్లాంక్' వీడియో అత్యంత వివాదాస్పదంగా మారింది. దీనిపై అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఫిర్యాదులు చేశారు. వామపక్ష పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. హిమంత మాత్రం అది ఫేక్ అని కొట్టిపారేశారు.


ప్రభుత్వ నిధులతో నడిచే అన్ని మదర్సాలనూ సాధారణ పాఠశాలలుగా మార్చాలన్న హిమంత నిర్ణయంపై భారీ నిరసనలు వ్యక్తమయ్యాయి. 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగా ప్రభుత్వ, అటవీ భూముల నుంచి వేలాది మందిని వెళ్లగొట్టారు. వారిలో బెంగాలీ మా ట్లాడే ముస్లింలే అధికంగా ఉండటంతో, వారిని ఉద్దేశపూర్వకంగానే లక్ష్యం చేసుకున్నా రని ఆరోపణలొచ్చాయి.

### వ్యక్తిగత జీవితం

హిమంత 1969 ఫిబ్రవరి 1న జోర్హాట్‌లో జన్మించారు. తండ్రి కైలాశ్‌నాథ్ శర్మ సాహితీవేత్త. అలా హిమంత పుస్తకాలు, మేధో చర్చల నడుమ పెరిగారు. పాఠశాల విద్యార్థిగానే ఆదివాసీల హక్కుల ఉద్యమం పట్ల ఆకర్షితుడయ్యారు. గువాహటి కాటన్ వర్సిటీ విద్యార్థి సంఘానికి మూడుసార్లు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉంటూనే చదువులోనూ రాణించారు. పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేశారు. అప్పటికి ఆయన ఎమ్మెల్యే కావడం విశేషం. రాజకీయాల్లోకి రాకముందు గువాహటి హైకోర్టులో ఐదేళ్లు సొలిసిటర్‌గా కూడా పనిచేశారు. హిమంత భార్య రినికి భుయాన్ శర్మ రాష్ట్రంలో మీడియా టైకూన్‌గా పేరొందారు. వారికి కొడుకు, కూతురున్నారు.

## కేరళలో పార్టీలకు పేర్ల తంటా
## ఒకే పేరుతో బరిలో పలువురు
## అధికార, విపక్ష కూటముల్లో గుబులు

# పేరులో నేముంది?




కేరళలో అసెంబ్లీ ఎన్నికల పోరు పరాకాష్టకు చేరుకుంటోంది. అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీ ఎఫ్ హోరాహోరీ తలపడుతుండగా బీజేపీ సార థ్యంలోని ఎన్డీఏ కూడా ఉనికి చాటుకునే ప్రయ త్నాల్లో ఉంది. అయితే ప్రధాన పార్టీలకు 'పేర్ల గొడవ' పెద్ద తలనొప్పిగా మారేలా కనిపిస్తోంది. తమ అభ్యర్థుల పేరుతోనే ఉన్న పలువురు వ్యక్తులు పోటీలో ఉండటంతో అవి తల పట్టుకుంటున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసేలోగా వారిని నయానో భయానో బరి నుంచి తప్పించే పనిలో పడ్డాయి. లేదంటే వాటి ఓట్లకు ఎంతో కొంత గండి పడే పరిస్థితి నెలకొంది. అన్ని స్థానాల్లోనూ అధికార, విపక్ష కూటముల నడుమ హోరాహోరీ పోరు నెలకొన్న నేపథ్యంలో కొన్ని ఓట్లు తగ్గినా తమ గెలుపోటములే ప్రభావితం అవుతాయంటూ పార్టీలన్నీ ఆందోళన చెందుతున్నాయి.

### విజయన్‌పై విజయన్

ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోటీ చేస్తున్న ధర్మదాం నియోజకవర్గంలో కన్నూరుకు చెందిన ఎ.ఎం.విజయన్ అనే మరో వ్యక్తి కూడా ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశాడు! తిరువంబాడిలో ముస్లిం లీగ్ నేత ఖాసింపై అదే పేరుతో ఉన్న మరో ఇద్దరు పోటీ చేస్తున్నారు. ఎర్నాకులం జిల్లా కాలంసెరి స్థానంలో మంత్రి పి.రాజీవ్ కూడా ఇలాంటి పరీక్షే ఎదుర్కొంటున్నారు. రాజీవ్ పేరుతో అక్కడ ఒక స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. అంబలపుజ స్థానంలో సీపీఎం సీనియర్ నేత జి.సుధాకరన్‌కు టికెట్ దక్కకపోవడంతో ఆయన రెబెల్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సుధాకరన్ అనే పేరున్న మరో అభ్యర్థి కూడా అక్కడ పోటీ చేస్తున్నారు. కోయిలాండిలో కాంగ్రెస్ నేత కె.ప్రవీణ్‌కుమార్‌పై అదే పేరుతో ఉన్న మరో అభ్యర్థి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రమేశ్ చెన్నితాల పోటీ చేస్తున్న హరిపాద్ స్థానంలో రమేశ్ అనే మరో వ్యక్తి బరిలో ఉన్నారు. ఇరింజలకుండ స్థానంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి థామస్ ఉన్నితాన్‌కు థామస్ అనే స్వతంత్రుని నుంచి సవాలు ఎదురవుతోంది.

### బైపోర్‌లో గమ్మత్తు


కోజికోడ్ జిల్లాలోని బైపోర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ నేత పి.వి.అన్వర్ బరిలో ఉండగా అదే పేరుతో ఏకంగా మరో నలుగురు పోటీ చేస్తున్నారు! ఎల్డీఎఫ్ తరఫున పర్యాటక మంత్రి పి.ఎ.మహ్మద్ రియాజ్ పోటీ చేస్తున్నారు. అదే పేరుతో మరో ఇద్దరు కూడా బరిలో ఉన్నారు! వట్టియూర్కవు అసెంబ్లీ స్థానంలోనూ ఇదే పరిస్థితి. సిట్టింగ్ ఎమ్మెల్యే వి.కె.ప్రశాంత్‌పై కె.ప్రశాంత్ అనే స్వతంత్రుడు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి కె.మురళీధరన్ పోటీ చేస్తుండగా అదే పేరుతో మరో అభ్యర్థి కూడా బరిలో నిలిచారు.

### ప్రధాన పార్టీలకు 'ప్రసాద్'

చెర్తాల స్థానంలో ప్రధాన కూటముల అభ్యర్థులిద్దరిదీ ఒకే పేరు కావడం విశేషం. ఎల్డీఎఫ్ నుంచి మంత్రి పి.ప్రసాద్, కాంగ్రెస్ నుంచి కె.ఆర్.రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు! ఇది చాలదన్నట్టు ప్రసాద్ అనే మరో వ్యక్తి కూడా స్వతంత్రునిగా ఇక్కడ బరిలో నిలిచారు.

## 'ప్రకటించే వేడి' కన్నా 'ఫీలయ్యే హీట్' ప్రమాదకరం
## అధిక ఎండ ం గాలిలో అధిక తేమ = యమ డేంజర్
## వడగాడ్పు రోజు ప్రకటనకు అధిక ఉష్ణోగ్రతను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్న ఐఎండీ

# ఎండ కన్నా డేంజర్.. తేమ తాపం



ఉష్ణోగ్రతతోపాటు గాలిలో సాపేక్ష తేమను కూడా జోడించి లెక్కిస్తేనే వాస్తవంగా అనుభవంలోకి వచ్చే తాపం తీవ్రత ఎంతో తెలుస్తుందంటున్న నిపుణులు దేశంలో మనకు తెలియకుండానే మన మనుగడకు ప్రమాదకరమైన స్థాయికి దగ్గరగా ఉన్న అధిక ఉష్ణోగ్రతలను ఇప్పటికే అనుభవిస్తున్నామా? హీట్ వేవ్ (వడగాడ్పుల) ముప్పును లెక్కగట్టేటప్పుడు ఒక్క ఉష్ణోగ్రతను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటూ ప్రమాదకరమైన వేడి ముప్పును ముందుగా తెలుసుకోలేకపోతున్నామా? అధిక ఉష్ణోగ్రతతోపాటు అప్పటి గాలిలో సాపేక్ష తేమ (రిలేటివ్ హ్యుమిడిటీ) శాతాన్ని కూడా కలిపి లెక్కించటం ప్రారంభించాలి. వాస్తవికమైన మనం ఫీలయ్యే వేడి ముప్పు తీవ్రతను ముందుగా గుర్తించటానికి, సహాయక చర్యల సన్నద్ధతను పెంచుకోవటానికి ఇది అవసరమని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### వెట్--బల్బ్ ఉష్ణోగ్రత అంటే?

ఉష్ణోగ్రతతోపాటు గాలిలో సాపేక్ష తేమను కూడా పరిగణనలోకి తీసుకోవటాన్ని వెట్--బల్బ్ ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతి అంటారు. వేడి ఒత్తిడి అంచనాలో ఉష్ణోగ్రతతోపాటు గాలిలో తేమను కలపటం ఎందుకు అంటే.. వేడి వాతావరణంలో ఉన్నప్పుడు మనకు చెమట పడుతుంది. వేడిని తట్టుకునే ప్రక్రియలో చెమట శరీరానికి ఉపయోగపడుతుంది. చర్మంపై నుంచి చెమట ఎంతగా ఆవిరైపోతోందనే దానిపై ఈ ప్రక్రియ ఎంత సమర్థవంతంగా జరుగుతోందనేది ఆధారపడి ఉంటుంది. గాలిలో అధిక తేమ ఉన్న పరిస్థితిలో, శరీరం సహజ శీతలీకరణ యంత్రాంగానికి అంతరాయం కలుగుతుంది. చెమట ఆవిరి కానప్పుడు, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది తీవ్రమైతే అలసట, వడదెబ్బ తగులుతాయి. తీవ్రమైన సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది. వేడి, తేమ వల్ల కలిగే ఈ మిశ్రమ ఒత్తిడిని వెట్--బల్బ్ ఉష్ణోగ్రత ద్వారా అంచనా వేస్తారు. వాతావరణ ప్రజారోగ్య స్థితిగతుల అంచనాల్లో ఇదొక కీలకమైన కొలమానమైనా, మన దేశంలో ఇంకా తక్కువగానే ఉపయోగిస్తున్నారు.

### ఉష్ణోగ్రత కన్నా తేమే ముఖ్యం

కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎం.నాయర్ రాజీవన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ విషయంపై ఇలా అన్నారు.. 'ప్రస్తుతం మనం తేమ ప్రభావాలపై తగినంత శ్రద్ధ పెట్టటం లేదు. కానీ మన ఆరోగ్యంపై ప్రభావం విషయానికి వస్తే, పెరుగుతున్న ఉష్ణోగ్రతతోపాటు తేమ కూడా అంతే ముఖ్యమైనది లేదా అంతకంటే ఎక్కువ ముఖ్యమైనది'.

### 'డ్రై హీట్' ఒక్కటే ప్రామాణికమా?

భారతీయ వాతావరణ శాఖ (ఐఎండీ) నిర్దేశించే ప్రాథమిక ప్రమాణాల ప్రకారం.. మైదాన ప్రాంతాల్లో 40 (కొండ ప్రాంతాల్లో 30, కోస్తా తీర ప్రాంతాల్లో 37) డిగ్రీల సెల్సియస్ దాటితేనే ప్రస్తుతం వడగాడ్పు (హీట్‌వేవ్స్)ను అధికారికంగా ప్రకటిస్తున్నారు. ఈ స్థాయి కన్నా 4.5--6.4 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రత పెరిగితే 'వడగాడ్పు'రోజుగా, 6.4 డిగ్రీల కన్నా పెరిగితే 'తీవ్ర వడగాడ్పు'రోజుగా ప్రకటిస్తున్నారు. అయితే, ఉష్ణోగ్రతతోపాటు గాలిలోని సాపేక్ష తేమను ప్రాథమిక ప్రమాణంగా ఐఎండీ పరిగణనలోకి తీసుకోవడం లేదు. హీట్‌వేవ్స్ ప్రకటనకు సాపేక్ష తేమను ఐఎండీ ప్రాథమిక ప్రమాణంగా కాకుండా సెకండరీ విషయంగానే పరిగణించటం వల్ల ఈ ముప్పు ప్రాణాంతకంగా మారుతోంది. దీన్ని 'డ్రై హీట్'ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతి అంటారు. పగటి ఉష్ణోగ్రత ఐఎండీ ప్రమాదకరమని భావించినంత పెరగనప్పుడు కూడా, గాలిలోని అధిక సాపేక్ష తేమ వల్ల, ప్రజలు ప్రమాదకరమైన వడగాడ్పుల ముప్పును అనుభవిస్తున్నారు. ఇంట్లో ఉన్నా, వృద్ధులు, పిల్లలతోపాటు ఆరుబయట పనిచేసే వారు వడదెబ్బకు గురవుతున్నారు. గాలిలో తేమ శాతం సాధారణంగా ఎక్కువగా ఉండే కోస్తా తీర ప్రాంతాల్లో, కాంక్రీటు అరణ్యాలుగా మారిన నగర, పట్టణ ప్రాంతాల్లో వాతావరణ మార్పు నేపథ్యంలో ఈ ముప్పు పెరుగుతోంది. హీట్ స్ట్రోక్ మరణాలు ఎక్కువ కావటానికి ఇదొక ముఖ్య కారణంగా చెబుతున్నారు. వడగాడ్పుల ప్రభావం ప్రజలపై ఉన్నా, అధికారికంగా ప్రకటించనందున, ప్రభుత్వ యంత్రాంగంలో, ప్రజల్లో సంసిద్ధత, అప్రమత్తత లోపిస్తోంది. నివారించదగిన వడగాడ్పు మరణాల రేటు పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు, బాధితులకు వైద్య సహాయంలో, సహాయక చర్యల్లో, వడగాడ్పు మృతులకు పరిహారం చెల్లింపుల్లోనూ ఇది ప్రతిబంధకంగా మారుతోంది. డ్రై హీట్ పద్ధతికి బదులు వెట్--బల్బ్ ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతిని అనుసరించటమే దీనికి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# టాలీవుడ్ హీరోయిన్ల రెమ్యూనరేషన్లపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది



గతంలో ఒకటి లేదా రెండు చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన కొందరు హీరోయిన్లు.. ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం వీరి హీట్ పుట్టించే ఫోటోలు, గ్లామర్ పోస్టులు తరచుగా కనిపిస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీరి కెరీర్ గ్రాఫ్ పై, అలాగే పారితోషికాలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఒకటి రెండు హిట్లు సాధించిన కొంతమంది హీరోయిన్లు, నిర్మాతలు సంప్రదించినప్పుడు ఒక్క సినిమాకు కోటి రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారట. అయితే ప్రస్తుతం మార్కెట్ పరిస్థితి మారిపోవడంతో, నిర్మాతలు అంత భారీ మొత్తాలు చెల్లించడానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో వారికి కొత్త అవకాశాలు తగ్గుతున్నాయని తెలుస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. నిజానికి ఒక హీరోయిన్ కు మార్కెట్ ఉండాలంటే వరుసగా సినిమా అవకాశాలు రావడం చాలా ముఖ్యం. కానీ ఎక్కువ పారితోషికం ఆశిస్తూ అవకాశాలను వదులుకుంటే, తర్వాత అవకాశాలు దొరకని పరిస్థితి వస్తుందని చెప్పాలి. ఈ నేపథ్యంలో కొంత మంది నిర్మాతలు తక్కువ బడ్జెట్ సినిమాలపై దృష్టి పెట్టడంతో, హీరోయిన్లకు ఇచ్చే రెమ్యునరేషన్ కూడా గణనీయంగా తగ్గించాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్స్ నుంచి వచ్చే ఆదాయం కూడా గతంతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం. థియేటర్లలో కూడా కలెక్షన్లు ఆశించినంతగా రాకపోవడంతో, నిర్మాతలు ఖర్చు తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రభావం మొదటగా హీరోయిన్ల పారితోషికాలపై పడుతుందని వినికిడి. ఇప్పటికే కొంతమంది నిర్మాతలు ఒక్కో హీరోయిన్ కు 8 నుంచి 15 లక్షల మధ్యే పారితోషికం ఇవ్వాలని భావిస్తున్నారట. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఈ నేపథ్యంలో కొత్తగా వస్తున్న హీరోయిన్ల కు అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మరాఠీ, కన్నడ వంటి ఇతర భాషల నుంచి వచ్చిన కొత్త వాళ్ళు తక్కువ పారితోషికంతో వరుసగా అవకాశాలు దక్కించుకుంటున్నారు. దీంతో వారు ఒకేసారి మూడు నుంచి నాలుగు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో, ఓ హీరో లేదా నిర్మాత అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ పారితోషికం ఇచ్చి హీరోయిన్ ను తీసుకుంటారని, కానీ అది తాత్కాలికమేనని చెప్పాలి. సందీప్‌రెడ్డి వంగని ఆకాశానికి ఎత్తేస్తున్న నిర్మాత! అలాంటి ఒకటి రెండు అవకాశాలు వచ్చినా, అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అవ్వొచ్చు. మొత్తానికి ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో ఖర్చులను నియంత్రించే దిశగా మార్పులు జరుగుతున్నాయి. ఆ మార్పుల్లో భాగంగా హీరోయిన్ల పారితోషికాలు కూడా తగ్గే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తమ డిమాండ్లను మార్చుకుంటేనే హీరోయిన్లు వరుస అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశముంది. మరేం జరుగుతుందో చూడాలి

# ప్రదీప్ రంగనాథన్‌కు 50 కోట్లా



వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ హీరోను లాక్ చేయడం కోసం మార్కెట్ స్థాయిని మించి, కొంచెం ఎక్కువ పారితోషకం ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తారు. అలా అని ఆ హీరో మీద పెట్టగలిగే గరిష్ట బడ్జెట్ మొత్తాన్ని కేవలం పారితోషకం రూపంలో ఇస్తారంటే వినడానికి విడ్డూరంగా అనిపించక మానదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్‌కు ఏకంగా రూ.50 కోట్లు పారితోషకంగా ఇవ్వబోతోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇలాగే ఇప్పుడు అందరికీ కామెడీగా తోస్తోంది. ప్రదీప్ ఇప్పటికే మైత్రీ సంస్థలో 'డ్యూడ్' మూవీ చేశాడు. ఆ సినిమా వంద కోట్ల వసూళ్లు రాబట్టింది. కానీ షేర్ రూ.50 కోట్ల లోపే వచ్చింది. సినిమాకు రూ.50 కోట్ల పైగానే ఖర్చయింది. ఆ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ రూ.15 కోట్ల మేర పారితోషకం అందుకున్నాడు. ూశ్రీంశీ =ఝుఎ - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ూఎజవతీఅంవఎవత్ అలాంటిది ఇప్పుడు దాని మీద మూడు రెట్ల పారితోషకంతో అతను మైత్రి సంస్థలో సినిమా చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్క్రీన్ ప్లే మాస్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ సీనియర్ దర్శకుడు చంద్రశేఖర్ యేలేటి.. ప్రదీప్ హీరోగా మైత్రీ సంస్థలో సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. తనకు తమిళంలో విపరీతమైన డిమాండ్ ఉన్నప్పటికీ.. మరోసారి తెలుగు బేనర్లో, పైగా తెలుగు దర్శకుడితో సినిమా చేయడానికి ప్రదీప్ ఒప్పుకోవడం విశేషమే. ఈ చిత్రానికి 'డ్యూడ్' కంటే ఎక్కువ పారితోషకం తీసుకుంటే ఆశ్చర్యమేమీ లేదు. మహా అయితే రూ.20-25 కోట్ల మధ్య రెమ్యూనరేషన్ తీసుకుంటాడేమో-రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! కానీ ఏకంగా రూ.50 కోట్లు అని తమిళ మీడియా జనాలు రిపోర్ట్ చేస్తుండడమే విడ్డూరం. పేరున్న తమిళ పీఆర్, క్రిటిక్ హ్యాండిల్స్ అన్నీ ప్రదీప్ రెమ్యూనరేషన్ గురించి టెంప్లేట్ ట్వీట్లు వేసేస్తున్నాయి. తమిళ హీరో కోసం తెలుగు నిర్మాతలు వెంపర్లాడుతున్నారనే ఫీలింగ్ తెప్పించడానికే ఈ పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ వాస్తవం ఏంటంటే.. తమిళంలో దర్శకులు, నిర్మాతల పనితనం తగ్గిపోవడంతో అక్కడి హీరోలు తెలుగు డైరెక్టర్లు, నిర్మాతల వైపు చూస్తున్న మాట వాస్తవం. ఇది గుర్తించకుండా పారితోషకం గురించి ఇలా ఫేక్ వార్తలు సృష్టించడమే విచిత్రం.

# అడివి శేష్ 'డెకాయిట్': సెన్సార్ పూర్తి.. ట్రైలర్ ఎప్పుడంటే




టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ ఎంచుకునే కథలు ఎప్పుడూ డిఫరెంట్ గా ఉంటాయి. 'క్షణం' నుంచి 'హిట్ 2' వరకు ఆయన కెరీర్ గ్రాఫ్ చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. ఇప్పుడు అదే బాటలో 'డెకాయిట్' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. షానియల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందింది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో అడివి శేష్ మునుపెన్నడూ లేని విధంగా చాలా రగ్గడ్ లుక్ లో కనిపించబోతున్నారు. పోస్టర్స్ మాస్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యాయి. 'ఒక ప్రేమ కథ' అనే ట్యాగ్ లైన్ ఉన్నప్పటికీ, సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని మేకర్స్ హింట్ ఇచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి విడుదల కాబోతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇక ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'డెకాయిట్' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమాలో ఉన్న ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ కారణంగా ఈ సర్టిఫికేట్ లభించినట్లు తెలుస్తోంది. సెన్సార్ సభ్యులు సినిమా చూసి పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారనే వార్త ఫిలిం నగర్ లో వినిపిస్తోంది. కథలో ఉన్న ట్విస్టులు, శేష్ పర్ఫార్మెన్స్ సినిమాకు ప్లస్ అవుతాయని అంటున్నారు. అలాగే సినిమా ట్రైలర్ ను ఈ నెల 4న రిలీజ్ చేయనున్నారు. సాధారణంగా శేష్ సినిమాలకు క్లాస్ ఆడియన్స్ సపోర్ట్ ఎక్కువగా ఉంటుంది. కానీ 'డెకాయిట్' తో మాస్ యూత్ ను కూడా గట్టిగా ఎట్రాక్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అందుకే ప్రమోషన్లలో హీరోయిజం, మాస్ ఎలిమెంట్స్ ను ఎక్కువగా హైలైట్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలవడంతో సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది.సినిమా కథాంశం ప్రేమ, నమ్మకద్రోహం, ప్రతీకారం అనే మూడు ప్రధాన అంశాల చుట్టూ తిరగనుంది. అడివి శేష్ గత చిత్రాల కంటే ఇది చాలా డిఫరెంట్ గా, రఫ్ గా ఉండటంతో అభిమానులు ఆయన మేకోవర్ కు ఫిదా అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, అనురాగ్ కశ్యప్ లాంటి వెర్సటైల్ నటుడు విలన్ గా ఉండటం సినిమాకు మరింత బలాన్ని ఇస్తోంది. ప్రకాష్ రాజ్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు.మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లతో సినిమాపై ఉన్న క్యూరియాసిటీని పెంచుతున్నారు. అడివి శేష్ తన మార్క్ ట్విస్టులతో ఈసారి ఎలాంటి థ్రిల్ ఇస్తారో చూడాలి. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ చిత్రం విడుదల కాబోతోంది కాబట్టి, పాన్ ఇండియా స్థాయిలో రాబోయే ట్రైలర్ కూడా ఇంపాక్ట్ క్రియేట్ చేయాల్సి ఉంటుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ధురంధర్ తర్వాత రామాయణ.. మరి వారణాసి



బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది.

బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఆ మూవీ రెండు భాగాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు కలెక్షన్ల పరంగా కూడా రికార్డులు సృష్టించాయి. దీంతో పెద్ద కథలను రెండు భాగాలుగా తెరకెక్కించే ట్రెండ్ మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ పౌరాణిక చిత్రం రామాయణపై పడింది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఆ మూవీ ఇప్పటికే రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ ద్వారా ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. ూశ్రీంశీ =ఝుఎ - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ూఎజవతీఅంవఎవత్ భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్ తో ఆ చిత్రం తెరకెక్కుతున్న నేపథ్యంలో, రెండు భాగాలుగా విడుదల చేయడం సరైన నిర్ణయమని అంతా అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అదే వారణాసి సినిమా గురించి. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ కూడా ఉండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆ సినిమాను కూడా రెండు భాగాలుగా విడుదల చేస్తారా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. తెలుగు సినీ పరిశ్రమలో సీక్వెల్ ట్రెండ్ ను పాపులర్ చేసిన వ్యక్తి రాజమౌళి. ఆయన తెరకెక్కించిన బాహుబలి సినిమాను రెండు భాగాలుగా విడుదల చేసి సంచలనం సృష్టించారు.- యూనిక్ లుక్: -రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! ఆ తర్వాత నుంచి పెద్ద కథలు రెండు పార్టులుగా చెప్పే ధోరణి బలపడింది. అయితే రాజమౌళి తన ప్రతి సినిమాను రెండు భాగాలుగా తీస్తారని మాత్రం కాదు. ఉదాహరణకు ఆయన తీసిన ఆర్ఆర్ఆర్ ఒకే భాగంగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. వారణాసి సినిమాపై కూడా ఇదే ప్రశ్న ఎదురవుతుంది. ఆ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించే ఆలోచన ఉందా లేదా అనే దానిపై ఇప్పటివరకు స్పష్టత లేదు. గతంలో రాజమౌళి ఆ ప్రాజెక్ట్ ను రెండు భాగాలుగా తీసే ఆలోచన లేదని సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే కథ, విజువల్ స్కేల్ ను బట్టి ఫైనల్ గా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. మొత్తానికి, ధురంధర్ విజయంతో ప్రారంభమైన ఆ చర్చ రామాయణతో మరింత బలపడింది. ఇప్పుడు అందరి చూపు వారణాసిపై ఉంది. అది కూడా రెండు భాగాలుగా వస్తుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్నది తెలుసుకోవాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# టాప్ లేపుతున్న 'చిరుత' పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన -చిరుత- చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న భామ నేహా శర్మ. ప్రస్తుతం ఈ -చిరుత- పిల్ల సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ప్రసిద్ధ ఫ్యాషన్ మ్యాగజైన్ -గ్రాజియా- కవర్ పేజీ కోసం శర్మా గాళ్ చేసిన ఫోటోషూట్ నెట్టింట మంటలు పుట్టిస్తోంది. బ్లాక్ థీమ్డ్ డిజైనర్ డ్రెస్సులో నేహా తన అందచందాలను ఆరబోస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తోంది. ఈ కవ్విస్తున్న తీరు చూస్తుంటే శర్మ గాళ్ గ్లామర్ డోస్ గతంలో కంటే ఇప్పుడు పీక్స్‌కు చేరుకుందని అర్థమవుతోంది. చీవ౫ ఞుఎ ూశ్రీంశీ =ఝుఎ - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! ూఎజవతీఅంవఎవత్ నేహా శర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో వరుస ఫోటోషూట్లతో విపరీతంగా చెలరేగిపోతోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోటోలు, చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీ వీడియోలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. గ్రాజియా కవర్ పేజీపై ఆమె కనబరిచిన ముగ్ధమనోహర రూపం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఎంతో ఆత్మవిశ్వాసంతో, మునుపెన్నడూ లేని విధంగా తన బోల్డ్ లుక్స్‌తో కట్టిపడేస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. తాజా గ్రాజియా ఫోటోషూట్ కోసం నేహా శర్మ ఎంచుకున్న బ్లాక్ అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మేకప్ ఆర్టిస్ట్ ప్రియాంక చౌరాసియా.. హెయిర్ స్టైలిస్ట్ కింబర్లీ చు ఆమెను దేవకన్యలా తీర్చిదిద్దగా.. ఫోటోగ్రాఫర్ ఇషాన్ జాకా తన కెమెరాలో ఆ అందాలను అద్భుతంగా బంధించారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు నేహా శర్మ అసలు అదుపు తప్పింది! అంటూ క్రేజీ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. చిరుత బ్యూటీ అందం -అభినయం రెండూ ఈ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ూశ్రీంశీ =ఝుఎ - ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఇక నేహా శర్మ కెరీర్ విషయానికి వస్తే.. 2026లో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇల్లీగల్, 36 దేస్ వంటి వెబ్ సిరీస్‌లతో తన సత్తా చాటిన నేహా.. 2026లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అలరించే వీలుందని తెలుస్తోంది. ముఖ్యంగా పంజాబీలో జస్సీ గిల్‌తో కలిసి సంజోగ్ అనే చిత్రంలో నటిస్తోంది. హిందీలో కూడా కొన్ని ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు.. ఓటీటీలో మరిన్ని క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లు చేయడానికి సిద్ధమవుతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని నేహా భావిస్తోంది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూనే.. గ్లామర్ పరంగా తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంటోంది. ఏది ఏమైనా తన గ్లామరస్ పోస్టులు, అద్భుతమైన నటనతో నేహా శర్మ 2026లో కూడా ట్రెండింగ్ సెల్బ్రిటీగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై శ్రీలీల..

**శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం.**




టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ఇప్పుడు కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాకుండా నేషనల్ లెవల్లో మెరిసిపోతోంది. 'హార్పర్స్ బజార్ ఇండియా' డిజిటల్ కవర్ స్టార్‌గా నిలిచిన ఈ బ్యూటీ, స్టార్ హీరోయిన్‌గా ఇండస్ట్రీ లో తనదైన ముద్ర వేస్తోంది. గ్లామర్ కంటే నిజాయితీతో కూడిన నటనకే తాను ప్రాధాన్యత ఇస్తానని చెబుతున్న శ్రీలీల.. మన ఊరి కథలే ప్రపంచాన్ని మెప్పిస్తాయని నమ్ముతోంది. తాజాగా ఆమె పంచుకున్న తన సినీ ప్రయాణం మరియు భవిష్యత్తు ఆలోచనలు ఇవే.. ూశ్రీంశీ =ఝుఎ - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! ూఎజవతీఅంవఎవత్ స్టార్‌డమ్ వెనుక నిశ్శబ్ద ప్రయాణం: శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం. "ఇది ఒక్కసారిగా వచ్చిన గుర్తింపు కాదు, నిశ్శబ్దంగా వేసిన అడుగులు ఇప్పుడు అందరికీ కనిపిస్తున్నాయి" అని ఆమె అంటోంది. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, పాతవి వదిలేస్తూ తనను తాను మల్చుకుంటున్నానని తెలిపింది. ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాలను మర్చిపోకుండా, సామాన్యంగా ఉండటమే తన విజయరహస్యమని ఆమె తెలిపింది.

**- డైలమాలో స్టార్ డైరెక్టర్లు..**

పుష్ప 2' నుంచి బాలీవుడ్ ఎంట్రీ వరకు: శ్రీలీల కెరీర్ ఇప్పుడు పీక్ లో ఉంది. 'పుష్ప 2' లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, తరువాత వచ్చిన 'గుంటూరు కారం'లో కీలక పాత్ర పోషించి మెప్పించింది. ఇక తాజాగా ఈ ఉగాది కి ఉస్తాద్ భగత్ సింగ్ తో అలరించింది. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ సరసన బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రాంతీయ సరిహద్దులు చెరిగిపోతున్న ఈ సమయంలో, విభిన్న పాత్రల్లో జీవించడం తనకెంతో ఇష్టమని ఆమె అంటోంది. రకరకాల లెన్స్‌ల ద్వారా ప్రపంచాన్ని చూడటం తన ప్రయాణానికి దిక్సూచిగా మారిందని వివరించింది. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! మన మూలాలే మన బలం: భారతీయ సినిమా తర్వాతి దశ గురించి శ్రీలీల ఆసక్తికరమైన విషయాలు చెప్పింది. "మన కథలు ఎంత లోకల్‌గా, మన మూలాలకు దగ్గరగా ఉంటే.. అవి అంత గ్లోబల్‌గా ప్రజలకు చేరువవుతాయి" అని ఆమె బలంగా నమ్ముతోంది. మన చిన్న పట్టణాల్లోని కథలు, మన సంస్కృతి, మన గుర్తింపును ప్రపంచ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కడా తగ్గకుండా చూపించాలని ఆమె ఆశిస్తోంది. కథలను సింప్లిఫై చేయకుండా, వాటి ఒరిజినల్ కాపాడుతూనే ప్రపంచాన్ని గెలవవచ్చని శ్రీలీల అభిప్రాయపడింది. ూశ్రీంశీ =ఝుఎ - హీరోయిన్ల రెమ్యూనరేషన్లు తగ్గుతున్నాయా కారణమేంటి వైద్య విద్యార్థి నుంచి గ్లోబల్ స్టార్ వరకు: ఒకవైపు డాక్టర్ విద్యను పూర్తి చేసి, మరోవైపు థియేటర్లను ఊపేసే హీరోయిన్ గా , ఈ రెండు భిన్నమైన పాత్రలను శ్రీలీల బ్యాలెన్స్ చేస్తున్న తీరు అద్భుతం. స్టార్‌డమ్ తలకెక్కించుకోకుండా, నిలకడగా తన లక్ష్యం వైపు దూసుకుపోతోంది. ఇక కేవలం గ్లామర్ హీరోయిన్ కాకుండా, బాధ్యతగల నటిగా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆమె తపన మెచ్చుకోదగ్గది. భవిష్యత్తులో శ్రీలీల మరిన్ని వైవిధ్యమైన కథలతో గ్లోబల్ స్టేజ్ మీద తన జెండా ఎగురవేయాలని ఆశిద్దాం..